# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 1 అక్టోబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 11 | వెల: రూ.6 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ

### వర్షంలోనూ దర్శనానికి క్యూ కట్టిన భక్తులు



**విజయవాడ, నినాదం:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వర్షం కారణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు కాస్త ఇబ్బంది పడ్డారు. ఉచిత దర్శనం క్యూ లైన్‌లో వస్తున్న భక్తులు వానలో ..మిగతా 2లో

# సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు తేడాను ప్రజలకు వివరించాలి



## చేసిన పనులు చెప్పుకుంటేనే తెలిసేది

### పార్టీ నేతలతో బాబు టెలికాన్ఫరెన్స్

### ఎమ్మెల్యేలు, ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, నినాదం:** ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రాచుర్యం దక్కేలా చేయాలన్నారు. పథకాలను ఎవరికి వారు తమ సొంతం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అప్పుడే చేసిన పనులు ప్రజలకు తెలుస్తాయని అన్నారు. మంగళవారం ..మిగతా 2లో

## పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ బెస్ట్ 2

ఢిల్లీలో 'సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్'లో చంద్రబాబు



### పూర్వోదయ పథకం కింద

## నిధులు కేటాయించండి

### నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ

- విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సుపై ప్రధానంగా చర్చ
- నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న ఈ సదస్సుకు నిర్మలకు ఆహ్వానం
- రాష్ట్రంలో అంత్యోదయ పథకాల అమలు గురించి కూడా వివరణ
- కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి పయ్యావుల హాజరు

**న్యూఢిల్లీ, నినాదం:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో తన పర్యటనను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా... నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ పట్నంలో నిర్వహించ తలపెట్టిన ప్రతిష్ఠాత్మక పెట్టుబడుల సదస్సుపై చర్చించారు. ఈ సమావేశంలో చంద్రబాబు వెంట కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా 'రైజింగ్ ఏపీ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ సదస్సు వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రంలో ..మిగతా 2లో

### ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా

## ఆంధ్రప్రదేశ్

### ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు

### ఎయిర్‌బస్ బోర్డు సమావేశంలో మంత్రి లోకేశ్ వివరణ



**న్యూఢిల్లీ, నినాదం:** రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఏపీ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ ..మిగతా 2లో

## దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

### విశాఖ సీఐఐ సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

### కియా ప్రతినిధులతో మంత్రుల బృందం భేటీ

**అమరావతి, నినాదం:** విశాఖ సిఐఐ సదస్సుకు హాజరుకావాలని దక్షిణ కొరియాలో మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డిలు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. కొరియాలో మంత్రుల బృందం పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు, దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ అధికారులు, ఏపీ ఈడీబీ అధికారులను కలిశారు. విశాఖలో నవంబర్‌లో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు రావాలని ఆహ్వానించారు. సియోల్‌లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు, ఉన్నతాధికారులు.. ప్రపంచవ్యాప్తంగా ..మిగతా 2లో



### చిన్న కంట్రాక్టర్లకు

## దసరా కానుక

### 5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ నిర్ణయం



**అమరావతి, నినాదం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. వీరికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. రూ.5 లక్షల మేర ..మిగతా 2లో

### ఆగి ఉన్న ఆటోను

## ఢీకొన్న లారీ

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి దుర్మరణం

కర్నూలు, నినాదం: పత్తికొండలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న ఆటోను లారీ ఢకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుగ్గలి మండలం ముకెల గ్రామానికి చెందిన భూమిక (26), నితిక (5)



తల్లీకూతుళ్లు. వారిద్దరూ శిరీష (30)తో కలిసి పండుగ సరుకుల కోసం పత్తికొండకు వచ్చారు. పండుగ, సరుకులు తీసుకుని తమ గ్రామమైన ..మిగతా 2లో



### అక్టోబర్ 2న మద్యం, మాంసం

## దుకాణాల బంద్

### దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్ఎంసీ కమిషనర్

**హైదరాబాద్, నినాదం:** మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ..మిగతా 2లో

## డ్రగ్స్ మత్తు వదిలిస్తాం

### సీపీగా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్



- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్

**హైదరాబాద్, నినాదం:** నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు ..మిగతా 2లో



### ఎవరిని మోసం చేయడానికి

## ఎన్నికల షెడ్యూల్

### ఎంపీ ఈటల రాజేందర్

**కమలాపూర్, నినాదం:** ఎవరిని మోసం చేయడం కోసం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కోర్టులో చెల్లదని తెలిసికూడా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించి ..మిగతా 2లో

### ముఖ్యమంత్రిని కలిసిన

## క్రికెటర్ తిలక్ వర్మ

### రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్ బహూకరణ



- జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్
- తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎంను కలిసిన తిలక్ వర్మ

2

## డీజీపీగా జితేందర్ పదవీ విరమణ

### ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు

### తెలంగాణ పోలీసింగ్ అత్యంత నైపుణ్యం కలిగిందని వ్యాఖ్య

**హైదరాబాద్, నినాదం:** సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ ..మిగతా 2లో





## పూర్వోదయ పథకం కింద నిధులు కేటాయించండి

మొదటి పేజీ తరువాయి...

పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కుదిరిన ఒప్పందాల గురించి తెలిపారు. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని నిర్మలా సీతారామన్‌ను ఆయన ఆహ్వానించారు. పెట్టుబడుల సదస్సుతో పాటు, రాష్ట్రంలో అమలవుతున్న అంత్యోదయ సంక్షేమ పథకాల గురించి కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అమలు చేస్తున్న కార్యక్రమాల తీరును, వాటికి కేంద్రం నుంచి అందాల్సిన సహాయాన్ని చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని ఆయన స్పష్టం చేశారు.

## దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ

మొదటి పేజీ తరువాయి...

తడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దుర్గాష్టమి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురిసింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్యూ లైన్లలో భక్తులు బారులు తీరారు. వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

మొదటి పేజీ తరువాయి...

ఫుడ్, కెమికల్స్, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే గ్రూప్‌ను ఏపీకి ఆహ్వానించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కియా కార్ల పరిశ్రమ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి..ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్‌ల విస్తరణపై చర్చించారు. ఏపీలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు మంత్రులు వివరించారు.

## ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్

మొదటి పేజీ తరువాయి...

అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. మంగళవారం ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్ ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మత్తు వదిలిస్తాం

మొదటి పేజీ తరువాయి...

బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

మొదటి పేజీ తరువాయి...

ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్‌ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్‌ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ బెస్ట్

### ఢిల్లీలో సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

### మాకు ట్రాక్ రికార్డు ఉంది: ఢిల్లీలో సీఎం చంద్రబాబు

### కేంద్రమంత్రి పియూష్ గోయల్‌తో కలిసి హాజరైన సీఎం చంద్రబాబు

### నవంబర్‌లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు

### పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించిన చంద్రబాబు



**అమరావతి, నినాదం:** భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో ఉన్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో తాము 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అనుసరిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.

నవంబరు 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్ ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం.

ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పనిచేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రొడక్ట్ పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పీ4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం చెప్పారు.

2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పనిచేస్తోంది. పనిచేసే యువత భారత్ కు ఉన్న అతిపెద్ద వనరు. ఇదే దేశాభివృద్ధికి కీలకం. పునరుద్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే...అందులో ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం.

ఏపీ సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టాం. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో కీలక భాగస్వామిగా ఏపీ ఉంటుంది." అని ముఖ్యమంత్రి వివరించారు.

**ఇదే మాకున్న బలం!**

తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ధి కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్ గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి.

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఏపీలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఓసారి ఏపీని సందర్శించిన తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్ ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది.

కృష్ణా- గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి" అని సీఎం చంద్రబాబు చెప్పారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

# సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మొదటి పేజీ తరువాయి...

సీఎం వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి. పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు. వ్యవహారశైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది. సోలార్, విండ్ సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు తెలపాలి. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. అంతకుమించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. వచ్చే ఎన్నికల్లో ఇంతకు మించి అన్నట్లుగా విజయం సాధించాలన్నారు. అందుకు కూటమి పార్టీలన్నీ తమ పరిధిలో బలపడాలన్నారు. ఎవరికి వారు కలుపుకుని పోవాలన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగించాలని కూడా సూచించారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందన్నారు సీఎం చంద్రబాబు. పీక్ లోడ్ లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించాం.. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలి.. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5,,500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని చంద్రబాబు తెలిపారు.. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.. ఇక, జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు.. సూపర్ సిక్స్-సూపర్ హిట్ దీన్ని ప్రజలకు చెప్పాలి? ఓనర్ షిప్ తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు తెలిస్తే? ప్రజలు మనవైపే నిలుస్తారు. ప్రజలు మనవైపు ఉంటే? రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారు. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలి అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.

## చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

మొదటి పేజీ తరువాయి...

పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల ప్రక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆగివున్న ఆటోను ఢీకొన్న లారీ

మొదటి పేజీ తరువాయి...

ముక్కెళ్ల గ్రామానికి వెళ్లడానికి ఆటోలో బయలుదేరారు. అయితే మార్గం మధ్యలో బియ్యం లోడుతో వెళ్తున్న లారీ బ్రేకులు ఫెయిలై ఆటోను ఢకొ?ట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్



మొదటి పేజీ తరువాయి...

గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లోని ఆయన నివాసంలో భాజపా శ్రేణులతో ఈటల సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బిహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీం కోర్టు కొట్టివేసిందన్నారు.

"ఎవరూ కోర్టుకు వెళ్లొద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారు. కోర్టుకు వెళ్తే అభ్యంతరం ఏంటని నేను ప్రశ్నిస్తున్నా. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చుపెట్టొద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోంది. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా.. రిజర్వేషన్ ప్రకటించారు. మా పార్టీ తరఫున శాసనసభలో, కౌన్సిల్‌లో పూర్తి మద్దతిచ్చాం. అనుభవం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. మా మీద అనవసరంగా బురద చల్లొద్దు" అని ఈటల అన్నారు.

## డీజీపీగా జితేందర్ పదవీ విరమణ

మొదటి పేజీ తరువాయి...

సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ.. 'వీడ్కోలు అత్యంత ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసారు. మార్చింగ్, బ్యాండ్ ప్రదర్శనలు, గుర్రాల బృందం ప్రదర్శన అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు అకాడమీ డైరెక్టర్, సీనియర్ అధికారులు ఎంతో సహకరించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లలో తన అనుభవం అద్భుతమైనది అని తెలిపారు. పంజాబ్ నుండి ఆంధ్రప్రదేశ్‌కి కేటాయింపుపై, ఇక్కడి సీనియర్ అధికారుల మద్దతు, మార్గదర్శకత్వం నాకు గొప్ప స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు తెలంగాణ పోలీస్ మేము మా ఇల్లుగా భావిస్తున్నాం అని జితేంద్ర పేర్కొన్నారు. తమ పదవీకాలంలో సాధించిన విజయాలను చెబుతూ.. గత 15 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా ఉన్నాయి.. నేరాలు అదుపులో ఉన్నాయి. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, అంతర్రాష్ట్ర ముఠాలు, బెట్టింగ్ రాకెట్లు ఇలా అన్ని కంట్రోల్ చేశామన్నారు. తన కుటుంబానికి, సీనియర్ అధికారులు, స్నేహితులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ జితేంద్ర చివరగా.. తెలంగాణ పోలీస్ అభివృద్ధి కొనసాగాలి. నిరంతర శిక్షణ, సాంకేతికత, మానవ సామర్థ్యాల వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించాలని అన్నారు.డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పనిచేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు. సైబర్ క్రైమ్ నార్కోటిక్స్ కఠిన చర్యలు చేపట్టామని డిజిపి జితేందర్ తెలిపారు. పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని అన్నారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో అనేక నేరాలు ఛేదించామని, కొన్ని సమస్యలను మానవతాకోణంలో పరిష్కరించామని చెప్పారు. బాధితులకు అండగా ఉండేందుకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ సిద్ధం అని కొత్త డిజిపి శివధర్ రెడ్డికి వివిధ విభాగాల్లో చాలా అనుభవం ఉందని తెలియజేశారు. తన అనుభవంతో అద్భుతంగా విధులు నిర్వహిస్తారని భావిస్తున్నానని అన్నారు. తనకు సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 33 ఏళ్ల పాటు పోలీసు సర్వీసులో ఉన్నానని, నేషనల్ పోలీస్ అకాడమీలో తనను ఎపి కేడర్ కు కేటాయించారని అన్నారు. ఇక్కడి అధికారులు తనకు ఎంతో సహకరించారని, డిజిపిగా ఉన్న 15 నెలల్లో శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చానని చెప్పారు. రాష్ట్రంలో నేరాల రేటు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామని, కామారెడ్డి, నిజామాబాద్ వరదల్లో అనేకమంది ప్రాణాలను కాపాడామని, నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నేరాల కట్టడికి నిరంతర కృషి చేస్తున్నామని అన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

**హైదరాబాద్, నినాదం:** ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్



వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వేడుకలో అతిపెద్ద బతుకమ్మ, అతిపెద్ద జానపద నృత్యంగా సరూర్ నగర్ బతుకమ్మ వేడుక రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

# గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్‌ను నిలబెట్టడమే లక్ష్యం

**గ్రేడియెంటే ఇన్ఫోటైన్‌మెంట్ విప్లవాత్మక అడుగు**

**మూడేళ్లలో ఐదు వేల కోట్ల పెట్టుబడి**

**ప్రధాని మోదీ 'ఆరెంజ్ ఎకానమీ' స్ఫూర్తి**

**గ్రేడియెంట్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విమల్ రాజ్ మాథూర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నినాదం) : భారతదేశాన్ని గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా నిలబెట్టడమే తమ లక్ష్యమని గ్రేడియెంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విమల్ రాజ్ మాథూర్ తెలిపారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో గల సంస్థ కార్యాలయంలో వార్షిక బోర్డు సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ రాబోయే మూడేళ్లలో భారత సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయ డం, మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా మార్కెట్లలో విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నా మని చెప్పారు. ఇందుకు ఐదు వేల కోట్లు పెట్టుబడి పెడతామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఆరెంజ్ ఎకానమీ' రోడ్ మ్యాప్ ప్రేరణతో ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో సంస్కృతి, సృజనాత్మకత, మీడియా ప్రధాన వృద్ధి ఇంధనాలుగా మారుతున్నాయని వివరిం చారు. భారతదేశ ఆరెంజ్ ఎకానమీ మన తదుపరి వృద్ధి విప్లవానికి నాంది అన్నా రు. ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందన్నారు. మా పెట్టుబడి విస్తరించగలిగే మీడియా వెంచర్లు, గ్లోబల్ స్టోరీటెల్లింగ్, భారత సృజనాత్మక పరిశ్రమలను ప్రపంచ వ్యాప్తంగా ప్రోత్సహించడంపై కేంద్రీకృతమవుతుందని చెప్పారు. అత్యుత్తమ నాయకత్వాన్ని గుర్తిస్తూ.. 2025 జూలైలో వాషింగ్టన్ డీసీలో ప్రతిష్టాత్మక 'జ్యువెల్ ఆఫ్ ఇండియా అవార్డు' ప్రదానం చేశారన్నారు. భారత జెండాను ప్రపంచ వేదికపై ఎగరవేయడంలో చేసిన కృషికి ఈ గౌరవం దక్కిందన్నారు. ప్రస్తుతం రూ.3.5 బిలియన్ విలువ కలిగిన మా సంస్థ సినిమా నిర్మాణం, ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు, సంగీతం, డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. రాబోయే 'అభయ' పాన్ ఇండియా చిత్రం మహిళా సాధికారతను ప్రతిబింబించనుందని తెలిపారు. భారతదేశపు అతిపెద్ద ఫ్యాషన్ టూర్ కంపెనితో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. కొత్త బ్రాండింగ్ ఐడెంటిటీగా 'గ్రేడియెంటే ఏషియన్ ఫ్యాషన్ టూర్ ఇండియా' గా వస్తున్నామన్నారు. దీని ద్వారా సాంస్కృతిక, ఫ్యాషన్ పెంపొందించడం, అంతర్జాతీయ సహకారాలు ఏర్పరచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ వేదిక ద్వారా భారతీయ డిజైనర్లు, మోడల్స్, క్రియేటర్లకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు కల్పించాలన్నదే తమ అభిమతం అన్నారు. "మిస్టర్, మిస్, మిసెస్ మహారాష్ట్ర' అనే సృజనాత్మక వేదికను ప్రారంభించామన్నారు. రాష్ట్ర స్థాయిలో అందం, ప్రతిభ, మహిళా సాధికారతను ప్రోత్సహించడమే దీని లక్ష్యమన్నారు. త్వరలోనే ఈ కాన్సెప్ట్‌ను దేశంలోని ప్రతి రాష్ట్రానికి విస్తరిస్తామన్నారు. కొత్త తరహా ప్రతిభావంతులందరికీ ఒక వేదికను అందించాలన్న ప్రణాళికతో ముందుకు వెళున్నామని చెప్పారు. 'గ్రేడియెంటే మ్యూజిక్' యాప్‌ను ప్లే స్టోర్‌లో విడుదల చేశామన్నారు. డిజిటల్ మ్యూజిక్ ఎకోసిస్టంను పూర్తిగా మార్చివేసే లక్ష్యంతో రూపకల్పన చేసిన ఈ యాప్ భారతీయ, ప్రపంచ సంగీత మార్కెట్లో గేమ్-చేంజర్‌గా నిలుస్తుందని తెలిపారు. మా దీర్ఘకాల దృష్టి 'సూపర్ మార్కెట్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్' నిర్మించ డం అన్నారు. ఇందులో ఫ్యాషన్, సినిమాలు, ఓటీటీ, అడ్వర్టైజింగ్, మ్యూజిక్, లైవ్ ఎక్స్పిరియెన్సెస్ అన్నీ ఒకే ఎకోసిస్టమ్‌లో విలీనం అవుతాయన్నారు. ఇది భారతీ యులతో పాటు గ్లోబల్ ఆడియన్స్ కోసం కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఈ భారీ పెట్టుబడితో గ్రేడియెంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్, భారతదేశాన్ని గ్లోబల్ ఆరెంజ్ ఎకానమీలో కేంద్ర బిందువుగా నిలబెట్టడం, సృజనకర్తలు, వ్యాపారవే త్తలు, సాంస్కృతిక రాయబారులకు కొత్త అవకాశాలు సృష్టించడం లక్ష్యమన్నారు.



(ఎడమ నుండి కుడికి) సుదీప్ రాజ్ మాథుర్ డైరెక్టర్ (దర్శకుడు)దర్శన (మోడల్), సాంచి భారతి (తెలుగు నటి), నివేదిత బసు (డైరెక్టర్), ((డ్రామా చస్కా యాప్), రీహా ఖాన్ (మాజీ మిస్ వరల్డ్ నటి), విమల్ రాజ్ మాథుర్, మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్, (గ్రాడియెంట్ ఇన్ఫోటైన్‌మెంట్, కీర్తి వర్మ (మోడల్ మాజీ బిగ్ బాస్ కంటెస్టెంట్), హీనా భాటియా (బాలీవుడ్ నటి), నిఖిల్ భట్నాగర్ (ప్రెసిడెంట్ (అధ్యక్షుడు (గ్రాడియెంట్ మ్యూజిక్ ఈవెంట్స్), సుహెల్ ఖాన్ (బిజినెస్ హెడ్), సఫ్దర్ ఖాన్ జనరల్ మేనేజర్

# ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ

**గోదావరి అంజిరెడ్డి**



శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రతీక అని, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ పూలు బాగా విరిసే కాలంలో జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని గుర్తుచేసే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైన అంతరాల్లోనివి పాట రూపంలో ఆలపించే అద్భుత ఘట్టం బతుకమ్మ సొంతమని అన్నారు. ఈ పండుగ ఎలా మొదలైందో చెప్పడానికి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ అస్తిత్వం అనడంలో మాత్రం అతిశయోక్తి లేదని అన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మి పసుపు కుంకుమలతో పాటు వాయినంగా అందజేశారు. పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాళ్లు రాధ మూర్తి, పద్మ, రేణుక, గాయత్రి, మహేశ్వరి, కాంచన కృష్ణ, వినీత సింగ్, స్వప్న, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని/లను హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర.సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ జుట్టు ముత్తయ్య, 2. శ్రీమతి జుట్టు సవిత,** ఇంటి నెం. 4-155, పి ఎన్ 683, అనంతగిరి, ఎల్లంతకుంట, సిరిసిల్ల, సెమీఅర్బన్, ఎల్లంతకుంట, తెలంగాణ, ఇండియా - 505402. **రూ. 17,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000472.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 17,56,036/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్ కరీంనగర్ & సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ సిరిసిల్ల అధికారపరిధి క్రింద, అనంతగిరి గ్రామపంచాయతీ పరిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లంతకుంట మం॥, అనంతగిరి గ్రా॥ వద్ద సర్వే నెం. 493లో మొత్తం ఏరియా 250.00 చ॥గ॥లు లేదా 209.03 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 683 యావదాస్తి. దీనితో జతచేయబడిన ప్రణాళిక ప్రకారం, క్రింద తెలిపిన ప్రకారం సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 688, ఉత్తరం: ప్లాట్ నెం. 682, దక్షిణం: ప్లాట్ నెం. 684. | | |
| 2 | **1. శ్రీ పోతరాజు కిష్టయ్య, 2. శ్రీమతి పోతరాజు సత్తవ్వ,** 2-92/1, వెంకటాపూర్, నంగునూర్, సిద్దిపేట, రూరల్, నంగునూర్, తెలంగాణ, ఇండియా - 502375. **రూ. 11,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000384.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 10,95,142/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రార్ సిద్దిపేట మున్సిపాలిటీ పరిధి మరియు రిజిస్ట్రార్ సిద్దిపేట (అర్బన్), తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి అధికార పరిధి క్రింద, సిద్దిపేట జిల్లా, నంగునూర్, వెంకటాపూర్ గ్రా॥ వద్ద 135.50 చ॥గ॥లు లేదా 113.29 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఆర్.సి.సి. గృహము డోర్ నెం. 2-92/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పుం సి.సి. రోడ్డు, పడమర: లింగంపల్లి లచ్చవ్వ ఇల్లు, ఉత్తరం: పనాడి, దక్షిణం: లింగంపల్లి మైసయ్య ఇల్లు. | | |
| 3 | **1. శ్రీ పల్లపు అజయ్, 2. శ్రీమతి పల్లపు అరుణ,** కొత్త ఇంటి నెం. 1-37/ఎ/1, రామారం, అక్కన్నపేట్, హుస్నాబాద్, సిద్దిపేట, వాటర్ ట్యాంక్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502103 మరియు ఇంకా ఇక్కడ కూడా: 1-37/ఎ/1, రూరల్, హుస్నాబాద్, తెలంగాణ, ఇండియా - 505466. **రూ. 11,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000382.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 8,00,268/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రామవరం గ్రామపంచాయతీ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు సబ్ రిజిస్ట్రార్ హుస్నాబాద్ అధికార పరిధి క్రింద, సిద్దిపేట జిల్లా, అక్కన్నపేట మం॥, రామవరం గ్రా॥ వద్ద 242.22 చ॥గ॥లు లేదా 202.49 చ॥మీ॥ల విస్తీర్ణములో ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 586.52 చ॥అ॥లు గల ఆర్.సి.సి. గృహము డోర్ నెం. (పాత ఇంటి నెం. 3-37ఎ/1), (కొత్త ఇంటి నెం. 3-37/ఎ/1) భాగము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎరుగదిండ్ల సమ్మవ్వ మిగిలిన ఇంటి భాగము, పడమర: పట్నం నర్సయ్య ఖాళీ స్థలం, ఉత్తరం: పల్లపు సారయ్య ఇల్లు, దక్షిణం: రోడ్డు. | | |
| 4 | **1. శ్రీ మాలమంగలి రమేష్, 2. శ్రీమతి మాలమంగలి కన్నవ్వ,** ఇంటి నెం. 6-28, రాజగోపాల్‌పేట్, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502375. **రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000252 & CO/CPC/CPOF/A000005613.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 10,46,308/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ మరియు సబ్ రిజిస్ట్రార్ (అర్బన్) సంగారెడ్డి అధికార పరిధి క్రింద, సిద్దిపేట జిల్లా, నంగునూరు మం॥, రాజగోపాల్‌పేట గ్రా॥ వద్ద 200 చ॥గ॥లు లేదా 167.24 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న ఆర్.సి.సి. 326 చ॥అ॥ల గల ఆర్.సి.సి. ఇంటి డోర్ నెం. 6-28 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆకారం కనకయ్య ఇల్లు, పడమర: తలారి బాబాయి ఇల్లు, ఉత్తరం: సిద్దిపేట నుండి నంగునూరు పిడబ్ల్యుడి రోడ్డు, దక్షిణం: కాటం యాదగిరి ఇల్లు. | | |
| 5 | **1. శ్రీ నేల యాదగిరి, 2. శ్రీమతి నీలా యశోద,** ఇంటి నెం. 3-61, బద్దిపడగ, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502375 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 2-80, బద్దిపడగ, నంగునూర్, సిద్దిపేట, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502375. **రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000202.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 10,19,430/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** బద్దిపడగ జి.పి. పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట (అర్బన్) అధికార పరిధి క్రింద, సిద్దిపేట జిల్లా, 294-30 ఎస్‌సి, నంగునూర్ మం॥, బద్దిపడగ గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణము 352.00 చ॥గ॥లు లేదా మీటర్లలో కొత్తగి నిర్మిస్తున్న ఆర్.సి.సి. ఇంటి డోర్‌నెం. 2-80 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 10'-00' రోడ్డు, పడమర: 10-00" రోడ్డు దారి & పెద్దమ్మ టెంపుల్, ఉత్తరం: నీల వెంకటయ్య ఖాళీ భూమి, దక్షిణం: నీల మైసయ్య ఇల్లు. | | |
| 6 | **1. శ్రీ వర్దోలు నాగేష్, 2. శ్రీమతి వర్వోల్ మహేశ్వరి,** ఇంటి నెం. 7-6, పాలమాకుల, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502375 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 6-93/6, పాలమాకుల, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502375. **రూ. 9,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000141.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 8,43,043/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రేషన్ సిద్దిపేట మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట (అర్బన్) అధికార పరిధి క్రింద, సిద్దిపేట జిల్లా, నంగునూర్ మం॥, పాలమాకుల వద్ద 122.00 చ॥గ॥లు లేదా 102.00 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న భూమి మరియు ఆర్.సి.సి. గృహము ఇంటి నెం. 7-42/10 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పల్లె యాదయ్య ఖాళీ స్థలం, పడమర: కదారి శ్రీనివాస్ ఖాళీ స్థలం, ఉత్తరం: 15 అడుగుల రోడ్డు, దక్షిణం: బేజుగం సత్యనారాయణ ఖాళీ స్థలం. | | |
| 7 | **1. శ్రీ బగ్గన్నగారి కరుణాకర్, 2. శ్రీమతి గంగు అఖిల,** ఇంటి నెం. 5-41, నారాయణరావ్‌పేట్, సిద్దిపేట, సెమీఅర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502107 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 12-40/2, చీర్లవంచ, ఆర్ & ఆర్ కాలనీ, సిరిసిల్ల, సెమీఅర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505405. **రూ. 12,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000136.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 11,03,811/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ మరియు సబ్ జిల్లా రిజిస్ట్రేషన్ వేములవాడ అధికార పరిధి క్రింద మరియు ఆర్ & ఆర్ కాలనీ, చీర్లవంచ గ్రామపంచాయతీ పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మం॥, తెట్టె కుంట రెవెన్యూ గ్రా॥, ఆర్ &ఆర్ కాలనీ లొకాలిటీ, చీర్లవంచ వద్ద సర్వే నెం. 4లో మొత్తం ఏరియా 242 చ॥గ॥లు లేదా 203.28 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 319లోని 293.75 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఖాళీ స్థలంలోని గ్రామపంచాయతీ డోర్ నెం. 2-42తో పాటు ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 344, ఉత్తరం: ప్లాట్ నెం. 318, దక్షిణం: ప్లాట్ నెం. 320. | | |
| 8 | **1. శ్రీ గుండం రమేష్ రెడ్డి, 2. శ్రీమతి గుండం విజయ,** ఇంటి నెం. 1-76, మిర్దొడ్డి, కొండాపూర్, సిద్దిపేట -502102, సిద్దిపేట, హనుమాన్ టెంపుల్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502102. **రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000018.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 14,31,118/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ సిద్దిపేట (అర్బన్) రిజిస్ట్రేషన్ క్రింద, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట సిటీ మున్సిపాలిటీ, పాత జి.పి. ప్రశాంత్‌నగర్, సిద్దిపేట వద్ద సర్వే నెం. 2022లో 156.00 చ॥గ॥లు లేదా 130.43 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ యావదాస్తి. ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం: స్వాక్రా బి ఖాళీ స్థలం, దక్షిణం: జి. రవీందర్ రెడ్డి (మధ్య భాగము) ఖాళీ స్థలం, తూర్పు: కొత్త ఐలయ్య ఖాళీ స్థలం, పడమర: 18 అడుగుల రోడ్డు. కొనుగోలు చేసిన వ్యక్తికి ఎస్ఆర్ఓ సిద్దిపేట (అర్బన్) యొక్క సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6169/2021 ఉంది. | | |
| 9 | **1. కుమారి శ్రీరామ రాజకల, 2. శ్రీ శ్రీరామ రణధీర్,** 7=4, రామడుగు ప్రాజెక్ట్ ధార్‌పల్లి మం॥ నిజామాబాద్ జిల్లా, రామడుగు ప్రాజెక్ట్, ధార్‌పల్లి మం॥, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ, ఇండియా - 503164 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 6-69, రామడుగు, ధార్‌పల్లి, నిజామాబాద్, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా - 503164. **రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/NZBD/A000000137.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 7,26,934/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ రూరల్, రామడుగు గ్రా॥లోని గ్రామపంచాయతీ పరిధిలోని నిజామాబాద్ జిల్లా, ధార్‌పల్లి మం॥, రామడుగు (ప్రాజెక్ట్) గ్రా॥ వద్ద ఖాళీ స్థలం జి.పి. నెం. (6-69) యావదాస్తి. మొత్తం ఏరియా: (148.22) చ॥గ॥లు లేదా (123.92) చ॥మీ॥లు: సరిహద్దులు: ఉత్తరం: అంబిడి గోపాల్ ఇల్లు, దక్షిణం: శ్రీరామ రాజేశ్వర్ ఖాళీ స్థలం, తూర్పు: అంబిడి గంగాధర్ ఇల్లు, పడమర: 10-0" వెడల్పు రోడ్డు మరియు అంబిడి గంగాధర్ ఇల్లు. | | |
| 10 | **1. కుమారి మలావత్ సుజాత, 2. శ్రీ మలావత్ దేవేందర్,** ఇంటి నెం. 12/131/20/6/ఎ, కౌల్వార్, నిజామాబాద్, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా - 503213. **రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/NZBD/A000000134.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 9,45,445/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ & మండల పరిషత్ నండిపేట్, గ్రామపంచాయతీ: కౌల్వార్, నందిపేట మం॥లోని కౌల్వార్ (హెచ్/ఓ. వెల్మాల్) గ్రా॥ వద్ద మొత్తం స్థలం ఏరియా: 87'-0" × 79'-0": 6873.00 చ॥అ॥లు లేదా 763.66 చ॥గ॥లు లేదా 638.42 చ॥మీ॥లు మరియు ఆర్.సి.సి. రూఫ్ట్ బిల్టప్ ఏరియా: 1152.00 చ॥అ॥లు గల ఆర్.సి.సి.రూఫ్డ్ నివాస గృహము జి.పి. ఇంటి నెం. 12-131/20/6/ఎ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జి.పి. రోడ్డు, దక్షిణం: లంబాని రెడ్యా ఇల్లు, తూర్పు: జి.పి. రోడ్డు, పడమర: జి.పి.సి.సి. రోడ్డు. | | |
| 11 | **1. శ్రీ చేగంటి నవీన్, 2. శ్రీ పెద్ద సాయన్న చేగంటి, 3. శ్రీమతి సంగీత చేగంటి,** ఇంటి నెం. 32/1, ఆర్మూర్, విటిసి, ఖానాపూర్, ఆర్మూర్, నిజామాబాద్, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా - 503224. **రూ. 14,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/NZBD/A000000084.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 14,20,632/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** నిజామాబాద్ జిల్లా, అర్మూర్ మండల పరిషత్, ఖానాపూర్ గ్రామపంచాయతీ, ఆర్మూర్ మం॥, ఖానాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 363/6, ప్లాట్ యొక్క మొత్తం స్థలం ఏరియా: 2317.50 చ॥అ॥లు లేదా 257.50 చ॥గ॥లు లేదా 215.29 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 7 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 8, దక్షిణం: ప్లాట్ నెం. 6, తూర్పు: ఇత రుల భూమి, పడమర: 66'-0" వెడల్పు రోడ్డు. | | |
| 12 | **1. శ్రీ రాయల లక్ష్మన్, 2. శ్రీమతి రాయల్ల రేణుక,** ఇంటి నెం. 11-71, మాధవపల్లి గ్రా॥, గంధారి మం॥, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా - 503114. **రూ. 8,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/NZBD/A000000063.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 6,68,168/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఎల్లారెడ్డి జెడ్.పి, ఎం.పి. గంధారిమం॥, జి.పి. మాధవపల్లి గ్రా॥ పరిధిలోని కామారెడ్డి జిల్లా, గంధారి మం॥, మాధవపల్లి గ్రా॥ వద్ద ఉత్తరం నుండి దక్షిణం: 26'.2" అడుగులు మరియు తూర్పు నుండి పడమర: 32'.9" అడుగులు మరియు మొత్తం ఏరియా: 856.74 చ॥అ॥లు, 95.19 చ॥గ॥లు, 79.59 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ స్థలంతో పాటు ఆర్.సి.సి. రూఫ్ ఇంటి నెం. 11-71 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రాందాస్ ఖాళీ స్థలం, దక్షిణం: లేన్, తూర్పు: కామన్ లేన్, పడమర: నంగయ్య ఖాళీ స్థలం. | | |
| 13 | **1. శ్రీ నసీమ్ సయ్యద్, 2. శ్రీమతి అస్తమ అయేషు,** ఇంటి నెం. 1-16-403/ఇ/ఎ/1, 0, ఇర్ఫాన్ నగర్, కాగజ్‌నగర్, రూరల్, కాగజ్‌నగర్, తెలంగాణ, ఇండియా - 504296. **రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/MHIL/A000000314.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 15,17,659/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్ ఆదిలాబాద్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఆసిఫాబాద్ మరియు కొమురంభీం జిల్లా (ఆసిఫాబాద్), కాగజ్‌నగర్ మం॥, కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని, కాగజ్‌నగర్ టౌన్, ఇర్ఫాన్ నగర్ కాలనీ వద్ద 290.88 చ॥గ॥లు = 243.21 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1881.00 చ॥అ॥లు గల ఆర్.సి.సి. ఇంటి నెం. 16-403/ఇ/ఎ/1 (అసెస్‌మెంట్ నెం. 1097014504) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సయ్యద్ అనీస్ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: నౌషద్ హుస్సేన్ ఇల్లు, దక్షిణం: అవేస్ హుస్సేన్ ప్లాటు. | | |
| 14 | **1. శ్రీ మైసయ్య మేకల, 2. శ్రీమతి సరస్వతి మేకల,** ఇంటి నెం. 3-97, 0, కుందన్‌పల్లి, రూరల్, రామగుండం, తెలంగాణ, ఇండియా - 505208. **రూ. 12,70,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/MHIL/A000000137.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 12,72,569/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రామగుండం మరియు పెద్దపల్లి జిల్లా, అంతెర్గాన్ మం॥, కుందన్‌పల్లి గ్రామపంచాయతీ మరియు కుందన్‌పల్లి గ్రా॥ వద్ద మొత్తం ఏరియా: 159.72 చ॥గ॥లు దానికి సమానమైన 133.55 చ॥మీ॥లు మరియు ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ ఏరియా 833.00 చ॥అ॥లు మరియు ఆర్‌సిసి రూఫ్ట్ మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 833.00 చ॥అ॥లు గల ఎసి షీట్స్ గృహము ఇంటి నెం. 3-97యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 33-0" వెడల్పు రోడ్డు, పడమర: మేకల రాజమల్లు ఇల్లు, ఉత్తరం: 11-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: కె శ్రీనివాస్ ఇల్లు. | | |
| 15 | **1. శ్రీ రవితేజ నిట్టూరి, 2. శ్రీమతి బుజ్జమ్మ నిట్టూరి, 3. శ్రీ కృష్ణయ్య నిట్టూరి,** ఇంటి నెం. 3-63,0, ఎర్రకుంటలపల్లి, కొమ్మెర, చెన్నూర్, రూరల్, చెన్నూర్, తెలంగాణ, ఇండియా - 504201 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 5-28, ఎర్రకుంటపల్లి, 0, ఎర్రకుంటపల్లి, కొమ్మెర చెన్నూర్, రూరల్, చెన్నూరు, తెలంగాణ, ఇండియా - 504201. **రూ. 5,10,000/-రుణ దరఖాస్తు నెం. AP/WGL/MHIL/A000000135.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 5,16,079/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల మరియు మంచిర్యాల జిల్లా, చెన్నూర్ మం॥, ఎర్రగుంటపల్లి గ్రామపంచాయతీ మరియు కొమ్మెర గ్రా॥ వద్ద మొత్తం ఏరియా విస్తీర్ణం: 285 చ॥గ॥లు దానికి సమానమైన 238.28 చ॥మీ॥లు మరియు ప్లింత్ ఏరియా 300 చ॥అ॥లు గల ఎసి షీట్స్ గృహము ఇంటి నెం. 3-63 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గ్రామపంచాయతీ రోడ్డు, పడమర: నిట్టూరి కిష్టయ్య భూమి, ఉత్తరం: మంద రాజయ్య భూమి, దక్షిణం: నిట్టూరి లింగయ్య ఇల్లు. | | |
| 16 | **1. శ్రీ అలువల సునీల్, 2. శ్రీమతి అలువల మనెమ్మ,** 7-42, తిమ్మాపూర్, తిమ్మాపూర్, మెట్రో, తిమ్మాపూర్ (ఎల్ఎండి కాలనీ), తెలంగాణ, ఇండియా - 505481 ఇంకా ఇక్కడ కూడా: ఎస్ఆర్‌వై 303, 304, 329, ఇంటి నెం. 2-1-405/1/బి, పెద్దపల్లి, మెట్రో, పెద్దపల్లి, తెలంగాణ, ఇండియా - 505172. **రూ. 5,10,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/MHIL/A000000077.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 26,04,898/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లి మం॥, పెద్దపల్లి మున్సిపాలిటీ, పెద్దపల్లి టౌన్, ఆదర్శనగర్, బ్లాక్ నెం. 01, బ్లాకు నెం. 1, వార్డు నెం. 02 వద్ద సర్వే నెంలు. 303,304 & 329 లలో 193.37 చ॥గ॥లు దానికి సమానమైన 161.74 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ప్లింత్ ఏరియా 391.87 చ॥అ॥లు గల ఆర్.సి.సి. రూఫ్ ఇంటి నెం. 2-1-405/1/బి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బుర్ర నారాయణ ఇల్లు, పడమర: బొంకూరి పోచయ్య ఖాళీ స్థలం, ఉత్తరం: బుర్ర రాజు ఇంటి నెం. 2-1-405/1/ఎ, దక్షిణం: 12'-00" వెడల్పు రోడ్డు. | | |
| 17 | **1. శ్రీ మారంపల్లి, తిరుపతి, 2. శ్రీమతి మణి తిరుపతి మారంపల్లి,** ఇంటి నెం. 3-96/1, నందగిరి, నందగిరి, కరీంనగర్, రూరల్, పెగడపల్లి, తెలంగాణ, ఇండియా - 505531 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇం.నెం. 3-96/1/ఎ/3, నందగిరి, కరీంనగర్, రూరల్, గంగాధర, తెలంగాణ, ఇండియా - 505531. **రూ. 5,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000001139.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 5,64,948/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్ కరీంనగర్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ మల్లియాల్ మరియు నందగిరి గ్రామపంచాయతీ పరిధిలోని పెగడపల్లి మం॥, నందగిరి గ్రా॥ వద్ద 339.95 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 284.24 చ॥మీ॥ల (టిన్ షెడ్ ప్లింత్ ఏరియా 632.43 చ॥అ॥లు) భూమి విస్తీర్ణములో ఉన్న టిన్ షెడ్ ఇంటి నెం. 3-96/1/ఎ/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: నెల్లి కనుకయ్య భూమి, ఉత్తరం: తౌటు మల్లేశం ఇల్లు, దక్షిణం: రేగుల లచ్చయ్య ఇల్లు. | | |
| 18 | **1. శ్రీమతి పల్లి పద్మ, 2. శ్రీ పల్లి రాజశేఖర్,** ఇంటి నెం. 3-96/1, సంకేపల్లి, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505302 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇం.నెం. 1-71, సంకేపల్లి, సంకేపల్లి, కరీంనగర్, రూరల్, కరీంనగర్; తెలంగాణ, ఇండియా - 505302. **రూ. 14,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000001024.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 13,85,532/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వేములవాడ మరియు జి.పి. సంకేపల్లి పరిధిలోని వేములవాడ మం॥, సంకేపల్లి రెవెన్యూ గ్రా॥, ఆర్ & ఆర్ కాలనీ లొకాలిటీ, సంకేపల్లి వద్ద సర్వే నెం. 378లో 242 చ॥గ॥లు లేదా 203.28 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్‌నెం. 70 లోని ఆర్‌సిసి భవనము ఇంటి నెం. 3-41 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 48, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 69. | | |
| 19 | **1. శ్రీ గుండారం మనోజ్ కుమార్, 2. గుండారపు హనుమాండ్లు, 3. శ్రీమతి గుండారపు లక్ష్మి,** ఇంటి నెం. 1-97, కురిక్యాల, కురిక్యాల, గంగాధర, రూరల్, గంగాధర, తెలంగాణ, ఇండియా 505445. **రూ. 13,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000867.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 12,59,360/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ, కరీంనగర్ జిల్లా, గంగాధర మం॥, కురికియల్ గ్రామపంచాయతీ, గంగాధర రెవెన్యూ గ్రా॥, కురికియల్ గ్రా॥ వద్ద 265.19 చ॥గ॥ల భూమి విస్తీర్ణము మరియు 1098.1 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలుపుకొని ఆర్‌సిసి భవనము ఇంటి నెం. 1-97 (అసెస్‌మెంట్ నెం. 108) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పార్లపెల్లి రాజయ్య ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: గుండారపు అంజవ్వ ఇల్లు, దక్షిణం: నేరుల్ల లచ్చయ్య ఖాళీ స్థలం. | | |
| 20 | **1. శ్రీ మామిదాల గోపి, 2. శ్రీమతి మామిడిల రమ్య,** ఇంటి నెం. 15-2, రుద్రంగి, రుద్రంగి, కరీంనగర్, రూరల్, గాంధీనగర్, తెలంగాణ, ఇండియా - 505326. **రూ. 26,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000852 & CO/CPC/CPOF/A000007646** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 27,03,024/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జగిత్యాల జిల్లా, కోరుట్ల మం॥, కోరుట్ల మున్సిపాలిటీ, కోరుట్ల టౌన్, హమాలివాడ సబ్ రోడ్, ఆదర్శనగర్, వార్డు నెం. 28 వద్ద సర్వే నెం. 1445లో 88.86 చ॥గ॥లు లేదా 74.29 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 43లో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 389.37 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 389.37 చ॥అ॥లు గల ఆర్.సి.సి. గృహము ఇంటి నెం. 1-4-84/2/11 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తోట మల్లయ్య ఖాళీ భూమి, పడమర: 30'-00' వెడల్పు రోడ్డు, ఉత్తరం: పడిగెల నవీన్ కుమార్ ఇంటి నెం. 1-4-84/2/10, దక్షిణం: ఎం.ఎ. గఫర్‌కు చెందిన ఇంటి నెం. 1-4-129 యొక్క ప్రహరి గోడ. | | |
| 21 | **1. శ్రీ వాస తిరుపతి, 2. శ్రీమతి వాస శ్రావణి,** ఇంటి నెం. 10-4-305, సుభాష్‌నగర్, సుభాష్‌నగర్, కరీంనగర్, సెమీఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001. **రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000827.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 14,58,990/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కరీంనగర్ అధికార పరిధి క్రింద, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, సుభాష్‌నగర్ లొకాలిటీ, బ్లాక్ నెం. 4, వార్డు నెం. 22 వద్ద సర్వే నెం. 1368 లో 266.66 చ॥గ॥లు లేదా 224.00 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 36లో ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 403.38 చ॥అ॥లు, టిన్ ప్లింత్ ఏరియా 270.33 చ॥అ॥లు గల ఆర్‌సిసి & టిన్ రూఫ్డ్ ఇంటి డోర్ నెం. 10-4-305 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల యొక్క ఖాళీ ప్లాట్ నెం. 35, పడమర: ప్లాట్ నెం. 37లోని మహేష్ కుమార్ ఇంటి నెం. 10-4-305/1, ఉత్తరం: ప్లాట్ నెం. 43లోని సతీష్ ఇంటి నెం. 10-4-277, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 22 | **1. కుమారి కొత్తపల్లి అనిత, 2. శ్రీమతి కొత్తపల్లి సాయి చరణ్ కుమార్,** 3-6-632, సుభాష్‌నగర్, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001. **రూ. 10,10,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000796.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 9,97,738/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రేషన్ మరియు సబ్‌జిల్లా కరీంనగర్ అధికార పరిధి క్రింద మరియు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కరీంనగర్ టౌన్ మరియు జిల్లా, సుభాష్‌నగర్, బ్లాక్ నెం. 06, వార్డు నెం. 03 వద్ద 200.00 చ॥గ॥లు లేదా 168.00 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌సిసి గృహము ఇంటి నెం. 3-6-632 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి. రాజయ్య ఇంటి నెం. 3-6-633, పడమర: ఆర్. శ్రీనివాస్ ఇంటి నెం. 3-6-631, ఉత్తరం: కె. సరోజ ఇంటి నెం. 3-6-663, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 23 | **1. శ్రీ హబీబ్ అఫ్జల్ మొహమ్మద్, 2. శ్రీమతి అఫ్సాన మొహమ్మద్, 3. శ్రీమతి మొహమ్మద్ చాంద్ బీ,** ఇంటి నెం. 11-36, గుంటూర్‌పల్లి, కరీంనగర్, రూరల్, తెలంగాణ - 505001. **రూ. 27,25,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/ A000000635.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 24,57,535/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రేషన్ మరియు సబ్‌జిల్లా కరీంనగర్ అధికార పరిధి క్రింద మరియు కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మం॥, బొమ్మకల్ గ్రామ పంచాయతీ, గుంటూర్‌పల్లి గ్రా॥ వద్ద 363.00 చ॥గ॥లు లేదా 304.92 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌సిసి గృహము ఇంటి నెం. 11-36 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గొంటె లక్ష్మయ్య ఇల్లు, పడమర: మొహమ్మద్ తాజోద్దీన్ ఇల్లు, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: తుల్ల హన్మంతు ఖాళీ ప్రదేశం. | | |
| 24 | **1. కుమారి బీమరి అపర్ణ, 2. శ్రీ బీమరి ఆంజనేయులు,** ఇంటి నెం. 1-4-346, పంచముఖ హనుమాన్ కాలనీ, కామారెడ్డి, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా - 503111. **రూ. 8,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRDY/A000000019.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 7,20,337/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జెడ్‌పి & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, ఎం.సి., ఎం.పి. & రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి పరిధి, కామారెడ్డి టౌన్ & జిల్లా, పంచముఖి హనుమాన్ కాలనీ, బ్లాక్ నెం. 4, వార్డు నెం. 1 వద్ద సర్వే నెం. 864లో ఉత్తరం నుండి దక్షిణం: 20.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర: 60.0 అడుగులు మరియు మొత్తం ఏరియా 1200.0 చ॥అ॥లు, 133.3 చ॥గ॥లు, 114.4 చ॥మీ॥లు గల ఖాళీ ప్లాట్‌లో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా: 405.0 చ॥అ॥లు గల ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి నెం. 1-4-346 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జులేఖ ఇల్లు, దక్షిణం: అంకం బాలామరి ఇల్లు, తూర్పు: కాల రాజయ్య ఇల్లు, పడమర: రోడ్డు. | | |
| 25 | **1. శ్రీ చింత సురేష్, 2. శ్రీమతి చింత రాజేశ్వరి,** ఇంటి నెం. 2-50/ఎ, శంకులపల్లె, జగిత్యాల్, అర్బన్, జగిత్యాల, తెలంగాణ - 505529 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 2-50/1, సర్వే నెం. 456, జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ-505327. **రూ. 28,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/DRMM/A000000098.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 28,17,489/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధి, పూర్వపు జి.పి. తిప్పన్నపేట పరిధిలో ఇప్పుడు జగిత్యాల మునిసిపాలిటీలో విలీనం చేయబడింది, శంకులపల్లి లొకాలిటీ, జగిత్యాల మం॥, తిప్పన్నపేట గ్రా॥ శివారు వద్ద సర్వే నెం. 456లో ఏరియాలు-ప్లింత్ ఏరియా, ఆర్.సి.సి. రూఫ్, ఖాళీ ఏరియా, చ॥అ॥లు-444.38, 317.50 చ॥గ॥లు - 49.38, చ॥మీ॥లు - 41.28, 265.47, మొత్తం ఏరియా - 366.88 & 306.75 గల ఇంటి నెం. 2-50/1 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఎం. గంగన్న స్థలం, ఉత్తరం: సిహెచ్. గంగారం స్థలం, దక్షిణం: 18 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 26 | **1. శ్రీ దువస రామకృష్ణ, 2. శ్రీమతి దువస వర్షిక,** ఇంటి నెం. 1-58 మరియు 1-59, మన్నెగూడెం, మన్నెగూడెం, రూరల్, మేడిపల్లి, తెలంగాణ, ఇండియా - 505462. **రూ. 13,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/WGL/DRMM/A000000058.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 12,96,775/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లాపరిషత్ కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కోరుట్ల అధికార పరిధిలో జగిత్యాల జిల్లా, భీమారం మం॥, మన్నెగూడెం గ్రా॥ వద్ద మొత్తం ఏరియా విస్తీరణము 372.21 చ॥గ॥లు దానికి సమానమైన (311.20 చ॥మీ॥లు) గల ఆర్.సి.సి. బెంగుళూర్ టైల్డ్ & టిన్‌షెడ్ గృహము (ఇంటి నెం. 1-58 & 1-59) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర సొన్న లింగం ఇల్లు & బద్దినపల్లి ఆశయ్య ఖాళీ స్థలం, ఉత్తరం: దువాస కొండయ్య ఇల్లు, అంబటి గంగారాం ఇల్లు, దక్షిణం: సొన్న నర్సయ్య ఇల్లు | | |
| 27 | **1. శ్రీ బోయిని బాలకిషన్, 2. శ్రీ బాలవ్వ బోయిని,** ఇంటి నెం. 2-66, పల్లిమక్త, కోనరావ్‌పేట్ మం॥, సిరిసిల్ల, పల్లిమక్త, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505301 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 4-144 భాగము, సర్వే నెం. 220, మలక్‌పేట్, కోనరావ్‌పేట మం॥, మలక్‌పేట్, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505301. **రూ. 3,77,360/-. రుణ దరఖాస్తు నెం. AP/KRM/VMLD/A000000169.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 3,69,999/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రాజన్న సిరిసిల్ల జిల్లా (టిఎస్), రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వేముల వాడ, మలక్‌పేట జిపి పరిధి మరియు కోనరావ్‌పేట మం॥, మలక్‌పేట గ్రా॥ వద్ద సర్వే నెం. 220లో 217 చ॥గ॥లు దానికి సమానమైన (181.44) చ॥మీ॥ల విస్తీర్ణములోని టైల్డ్ రూఫ్ ప్లింత్ ఏరియా 215 చ॥అ॥లు గల ఖాళీ స్థలం గ్రామ పంచాయతీ ఇంటి నెం. 4-144తో పాటు టైల్డ్ రూఫ్ ఇంటి భాగము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బోయిని రాజేషన్ యొక్క ఇంటి నెం: 4-144 భాగం, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఒరే. | | |
| 28 | **1. శ్రీ ముదుపు అనిల్ కుమార్, 2. శ్రీ ముదుపు సత్యనారాయణ, 3. శ్రీ ముదుపు హరీష్,** ఇంటి నెం. 7-4-201/ఎ/1, విద్యానగర్, జగిత్యాల, తెలంగాణ - 505327, రూరల్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505327. **రూ. 8,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KRM/VMLD/A000000034.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 5,28,477/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధి మరియు జగిత్యాల జిల్లా, జగిత్యాల మున్సిపాలిటీ పరిధి క్రింద, జగిత్యా మం॥, మోతె గ్రా॥ శివారు వద్ద సర్వే నెం. 474లో 205.83 చ॥గ॥లు లేదా 172.10 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ ఇంటి నెం. 7-4-201/ఎ/1 యావదాస్తి, సరిహద్దులు: తూర్పు: మంగెల వెంకట నారాయణ ఇల్లు & స్థలం, పడమర: మార్గం, ఉత్తరం: ధర్మయ్య ఇల్లు, దక్షిణం: శివనూరి గంగన్న భూమి. | | |
| 29 | **1. శ్రీ కుమ్మరి నరేష్, 2. శ్రీమతి కుమ్మరి దేవేంద్ర,** 4-18/ఎ, రసూల్‌పుర, రసూల్‌పుర, సెమీఅర్బన్, జైపూర్, తెలంగాణ, ఇండియా - 504216 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 3-283, ముదిగుంట గ్రా॥, జైపూర్ మం॥, మంచిర్యాల జిల్లా, రసూల్‌పుర, సెమీఅర్బన్, ఆదిలాబాద్, తెలంగాణ, ఇండియా - 504216. **రూ. 12,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KRM/PDPL/ A000000206.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 11,86,556/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల్, నర్వ గ్రామపంచాయతీ పరిధిలోని మంచిర్యాల జిల్లా, జైపూర్ మం॥, నార్వ గ్రామపంచాయతీ, నార్వగ్రా॥, రసూల్‌పల్లె స్ట్రీట్, వార్డు కోడ్ నెం. 27 వద్ద సర్వే నెం. 431/2లో 786.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 657.17 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములోని ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 6205 చ॥అ॥లు గల ఆర్‌సిసి రూఫ్ గృహము ఇంటి నెం. 3-283 యావదాస్తి. తూర్పు: అమ్మకందారు భూమి, పడమర: రాంటెంకి భీమయ్య భూమి ఉత్తరం: ఎన్.హెచ్. రోడ్, దక్షిణం: అమ్మకందారు భూమి. | | |
| 30 | **1. కుమారి పులి తిరుపతమ్మ, 2. శ్రీ పులి శ్రీనివాస్,** ఇంటి నెం. 1-100136, గాంధీనగర్, నర్సాపూర్, మంచిర్యాల, అర్బన్, ఆదిలాబాద్, తెలంగాణ, ఇండియా - 504302 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 11-70/ఎ/1, గాంధీనగర్, గ్రా॥ & మం॥ నర్సాపూర్, జిల్లా మంచిర్యాల, నర్సాపూర్, సెమీఅర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా - 504302. **రూ. 8,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KRM/PDPL /A000000162.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 5,69,061/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల్, నర్సాపూర్ పరిధి మరియు తెలంగాణ రాష్ట్రం, మంచిర్యాల జిల్లా, నర్సాపూర్ మున్సిపాలిటీ మరియు రెవెన్యూ మం॥, నర్సాపూర్, గాంధీ నగర్ వద్ద మొత్తం ఏరియా: 155.55 చ॥గ॥లు దానికి సమానమైన 130.05 చ॥మీ॥లు మరియు 634.23 చ॥అ॥లు గల సగంపూర్తైన ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ గృహము ఇంటి నెం. 11-70/ఎ/1 (అసెస్‌మెంట్ నెం. 1219110982) యావదాస్తి. స్కెచ్ మ్యాప్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించబడిన మరిన్ని వివరాలు దీనితో జతచేయబడ్డాయి. సరిహద్దులు: తూర్పు: పులి తిరుపతి ఇల్లు, పడమర: పులి మధునేష్ ఇంటి భూమి. ఉత్తరం: పులి మధునేష్, పి. శ్రీనివాస్ మరియు పి. తిరుపతి (8 అడుగుల రోడ్డు) యొక్క ఉమ్మడి దారి, దక్షిణం: పులి శ్రీనివాస్ యొక్క మిగిలిన భూమి. | | |
| 31 | **1. శ్రీ కిస్తాపురం సురేష్, 2. కుమారి కిస్తాపురం రజిత,** ఇంటి నెం. 4-73/3, పూసల, సుల్తాన్‌బజార్, సెమీఅర్బన్, కరీంనగర్ టిడబ్ల్యు, తెలంగాణ, ఇండియా - 505185. **రూ. 9,90,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KRM/PDPL/A000000113.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 9,55,329/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సుల్తానాబాద్ అధికార పరిధి క్రింద మరియు సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధి, పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మం॥, పూసల రెవెన్యూ గ్రా॥లోని గ్రామకంఠం వద్ద మొత్తం ఏరియా 220.20 చ॥గ॥లు లేదా 184.09 చ॥మీ॥ల విస్తీర్ణములో ప్లింత్ ఏరియా (టాయిలెట్లతో పాటు) 940.00 చ॥అ॥లు గల ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి డోర్ నెం. 4-73/3 (పిటిఐఎన్ నెం. 1240101043) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మార్గం, పడమర: కొల్లూరి లచ్చయ్య ఖాళీ స్థలం, ఉత్తరం: వి. రజిత ఖాళీ స్థలం దక్షిణం: రోడ్డు. | | |
| 32 | **1. శ్రీ అందె నరేందర్, 2. శ్రీమతి చందా మానస,** ఇంటి నెం. 21-41, మత్తాడివాడ, రయికల్, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505460 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 10-61/2, శివాలయంవాడ, రయికల్, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505460. **రూ. 12,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KRM/JGTL/A000000399.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 12,27,873/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ జగిత్యాల అధికార పరిధి క్రింద రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో జగిత్యాల జిల్లా, రాయికల్ టౌన్ మరియు మం॥, వద్ద మొత్తం ఏరియా 327.115 చ॥గ॥లు లేదా 273.49 చ॥మీ॥లు మరియు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 622.11 చ॥అ॥లు గల ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి నెం. 10-61/2 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాయిల్లా చిన్నా నర్సయ్య స్థలం, పడమర: 18'-00" వెడల్పు రోడ్డు, ఉత్తరం: మ్యాకల గంగాధర స్థలం, దక్షిణం: సిహెచ్. గంగారం ఇల్లు. | | |
| 33 | **1. శ్రీమతి సుతారి సునీత, 2. శ్రీ సుతారి తిరుపతి,** ఇంటి నెం. 12-54/4, బైపాస్ రోడ్, అల్లిపూర్, జగిత్యాల, తెలంగాణ - 505460, జగిత్యాల, సెమీఅర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505460. **రూ. 9,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KRM/JGTL/A000000052.** | 05-09-2025 | **10/09/2025 08/09/2025 నాటికి రూ. 9,30,595/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధి మరియు జగిత్యాల జిల్లా, రాయికల్ మం॥, అల్లిపూర్ గ్రా॥ వద్ద 235.33 చ॥గ॥లు (196.76 చ॥మీ॥లు), గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 740.00 చ॥అ॥లు కలిగిన ఇంటి నెం. 12-54/4 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: భూసి అనసూర్య ఇల్లు (ఇంటి నెం. 12-54), దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 34 | **1. శ్రీ మామిదాల గంగాధర్ ...రుణగ్రహీత, 2. శ్రీ మామిదాల సుజాత ...సహ-రుణగ్రహీత,** ఇంటి నెం. 5-63/13, తక్కల్లపెల్లి, జగిత్యాల, తెలంగాణ - 505454, జగిత్యాల, సెమీఅర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505454. **రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KRM/JGTL/A000000034 & AP/KRM/JGTL/A000000468.** | 05-09-2025 | **10/09/2025 07/09/2025 నాటికి రూ. 14,59,487/-** |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జగిత్యాల మున్సిపాలిటీ పరిధి, జగిత్యాల జిల్లా, తక్కల్లపల్లి గ్రా॥ మరియు మం॥ వద్ద మున్సిపల్ సర్వే నెం. 106ఎలో మొత్తం ఏరియా 181.50 చ॥గ॥లు లేదా 151.75 చ॥మీ॥ల విస్తీర్ణములోని గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గుగ్గిళ్ళ మల్లేశం స్థలం, పడమర: 15 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: అమ్మకందారు స్థలం, దక్షిణం: అమ్మకందారు స్థలం. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 01.10.2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# బ్యాలెట్ బాక్సులు భద్రపరిచేందుకు ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**

వనపర్తి (ప్రతినిధి), సెప్టెంబర్ 30 (నినాదం) : స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు, ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ కోసం కౌంటింగ్ హాల్ ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్ల కోసం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ భవనాలను తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత మార్కెట్ సముదాయాన్ని, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, రాజానగరం సమీపంలోని జెడ్పీ, వై.టి.సి భవనాలను పరిశీలించారు. ఆయా ప్రభుత్వ భవనాల్లో స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు, కౌంటింగ్ హాల్ ఏర్పాటు కోసం కావాల్సిన సదుపాయాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్స్ కోసం అనువైన భవనాలను ఎంపిక చేసుకున్న అనంతరం వాటిలో సీసీ కెమెరా ద్వారా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ పర్యవేక్షణ చేసేందుకు ఏర్పాట్లు చేయించాలన్నారు. అదేవిధంగా వాటిల్లో కౌంటింగ్ కు కావలసిన అన్ని రకాల సదుపాయాలతో పాటు, బారికేడ్స్, పోలీసు భద్రత కోసం ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మండల తహసీల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ భాను



## ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ప్రముఖుల పరామర్శ



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం) : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ సోమవారం మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం ఆయనకు పలు పార్టీల నేతలు పరామర్శించారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీ నారాయణ, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే అరికెల నర్సారెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, తెలంగాణ విత్తనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నగేష్ రెడ్డిలు భూపతి రెడ్డిని పరామర్శించారు. అనంతరం లక్ష్మీ నర్సమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- సింగరేణి సి అండ్ ఎండిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 30(నినాదం న్యూస్): కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు సింగరేణి సంస్థ ద్వారా సహకరించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కలిసి కోరారు. మంగళవారం సంస్థ ప్రధానకార్యాలయంలో సిఅండ్ఎండిని కలిసి పలుప్రతిపాదనలు ఆయనముందుంచారు. కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనాలకు సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సిఎస్ఆర్ ఫండ్ సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరడం జరిగిందని కూనంనేని తెలిపారు. పోస్టాఫీస్ సెంటర్ నుంచి డిఎస్పీ ఆఫీసు మీదుగా హేమచంద్రాపురం గ్రామపంచాయతీ వున్నా రోడ్డు సింగరేణి సంస్థ భారీ వాహనాల రాకపోకలవల్ల శిథిలమైందని, దీన్ని సింగరేణి యాజమాన్యమే పునర్నిర్మించి ప్రజల ఇబ్బందులు నివారించాలని కోరామని తెలిపారు. సింగరేణి కార్మిక వాడలు, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కావల్సిన మౌలికవసతుల కల్పనకు యాజమాన్యం చొరవ చూపాలని, రుద్రంపూర్, రామవరం తదితర ప్రాంతాల్లో మాజీ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే స్వాధీనంచేసి విద్యుత్, త్రాగునీటి వసతి కల్పించాలని కోరామన్నారు. కార్మికవాడల్లో శిథిలమైన రోడ్లను నిర్మించాలని, నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తన ప్రతిపాదనపై అధికారి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ, ఏఐటియూసీ నాయకులు ఎస్ కె సాబీర్ పాషా, వంగ వెంకట్, రమణమూర్తి తదితరులు వున్నారు.

## స్థానిక ఎన్నికల్లో విజయం మనదే..

ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో సమావేశం

ముఖ్యఅతిథులుగా పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు



కొత్తగూడెం ప్రతినిధి, సెప్టెంబర్30 (నినాదం న్యూస్): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తాచాటాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం, చండ్రుగొండ మండలందామరచర్ల ఎస్ఆర్ కళ్యాణ మండపంలో దారం గోవిందరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన స్థానిక సంస్థల సన్నాహక సమావేశానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రతినిధులను ఉద్దేశించి నాగా సీతారాములు మాట్లాడుతూ.. ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలన్నారు. కలిసికట్టుగా పని చేస్తే విజయం మనదేనని అన్నారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మనకు శ్రీరామ రక్ష అని, విడతల వారీగా 6 గ్యారెంటీలను అమలుతో పాటుగా హామీ ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తు ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉండి యావత్ తెలంగాణను మోసం చేసిన బీఆర్ఎస్, కేంద్రం నుండి నిధులు కేటాయింపులేని దౌర్భాగ్య స్థితిలో ఉన్న బీజేపీ లను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతన్నల ఆకలి తీరుస్తున్న కాంపెల్లి...

కాంపెల్లి ఆధ్వర్యంలో కొనసాగుతున్న భోజన వసతి కార్యక్రమం

పాల్వంచ రైతులకు సరిపడా యూరియా అందించాలి

పాల్వంచ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్



కొత్తగూడెం ప్రతినిధి, సెప్టెంబరు 30(నినాదం న్యూస్): యూరియా బస్తాల కోసం పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వేచి ఉంటున్న రైతు సోదర, సోదరీమణులకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మంగళవారం కూడా మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. కనకేష్ పటేల్ తాము పడుతున్న ఇబ్బందులను చూసి తమకు భోజనాలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసి అయన చల్లగా ఉండాలని, భవిష్యత్తులో పేద ప్రజలకు మరిన్ని సహాయ, సహకారాలు అందించాలని, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారి పక్షాన నిలబడాలని అన్నారు. కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని అందుకే వారికి మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నానని, మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదన్నారు.పాల్వంచ పట్టణ, మండలంలోని రైతులకు సరిపడా యూరియాని తక్షణమే అందించాలని యూరియా అందక పొలాలు ఎండిపోతున్నాయని రైతులకు ఒక్క బస్తా, రెండు బస్తాలు యూరియా ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని రైతులకు సరిపడా యూరియా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఈ సీజన్ లో రైతులు యూరియా కోసం అరిగోశ పడుతున్నారని, వచ్చే సీజన్ కు సరిపడా యూరియాను ముందుగానే సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాలని వచ్చే సీజన్ లో కూడా రైతులు ఇలాగే ఇబ్బంది పడితే ఈ ప్రభుత్వం మీద తిరుగుబాటు చేస్తారని అది గుర్తుంచుకొని భవిష్యత్తులో యూరియా కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మారుమూళ్ల కిరణ్, పూజాల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర (రవి), ఆలకుంట శోభన్, మద్దిరాల అశోక్, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, పోసారపు అరుణ్, కాంపెల్లి నవీన్, ఆలీ, కూరెల్లి మురళి మోహన్, కల్తి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసి పైడికి సన్మానం



దమ్మపేట, సెప్టెంబర్ 30 (నినాదం): మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గత 8రోజులుగా అమ్మవారి మండపం వద్ద నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో మంగళవారం మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవ కమిటీసభ్యులు పైడి వెంకటేశ్వరరావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను పైడి అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీసభ్యులు దారా ప్రసాద్, దారా రుద్ర రావు, దార నాగ రాంబాబు, కంభంపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో మహిళల బోనాల సందడి



మణుగూరు సెప్టెంబర్ 30 (నినాదం): దసరా శరన్న నవ రాత్రి సందర్భంగా మణుగూరులో వేయించి ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎర్ర దుస్తులతో మాలలు ధరించి, మహిళలు బోనాల కుండలను తల మీద పెట్టుకొని వేపరెమ్మలతో పసుపు కుంకుమ అలంకరించి మహిళలు బోనాల ప్రదర్శన నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారి సేవలో భాగంగా తొమ్మిది రోజులు అమ్మవారిని అనేక రకాలుగా పూజించి చివరి రోజుగా బోనాలు తలపై మోసుకొని ఊరేగింపుగా అమ్మవారిని స్మరించుకున్నారు. దసరా ఉత్సవాల్ని పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో జరిగే ఉత్సవాలకు మణుగూరులో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని బోనాలు ఎత్తుకొని సంబరాలు నిర్వహించారు. బోనాలు ఎత్తుకొని అమ్మవారిని స్తుతిస్తే ఆమె కరుణించి కరువు కాటకాలు లేకుండా పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండే విధంగా అమ్మవారు దీవిస్తారని ఇక్కడ మహిళలు ప్రగాఢ విశ్వాసం. అమ్మవారికి ఊరేగింపు చేయనట్లయితే బోనాలు ఎత్తకపోతే అమ్మవారికి ఆగ్రహం వచ్చే అవకాశం ఉందని భక్తిశ్రద్ధలతో మహిళలు ఎర్ర దుస్తులు ధరించి మణుగూరు పట్టణంలో పెద్ద ఎత్తున బోనాలు ర్యాలీ నిర్వహించారు.

## చండీయాగంలో పాల్గొన్న కలెక్టర్, సీపీ



నిజామాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 30 (నినాదం): నిజామాబాద్ పోలీస్‌పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన దుర్గాపరమేశ్వరిమాత మందిరంలో నవరాత్రిఉత్సవాలలో భాగంగా మంగళవారం మహాచండీయాగం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయిచైతన్య పాల్గొన్నారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి,అదనపు డీసీపీ (ఏఆర్) రామచంద్ర రావు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అంకిత్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్ కుమార్,ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వీయ, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహన్తో, డిఎంఅండ్‌హెచ్ఓ రాజశ్రీ, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్ ఏసీపీలు, సీఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సిద్ధం

పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



ఖమ్మం ప్రతినిధి, (నినాదం): ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, ఎంపిటీసి, జెడ్పిటిసి) ఎన్నికలను పారదర్శకంగా నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతోకలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్ని కల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు జిల్లా ఎన్ని కల యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు ఉన్నాయనీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, మండల గుర్తింపు ప్రకారం 20 జెడ్పీటీసీలు, 283 ఎంపీటీసీలు, 1580 ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లు, 593 ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 40 జోనల్ అధికారులు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు,16 ఎస్.ఎస్.టి. టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై 10 నాటికి ఉన్న ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మందికి ఓటు వేయడానికి అవకాశం ఉందని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మూడు విడతల్లో నిర్వహించనున్నామని, ప్రతి విడతలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుండి వెంటనే అమలులోకి వచ్చిందని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక 'బతుకమ్మ'

కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి





కొత్తగూడెంప్రతినిధి, సెప్టెంబర్ 30( నినాదం న్యూస్):తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆడపడుచులు ఆటలాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండుగ లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లలో సద్దుల బతుకమ్మతో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన కొల్లి ఫౌండేషన్ కల్పనా చౌదరి ఈ వేడుకలల్లో పాల్గొని స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. వారు మాట్లాడుతూ పండగ కోసం పూలుకాదు పూలకోసమే పండగ పూలనే దేవతగా భావించి పూజించే ఏకైక పండుగ మనబతుకమ్మపండుగ అన్నారు. తీరొక్క రంగుల్లో పలు తీసుకొచ సాక్షాత్తు ఆ గౌరమ్మ తల్లినే మన ఇంటి ఆడపడుచుగా భావించి ఆ తల్లిని పూజించే ఈ బతుకమ్మ పండుగ గొప్ప పండుగ ఊరు ఊరు వాడ గడప గడపలో ఆడపడుచులు అందరూ కలి సి కదంకదం కలుపుతూ అందమైన గాజుల సప్పుడు గొంతెత్తి పాడుతూ అమ్మవారిని వేడుకుంటూ అందరూ చల్లగా ఉండేటట్లు కాపాడు తల్లి అంటూ కోట్లాది ఆడపడుచులు కోరుకునే పండుగ బతుకమ్మ అని దసరా శుభాకాంక్షలు తెలిపి, అన్నదాన ఏర్పాట్ల కోసం ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్య క్రమంలో దేవినవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీసీతారామంజనేయ స్వామి ఆల య కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఈఈ గిరిధర్‌కు సన్మానం



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం) : పంచాయిరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో దశాబ్దాలుగా సేవలందించిన ఆర్.గిరిధర్‌కు ఘనసన్మానం చేశారు. ఇటీవల ఎల్లారెడ్డి డివిజన్ డిప్యూటీ ఈఈగా పని చేస్తూ ఆర్.గిరిధర్ పదవి విరమణ పొందడంతో సిఐడి సిఐ అంజనేయులుతో పాటు స్నేహితులు సన్మానించారు. 41 సంవత్సరాలు పాటు పంచాయిరాజ్ శాఖలో వివిధ హోదాల్లో పని చేసిన గిరిధర్ ఈనెల పదవి విరమణ పొందారు. గతంలో గిరిధర్ జనగామా, ధర్పల్లి, జక్రాన్ పల్లి, కామారెడ్డి, తాడ్వాయిలో ఏఈగా పని చేశారు. ప్రస్తుతం ఎల్లారెడ్డి పీఆర్ విభాగంలో ఈఈగా పని చేస్తూ రిటైర్డ్ అయ్యారు. దీంతో స్నేహితులు, బంధువులు ఆర్.గిరిధర్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో భార్య ఉమాదేవి, కూతుళ్ళు ప్రవళిక, ప్రవర్ధిని, శ్రీనివాస్, ఆర్.శ్రీధర్, స్నేహితులు సిఐ ఆంజనేయులు, ఏసీటీవో విఠల్, ప్రకాష్, పోచపురం ఎల్లన్న, ఎడపల్లి నర్సింగ్ తదితరులున్నారు.

## కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





కల్వకుర్తి, సెప్టెంబర్ 30 (నినాదం) : కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. మంగళవారం శ్రీదుర్గాదేవి అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శనమిచ్చారు.ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, చండీ మహా హోమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవిలు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ ఫౌండర్ ట్రస్ట్ జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని, అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. ఆనతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం కోలాటాలు దాండియా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారిలు పోల గిరిబాబు, సంబ తరుణ్‌లు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు,మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డీఎస్పీగా ఎంపికైన నిఖితరెడ్డి

అభినందించిన ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం) : గ్రూప్-1 ఫలితాలలో 386వ ర్యాంకు సాధించి డీఎస్పీ శిక్షణకు ఎంపికైన నిఖిత రెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఎమ్మెల్యే ధన్ పాల్ నిఖిత రెడ్డికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి అభినందించారు. అనంతరం ఎమ్మె ల్యే మాట్లాడుతూ గుత్ప గ్రామానికి చెందిన నిఖిత సామాన్య రైతు కుటుంబంలో జన్మించి శ్రమను ఆయుధంగా మలుచుకొని కష్టపడి మొదట ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)ఉద్యోగం సాధించి అంతటితో ఆగిపోకుండా సమాజానికి మరింత సేవా చేయాలనే సంకల్పంతో గ్రూప్ వన్ లో డీఎస్పీ ర్యాంక్ సాధించడం ఇందూర్ జిల్లాకు గర్వకారణం అన్నారు.నిఖిత సాధించిన ఈ విజయంతో జిల్లా పేరు ప్రతిష్టలను నలుమూలలకు చాటరన్నారు. నేటి యువతరం నిఖితను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు.నిఖిత భవిష్యత్‌లో డీఎస్పీగా సమాజానికి ఉత్తమ సేవలందిస్తూ ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఇందూర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. నిఖిత రెడ్డి డీఎస్పీగా ఎంపికపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సమీకృత గురుకుల నిర్మాణం సకాలంలో పూర్తిచేయాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మం ప్రతినిధి, (నినాదం):అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాలోచేపట్టిన సమీకృత గురుకులాల నిర్మాణపనులు సకాలంలో పూర్తి అయ్యే లాగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి అధికారు లను ఆదేశించారు మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను తనిఖీ చేసా రు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నిర్మాణ స్థలంలో జరుగుతున్న పనులను మ్యాప్ ప్రకారం పరిశీలించారు.అద్భుతమైనమేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని, ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా ఏటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మాణ పనులు ఉండాలన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఈస్కూల్‌లో అంత ర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మిస్తున్నట్లు, విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేసినట్లు, ఈగురుకులంలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆకాడమిక్ బ్లాక్ మార్చి లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని బ్లాకులకు సంబంధించి డ్రాయింగ్‌లు సమర్పించాలని అన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఈఈ బుగ్గయ్య, బోనకల్‌మండల తహసీల్దార్ రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల సన్నాహకపై రేణుక చౌదరి అక్షర మహిళా కార్యకర్తల సమావేశం



మణుగూరు సెప్టెంబర్ 30 (నినాదం): స్థానిక సంస్థల ఎన్నికలకు నగరాన మోగడంతో మణుగూరులో రేణుకా చౌదరి అక్షర మహిళ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో నిర్వహించవలసిన విధి విధానాల పట్ల అనుసరించవలసిన విధానాల గురించి చర్చించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వాటర్లను సమన్వయం చేస్తూ విధిగా ప్రచారం నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. అవసరమైతే కొన్ని ఎంపీటీసీలు కొన్ని సర్పంచ్లు వార్డ్ మెంబర్స్ పోటీ చేసేందుకు మహిళలంతా ఆసక్తి గా ఉన్న వారు సిద్ధంగా ఉండాలని సమావేశం నిర్వహించింది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పటివరకు మన మహిళా సంఘం చేసిన సేవలను ఎన్నికల్లో వినియోగించుకోవాలని సమావేశం నిర్ణయించింది. మనం పోటీచేసే స్థానాలలో అన్ని పార్టీలకు దిమ్మతిరిగే విధంగా విధివిధానాలను ఖరారు చేసినట్లు సమావేశం నిర్ణయించింది.సమావేశంలో అధ్యక్షురాలు పూనెం సరోజ, సీనియర్ నాయకురాలు ఎండి షబానా,కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డబోయిన రేణుక, బాడిశ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మండపం ఆవరణలో అనుమానం



ఖమ్మం,సెప్టెంబర్ 30 (నినాదం): ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఖమ్మం 6వడివిజన్‌లో విశాలాక్షి దుర్గాదేవి నవ రాత్రిఉత్సవాల్లో భాగంగా ఈరోజు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,దండా జ్యోతిరెడ్డి మాజీ సర్పంచ్ హరిప్రసాద్, మెంటం రామారావు, చెరుకూరి ప్రదీప్,పిన్ని కోటేశ్వర రావు,తాత వెంకటేశ్వర్లు,నున్నా ,శ్రీను,నున్నా వెంకటేశ్వర్లు,సంగయ్య,కోటేశ్వరరావు, రామారావు,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. రఘునాథపాలెం మండలం బద్యతండా గ్రామం నందు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,నాయకులు పెంట్యా, రవీందర్,దస్రు,లాల్ సింగ్,సతీష్,మహేష్,నరేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం



ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 30 (నినాదం): ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించారు. కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేశారు. పోలీస్ శాఖకు విశేష సేవలందించారని కొనియాడిన కమిషనర్, కుటుంబ సభ్యుల సహకారాన్ని అభినందించారు. భవిష్యత్తు జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.సన్మానితుల్లో ఏసీపీ రహీమాన్, ఎస్ఐలు పి. సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐ సలీమ్, ఏఎస్ఐ జె. వెంకటేశ్వర్లు (ఏన్కూరు), కానిస్టేబుల్ సయాద్ హుస్సేన్, సీపీఓ శ్రీమతి జి. కాంతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఆర్ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 32 సెల్ ఫోన్ల రికవరి

బాధితులకు అందజేసిన 3వ టౌన్ ఎస్సై హరిబాబు



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం) : నగరంలోని 3వ టౌన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరి చేసి బాధితులకు అందజేసినట్లు మూడో టౌన్ ఎస్‌హెచ్ఓ హరిబాబు తెలిపారు. బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేయడానికి ఒక కానిస్టేబుల్ ను కేటాయించినట్లు తెలిపారు. మూడో టౌన్ పరిధిలో పోగొట్టుకున్న 32 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో రిపోర్ట్ చేయాలని, సిమ్ కార్డు బ్లాక్ చేసి కొత్త సిమ్ తీసుకోవాలని ఎస్ హెచ్ వో సూచించారు.

## 'మహా అన్నదానం' ప్రారంభించిన మల్లిబాబు యాదవ్






ఖమ్మం, సెప్టెంబర్ 30(నినాదం): శ్రీ దేవి శరన్న వరాత్రి ఉత్సవాల సందర్భంగా కామేపల్లి మండలంలో, పండితాపురంలో కొమ్మినేపల్లి శరత్ సెంటర్, కొత్త కాలనీ తిరపయ్య సెంటర్, పలు మండపాలనుసందర్శించి కొలువై ఉన్న అమ్మవారిని మాజీ జెడ్పిటిసి బిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దర్శించుకుని విశేషపూజలు నిర్వహించారు. సృష్టిలోశక్తికి ధైర్యానికి ప్రతిరూపం దుర్గా అమ్మవారని, అమ్మవారి దయవలన ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు ఉండాలని, అదేవిధంగా గ్రామాలలో పంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకున్నారు.తదనంతరం కొత్త కాలనీ సెంటర్లో శ్రీమేరా మాయాడి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాయక్ యువసేన యూత్ నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మల్లి బాబు యాదవ్ ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ప్రారంభించారు. మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇండ్లు మంజూరవుతాయని, రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత తొందరగా నిర్మించుకోవాలని, ప్రతి సోమవారం నిర్మాణం స్థాయిని బట్టి నేరుగా లబ్ధిదారులఖాతాలోనే బిల్లులు పడతాయని తెలిపారు. వచ్చే నెల9 నుండి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి పథ కాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయాంలోని కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వానికి మన మంతా పూర్తిమద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని, పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, ఎస్కె రబ్బానీ పాషా, మేకల లక్ష్మీనారాయణ శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య మేకల మహేష్, భూక్య నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ప్రసాదు బాధావత్ నాగరాజు దేరం గుల తిరపయ్య, బండి లక్ష్మీనర్సు, లకావత్ మహేష్, ఎం కృష్ణ ప్రసాద్, బోడ నాగు, బానోత్ సీతారాములు బానోతు ముత్తయ్య, జగపతిబాబు, భాను శ్రీను గుగులోతు ఉపేందర్, జన్నారపు లింగయ్య, దారావత్ రవి, పిచ్చయ్య, ధరావత్ ఉపేందర్ నంద రవి, దారవత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**చేసిన పనులు చెప్పుకుంటేనే తెలిసేది**

**పార్టీ నేతలతో బాబు టెలీ కాన్ఫరెన్స్**



**అమరావతి, సెప్టెంబర్30(నినాదం):** ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రాచుర్యం దక్కేలా చేయాలన్నారు. పథకాలను ఎవరికి వారు తమ సొంతం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అప్పుడే చేసిన పనులు ప్రజలకు తెలుస్తాయని అన్నారు. మంగళవారం సీఎం వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి. పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు. వ్యవహారశైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది. సోలార్, విండ్ సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు తెలపాలి. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. అంతకుమించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. వచ్చే ఎన్నికల్లో ఇంతకు మించి అన్నట్లుగా విజయం సాధించాలన్నారు. అందుకు కూటమి పార్టీలన్నీ తమ పరిధిలో బలపడాలన్నారు. ఎవరికి వారు కలుపుకుని పోవాలన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగించాలని కూడా సూచించారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందన్నారు సీఎం చంద్రబాబు. పీక్ లోడ్ లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించాం.. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలి.. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5,,500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని చంద్రబాబు తెలిపారు.. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.. ఇక, జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు.. సూపర్ సిక్స్ సూపర్ హిట్ దీన్ని ప్రజలకు చెప్పాలి? ఓనర్ షిప్ తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు తెలిస్తే? ప్రజలు మనవైపే నిలుస్తారు. ప్రజలు మనవైపు ఉంటే? రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారు. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలి అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.


HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు / రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. కుమారి సత్యవేణి మండ ...రుణగ్రహీత, 2. శ్రీ శ్రీనుబాబు మండ ...సహ-రుణగ్రహీత, నివాసం: 4-171, అశోక్‌నగర్, కేసనపల్లి, మలికిపురం మం॥, చర్చి దగ్గర, ఆంధ్రప్రదేశ్ - 533244.రుణ ఖాతా నెంబ. AP/RAJ/AMLP/A000000421. | 18-06-2025 & రూ. 23,74,479/- (రూపాయలు ఇరవై మూడు లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | 29-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తూర్పు గోదావరి జిల్లా, రాజోలు సబ్-రిజిస్ట్రీ కార్యాలయం, మలికిపురం మం॥, కేసనపల్లి గ్రా॥, కేసనపల్లి గ్రామ పంచాయతీ, జీరోయిట్ డ్రై 1) ఆర్.ఎస్.నెం. 210/3 విస్తీర్ణంలో ఎ. 1-88 సెంట్ల విస్తీర్ణంలో ఎ. 0-10 సెంట్లు, 2) ఆర్.ఎస్.నెం. 205/1 విస్తీర్ణంలో ఎ 0-44 సెంట్ల విస్తీర్ణంలో ఎ. 0.07 సెంట్లు, 3) ఆర్.ఎస్.నెం. 205/2 విస్తీర్ణంలో ఎ. 0-35 సెంట్లలో 0.01 సెంట్లు, మొత్తం ఎ. 0.18 సెంట్లు దానికి సమానమైన 871.2 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని ఒకే ప్లాట్ కలిగిన కలిగిన ఆర్‌సిసి భవనం డోర్ నెం. 4-154 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: యడ్ల బాబూరావు స్థలం, ఉత్తరం: మండ విజయకుమార్ భవనం ('సి' మార్క్ షేర్). | | |
| 2 | 1. శ్రీ వెంకటేశ్వర రావ్ నాగవరపు ...రుణగ్రహీత, 2. శ్రీ దుర్గా భవాని నాగవరపు ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 2-149, మునిపల్లి, కోటీగట్టు, దుర్గా టెంపుల్ దగ్గర, అమలాపురం, పెదగదవిల్లి, ఉప్పలగుపట్నం మం॥, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533222. రుణ ఖాతా నెంబ. AP/RAJ/AML/A000000141. | 12-06-2025 రూ. 7,10,564/- (రూపాయలు ఏడు లక్షల పది వేల ఐదు వందల అరవై నాలుగు మాత్రమే) | 29-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, ముమ్మిడివరం ఎస్.ఆర్.ఓ, ఉప్పలగుపథం మండలం, మునిపల్లి గ్రామ పంచాయతీ, మునిపల్లి గ్రామం, జీరోయిట్ డ్రై. ఆర్.ఎస్.నెం. 137/4 విస్తీర్ణం తూర్పు వైపు ఎ. 0-04 సెంట్లు దానికి సమానమైన 193.6 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ స్థలం డోర్ నెం. 2-148 దగ్గర ఎ. 0.37 సెంట్లలో ఎ. 0-07 సెంట్లు (ప్రస్తుతం ఆర్.సిసి భవనం డోర్ నెం. 2-149 ఉనికిలో ఉంది) గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: పాఠశాల భవనం, పడమర: కార్యనిర్వాహకుడి స్థలం, ఉత్తరం: పాండు ప్రతిభ కుమారి భవనం. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్,
తేది: 01.10.2025

(అధీకృత అధికారి),
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్

**ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు**

**ఎయిర్‌బస్ బోర్డు సమావేశంలో మంత్రి లోకేశ్ వివరణ**





**న్యూఢిల్లీ, సెప్టెంబర్30(నినాదం):** రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఏపీ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. మంగళవారం ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్ ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నీరు చేరి మునిగిపోతున్న ఇళ్లు

**శాశ్వత పరిష్కారం చూపాలన్న సిపిఎం**

**విజయవాడ, సెప్టెంబర్30(నినాదం):** కృష్ణా నది తీవ్ర వరద ప్రవాహంతో రిటైనింగ్ వాల్ పక్కన ఉన్న ఊట వల్ల వరద నీరు చేరి ఇండ్లు మునిగిపోతున్నాయని, ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. మంగళవారం కృష్ణా పరీవాహక ప్రాంతాలైన రామలింగేశ్వర నగర్, తారక రామానగర్, కృష్ణలంక, రణధీవే నగర్ లలో సిపిఎం నేతలు పర్యటించారు. వరదనీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబూరావు మీడియాతో మాట్లాడుతూ .. సుదీర్ఘ ప్రజా పోరాటాల కృషితో సాధించుకున్న రిటైనింగ్ వాల్ వరద ప్రవాహం నుండి అనేక వేల ఇండ్లను కాపాడుతున్నదని హర్షాన్ని వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, ఇళ్ళు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కృష్ణా కరకట్ట ప్రజలు వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకు కృష్ణా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసి ఇక్కడి ప్రజలు, సిపిఎం సుదీర్ఘకాలం పోరాడి రిటైనింగ్ వాల్‌ను సాధించుకున్నారని గుర్తు చేశారు. రిటైనింగ్ వాల్ వలన కృష్ణా నదికి రెండు మూడు పర్యాయాలు వరద వచ్చినా ఇళ్ళు మునగకుండా అడ్డుకోగలిగిందన్నారు. కానీ రిటైనింగ్ వాల్ పక్కన కృష్ణా నది ఊట రూపంలో ఇళ్ళను ముంచుతూ నీరు చేరుతుందని తెలిపారు. దాదాపు ఒక వరస ఇండ్లు ఈ వరద నీటితో మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, వరద నీట ఇండ్లు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని బాబూరావు డిమాండ్ చేశారు.

# పెట్టుబడుల లక్ష్యంగా ఫ్రాన్స్‌కు గొట్టిపాటి

**ట్రూ అప్ ఛార్జీలతో విద్యుత్ ఛార్జీల బాదుడు**

**గత జగన్ ప్రభుత్వంపై గొట్టిపాటి విమర్శలు**



**అమరావతి, సెప్టెంబర్30(నినాదం):** రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం మంగళవారం నుంచి ఫ్రాన్స్‌లో పర్యటించనుంది. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఈ బృందం ఆహ్వానించనుంది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో తొలిసారి విద్యుత్ చార్జీలు ట్రూ డౌన్ చేసిన ఘనత చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. విద్యుత్ సంస్కరణలకు నాంది పలికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే అని తెలిపారు. ప్రతీ ఏటా 5 శాతం మేర పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఉత్పత్తిపైనా దృష్టి సారిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.అనైతిక విధానాలతో వ్యవస్థను అస్తవ్యస్తం చేసి ప్రజలపై జగన్ 18వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. జగన్ పాపాలను ఈనాటికీ భరిస్తూనే చార్జీలు తగ్గించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. జగన్ పీపీఏ రద్దు చేయటం వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్‌ను వాడుకోలేకపోయామని... అంతర్జాతీయ సమాజంలో తలదించుకోవటంతో రూ.9వేల కోట్లు పెనాల్టీ కట్టాల్సి వచ్చిందనని వెల్లడించారు. జగన్ దెబ్బకు పారిపోయిన పెట్టుబడిదారుల్లో తిరిగి నమ్మకం పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో మరింతగా విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లతో ప్రజలపై భారం మోపిందని వ్యాఖ్యానించారు. 17 శాతం ఉన్న షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం 6.8 శాతానికి తెచ్చిందన్నారు. స్వాపింగ్ విధానం ద్వారా పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో విద్యుత్ ఇచ్చి పుచ్చుకునే దిశగా పని చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఏఐ, ఐటీ పరిజ్ఞానం ద్వారా వాతావరణ పరిస్థితులు అధ్యయనం చేస్తూ విద్యుత్ డిమాండ్ అంచనా వేయగలుగుతున్నామని మంత్రి తెలిపారు. బ్యాటరీ స్టోరేజీ విధానంతో పాటు, స్వాపింగ్ విధానం, పీఎస్పీ, రెన్యూవల్ ఎనర్జీ, వంటి వినూత్న విధానాలతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ తక్కువ ఖర్చుకే ఇస్తామన్నారు. విద్యుత్ రంగంపై చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో ప్రజలకు ఆదాయం సమకూరుస్తున్నారని అన్నారు.

# వైఎస్ షర్మిల వ్యాఖ్యలు దురదృష్టకరం

**హిందూమతాన్నికించపరిచేలా మాట్లాడడం దారుణం**

**మండిపడ్డ దేవాదాయ శాఖ మంత్రి ఆనం విమర్శలు**



**నెల్లూరు, సెప్టెంబర్30 (నినాదం):** గడిచిన ఐదేళ్లలో దేవాదాయశాఖ ఎక్కడ ఉందో అర్థం కాలేదని.. భగవంతుడికి భద్రత లేకుండా పాలన సాగిందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు బాగోలేవని... మతాన్ని తప్పుపట్టే విధంగా ప్రకటన చేయడం దురదృష్టకరం, బాధాకరమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇద్దరు బిడ్డలు హిందూమతాన్ని విమర్శించడం బాధాకరమన్నారు. హిందూ మతాన్ని కించపరిచేలా రాష్ట్రంలో జగన్ పాలన సాగిందని వ్యాఖ్యలు చేశారు. హిందూధర్మాన్ని సనాతన ఆచారాలు మరిచిపోయారన్నారు. ఆలయాలకు బదులుగా టాయిలెట్లు కట్టమంటూ కించపరిచే విధంగా మాట్లాడటానికి సిగ్గుగా లేదా అంట్సూ ÷ర్ అయ్యారు. 1000 ఆలయాలు కట్టిస్తామని తాము చెబితే, షర్మిల టాయిలెట్లు కట్టమని మాట్లాడటం హిందువులని కించపరిచడమే అని అన్నారు. 'మీ భావం అర్థంకావడం లేదు. సుపరిపాలనలో అన్ని కులాలను గౌరవిస్తాం అని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. అంతర్వేదిలో రథం కాల్చివేశారని.. నాయుడుపేటలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. అనేక దుర్మార్గాలు చేశారని... సనాతన ధర్మాన్ని మంట కలిపారని విమర్శించారు. ప్రస్తుతం అందరూ పవిత్రంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ పరిరక్షణ కోసం కంకణం కట్టుకుని పని చేస్తున్నామన్నారు. విజయవాడ దుర్గా ఆలయంలో దేదీప్యంగా పూజలు జరుగుతున్నాయని.. భక్తులకు వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. వేదాన్ని రక్షించుకోవాలని, నేర్చుకున్న వారికి వేతనం ఇస్తున్నామని తెలిపారు. పాలకవర్గం, అధికారులు.. ఆగమ పండితుల ఆదేశాల మేరకే పని చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పూజలు లేని ఆలయాలను దూపదీప నైవేద్యం పథకం కింద పరిరక్షిస్తున్నామని తెలిపారు. భగవన్ నామస్మరణ కోసం ఆలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాదాయశాఖను ప్రక్షాళన చేస్తున్నామని... 476 ఆలయాలకు పాలకవర్గం ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. రూ.20 కోట్లు ఆదాయం ఉన్న ఆలయాలు ఎనిమిది ఉన్నాయని.. పాలకవర్గం నియామకానికి ఉత్తర్వులు ఇచ్చామన్నారు.

# ఆగివున్న ఆటోను ఢీకొన్న లారీ

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం**



**కర్నూలు, సెప్టెంబర్30(నినాదం):** పత్తికొండలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న ఆటోను లారీ ఢకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుగ్గలి మండలం ముకెల గ్రామానికి చెందిన భూమిక (26), నితిక (5) తల్లీకూతుళ్లు. వారిద్దరూ శిరీష (30)తో కలిసి పండుగ సరుకుల కోసం పత్తికొండకు వచ్చారు. పండుగ, సరుకులు తీసుకుని తమ గ్రామమైన ముక్కెళ్ల గ్రామానికి వెళ్లడానికి ఆటోలో బయలుదేరారు. అయితే మార్గం మధ్యలో బియ్యం లోడుతో వెళ్తున్న లారీ బ్రేకులు ఫెయిల్కై ఆటోను ఢకొ?ట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

**రూ.5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ నిర్ణయం**

**అమరావతి, సెప్టెంబర్30(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. వీరికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ది చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల ప్రక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వర్ష బాధితులకు సీపీఎం నేతల పరామర్శ

- **అధికార పార్టీ నేతలు ఎక్కడంటూ విమర్శలు**

**కర్నూలు, సెప్టెంబర్30(నినాదం):** భారీ వర్షాల కారణంగా సర్వం కోల్పోయిన నిరాశ్రయులైన బాధితులకు మేమున్నామంటూ ఆసరా కల్పించాల్సిన ఎంపి, ఎమ్మెల్యేలు ఎక్కడ అని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ నిలదీశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, శ్రీనివాసులు, వెంకటేష్ తో కలసి ఆదోని పట్టణంలోని డిఎస్పీ బంగ్లా ఏరియా లో భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను పరమర్శించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడారు. గత శనివారం అర్థ రాత్రి కురిసిన భారీ వర్షం కురవడంతో ఇళ్ల లో నీరుచేరి ఈ ప్రాంతంలో 15 కుటుంబాలు సర్వం కోల్పోయరన్నారు. వారిని ఆదుకోవడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనబడుతుందన్నారు. ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయిన బాధిత కుటుంబాలకు రూ. 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆదోని పట్టణం గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణ ప్రజలు అతలాకుతులం అయ్యారని వర్షాలలో సర్వస్వం కోల్పోయి, వీధినపడి, సహాయం చేసే అధికారుల రాక కోసం ఎదురుచూపులు చూస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేసులు మాట్లాడుతూ.. భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు తక్షణ సాయం అందించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు అందించాలన్నారు. కూలి పనులు చేస్తే తప్ప పూట గడవని పేద కుటుంబాలు ఉన్న కొద్దిపాటి తిండి గింజలు కూడా భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయామని స్థానిక మహిళలు సిపిఎం నాయకత్వానికి మొరపెట్టుకున్నారు. ఈ భారీ వర్షాలకు వీధిలైట్లు లేక రోడ్డు సౌకర్యం లేక కారు మబ్బుల్లో విష పురుగుల మధ్య జీవనం సాగించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉందని వారు తెలిపారు. అదే విధంగా గత వారం రోజుల నుండి త్రాగడానికి మంచినీరు కూడా సరిగ్గా లేని పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా ఆదోని సబ్ కలెక్టర్ , సంబంధిత అధికారులు పరిశీలించి నష్టపోయిన పేద కుటుంబాలు అందరికీ ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు, కనీస మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని వారు కోరారు.

# పూర్వోదయ పథకం అమలు చేయండి






**ఆర్థికమంత్రి నిర్మలకు చంద్రబాబు వినతి**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్30(నినాదం):** పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. దేశంలోని తూర్పు రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధప్రదేశ్‌ను ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పూర్వోదయ పథకం నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇవ్వాల్సిన నిధులపై చర్చించారు. దీంతో పాటు రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను మరింతగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ

**వర్షంలోనూ దర్శనానికి క్యూ కట్టిన భక్తులు**




**విజయవాడ, సెప్టెంబర్30(నినాదం):** విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వర్షం కారణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు కాస్త ఇబ్బంది పడ్డారు. ఉచిత దర్శనం క్యూ లైన్‌లో వస్తున్న భక్తులు వానలో తడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దుర్గాష్టమి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురిసింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్యూ లైన్లలో భక్తులు బారులు తీరారు. వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

**విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం**

**కియా ప్రతినిధులతో మంత్రుల బృందం భేటీ**





**అమరావతి, సెప్టెంబర్30(నినాదం):** విశాఖ సిఐఐ సదస్సుకు హాజరుకావాలని దక్షిణ కొరియాలో మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డిలు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. కొరియాలో మంత్రుల బృందం పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు, దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ అధికారులు, ఏపీ ఈడీబీ అధికారులను కలిశారు. విశాఖలో నవంబర్‌లో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు రావాలని ఆహ్వానించారు. సియోల్‌లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు, ఉన్నతాధికారులు.. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే గ్రూప్‌ను ఏపీకి ఆహ్వానించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కియా కార్ల పరిశ్రమ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి..ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్‌ల విస్తరణపై చర్చించారు. ఏపీలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు మంత్రులు వివరించారు.

# ఆదివాసీల అస్తిత్వ సమస్య !



ఎడిటోరియల్

రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు... వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందనీ, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ధి కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ

ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబా డాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి.తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖా మాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజే శారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి. సమస్యను నాన్చకుండా, ఎందుకు ఈ విపరణామం వచ్చిందో గుర్తించాలి.

# సాయి సిద్దును హింసించిన ఎస్సై శ్రీకాంత్ రెడ్డికి శిక్ష పడాలి

## మానవ హక్కుల వేదిక



**సూర్యాపేట ప్రతినిధి(నినాదం):** ఈ నెల తొమ్మిదవ తేదీన కొత్తపేట తండాకు చెందిన గిరిజన లంబాడ యువకుడిని పోలీసులు చిత్రహింసలకు గురి చేశారని బాధితుడు చేసిన ఆరోప ణల నేపథ్యంలో మానవ హక్కుల వేదిక బృందం బాధితుడుని, గ్రామ స్తులను కలిసి వివరాలు సేకరించింది. సూర్యాపేట జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన ఇరవై ఐదేళ్ల ధనావత్ సాయి సిద్దు నిరుపేద గిరిజన యువకుడు. తండ్రి మరణానంతరం చదువు మధ్యలో ఆపేసిన సిద్దు, కుటుంబానికి ఏకైక దిక్కుగా మారి, వ్యవసాయం చేసుకోవ టానికి సొంత భూమి, ఉండటానికి సరైన ఇల్లు కూడా లేక గత ఏడు సంవత్సరాలుగా ఆటో నడుపుకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటున్నాడు. ఇద్దరు పిల్లలు, భార్య , తల్లీ అతనిపై ఆధారపడి ఉన్నారు.

ఈ నెల రెండవ తేదీన తన సొంత అన్నపై అకారణంగా మద్యం మత్తులో దాడి చేసిన పొరుగు కుటుంబంతో సిద్దు ఘర్షణ పడ్డాడు. ఈ నేపథ్యంలో ఇరు కుటుంబాలు పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.

ఈనెల 9వ తారీఖున వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఉదయం ఆరు గంటలకే ఇద్దరు కానిస్టేబుళ్లను సిద్దు ఇంటికి పంపి, కొట్టుకుంటూ స్టేషన్కు పిలిపించాడు. స్టేషన్ పై గదిలో పెద్ద రబ్బరు పట్టాలు, కర్రలతో ఎస్సై స్వ యంగా మరియు ఇద్దరు కానిస్టేబుల్లు కలిసి సిద్దును, భూమీలేని నువ్వు యూరియా ధర్నాలో ఎందుకు పాల్గొన్నావు లంబాడా కొడకా అంటూ తిడుతూ, గంటకు పైగా విపరీతంగా కొట్టారు. అనంతరం, ఆరోజు సాయం త్రం, గతంలో జరిగిన ఘర్షణలో పొరుగు కుటుంబంలోని మహిళకు గాయం అయ్యిందని ఇచ్చిన ఫిర్యాదు చూపించి, అతన్ని కోర్టుకు తీసుకెళ్లారు. ఈ నెల మూడో తేదీన రైతులందరూ మండల కేంద్రంలో యూరియా కోసం చేసిన ఆందోళనలో సిద్దు పాల్గొన్నా డనో లేక సిద్దుపై ఫిర్యాదు చేసిన పొరుగు కుటుంబం ఇచ్చిన లంచాలో లేక పైస్థాయి రాజకీయ నాయకుల ఆదేశాలో లేదా ఎస్సై అంటే చట్టానికి అతీతమనే అతని అహంకారమో తెలియదుగానీ ఆ ఎస్సై సిద్దూను దారుణంగా కొట్టా డు. నడవలేని స్థితిలో ఆ యువకుడు కోర్టులో జడ్జ్ గారి ముందే నేలపై పడిపోయాడు. 20 రోజుల అనంతరం కూడా అతను ఇంకా నడవలేని స్థితిలోనే ఉన్నాడు. అతనొక్కడు పనిచేస్తేనే నడిచే కుటుంబం ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా రాష్ట్రంలో పోలీసులందరూ చట్టానికి అతీతంగానే వ్యవహరిస్తు న్నారు. పోలీసుల పైన ఎస్సీ ఎస్టీ చట్టం అప్లై కాదని కూడా వారు భావిస్తున్నట్టున్నారు. అందుకే బలహీన కులాలకు చెందిన ఎస్సీ, ఎస్టీలను చిన్న చిన్న ఆరోపణలపై కూడా కులం పేరుతో తిడుతూ, కొడుతూ, కొన్ని సార్లు లాకప్ లలోనే చంపుతున్నారు. ఇటువంటి అనేక సంఘటనలు నిరంతరం పునరావృతం అవుతూనే ఉన్నాయి. అయినప్పటికీ, పోలీసుల మీద ఏ ప్రభుత్వమూ చర్యలు తీసుకోవడం లేదు. దీన్నే ఆసరాగా పోలీసులు సామాన్య ప్రజలపై అఘా యిత్యాలకు, దౌర్జన్యాలకు, అక్రమ సంపాదనలకు తెగబడుతున్నారు.

ప్రజాస్వామ్య బద్ధ పరిపాలనను ఏడవ హామీగా ఇచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం ఆ హామీ అమలు కోసం ఎటు వంటి ప్రయత్నం చేయటం లేదు. ఇప్ప టికైనా ప్రభుత్వం వెంటనే పోలీసు శాఖ ప్రక్షాళన చేపట్టాలి. చట్ట బాహ్య, అనైతిక ప్రవర్తన కలిగిన పోలీసులపై ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకో వాలి. అమాయక సాయి సిద్దుని హిం సించిన వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి. అతనితో పాటు, అతనికి సహకరించిన కానిస్టే బుల్లతో సహా ముగ్గురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. ఒక సాధారణ పౌరుడు మరొక పౌరునిపై చేయి చేసుకుంటే ఎటువంటి శిక్ష పడాలో పోలీసులకూ అదే శిక్ష పడాలి. సాయి సిద్దు కుటుంబానికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో వచ్చే పరిహారం వెంటనే అందించిఆర్థికంగా ఆదుకోవాలి. మా నిజ నిర్ధారణ బృందంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపత య్య, రాష్ట్ర కార్యదర్శి టి హరికృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ల రోహిత్, దిలీప్ కుమార్, వెంకటనారాయణ, ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి దశరథ, సభ్యులు గురవయ్య, వెంకటరమణలు , దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు పి. శంకర్ గారు పాల్గొన్నారు.


# హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

## డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు



**వాషింగ్టన్:** హెచ్-1బీ కోసం ప్రస్తుత మున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావి స్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొ దించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించ డం వంటి చర్యలు తీసుకోనున్నా రు. హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించా లని, విదేశీ ఉద్యోగుల నియామ కం విష యంలో కఠిన నిబంధనలు ఉండాలని పలు వురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వ్ని యోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠినచర్యలు తీసుకుంటోంది. ఇటీ వల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ పక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పా రు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లా డారు. నుంచి ఈ పక్రియ అంతా అమల్లోకి వస్తుంది.నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్సల్టెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసం తృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రాం లక్ష మందికి పైగా ఫెడరల్ ఉద్యోగులకు ఉద్వాసన



**వాషింగ్టన్:** అమెరికా ప్రభుత్వ చరిత్రలోనే అతిపెద్ద సామూహిక రాజీనామాకు రంగం సిద్ధమైంది. అధ్యక్షుడు ట్రంప్ తీసుకొచ్చిన డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం నుంచి లక్ష మం దికి పైగా ఫెడరల్ ఉద్యోగులు విధులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం మొత్తం 2,75,000 మంది ఉద్యోగులపై ప్రభావం చూపుతుందని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడించారు. ఈ రాజీనామా పథకం కింద 2 లక్షల మంది ఉద్యోగులు పని చేయకుండానే ఎనిమిది నెలల వరకు పూర్తి జీతభత్యాలు పొందే అవకాశం ఉంది.సెనేట్ డెమొక్రాట్ల నివేదిక ప్రకారం, ఈ కార్యక్ర మానికి 14.8 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుంది. అయితే, దీర్ఘకాలంలో ఇది ఏటా 28 బిలియన్ డాలర్లు ఆదాచేస్తుందని,చరిత్రలోనే ఇదిఅత్యంత సమర్థవం తమైన ఉద్యోగుల తగ్గింపు ప్రణాళిక అని పరిపాలన అధికారులు వాదిస్తున్నారు. ఉద్యోగులకు ఎలాగూ జీతాలు చెల్లించాల్సి ఉన్నందున, ప్రభుత్వానికి అదనపు భారం లేదని శ్వేతసౌధం పేర్కొంది. ఈ రాజీనామా కార్యక్రమంపై కార్మికసంఘాలు కోర్టులో దావా వేశాయి.

# ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత..!



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు జరగబోతున్నాయి. మనం వేసే ఒక ఓటు దేశ భవిష్యత్తును మార్చి వేస్తుం ది, ఓటుపై ప్రజాస్వామ్యం నిర్మితమవు తుంది. వ్యసనాలకు లొంగి, డబ్బులకు అమ్ముడు పోకుండా చిత్తశుద్ధితో ఓటు హక్కును వినియో గించుకొని రాజకీయ నాయకుని కాకుండా ప్రజల సమస్యలు తీర్చే ప్రజా నాయకున్ని ఎన్నుకోవాలి.

ఓటు హక్కు..!

ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవ త్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నది. ఓట్లు వేసిన అభ్యర్థులను "ఓటర్లు" అని పిలుస్తారు.

ఓటు హక్కును పొందడం, వినియోగిం చుకోవడం ప్రతి పౌరుని బాధ్యత.. ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఓటు వేసి ఎన్నుకుంటారు. ఓటర్లు తమ ఓటు హక్కు తో నచ్చిన వారికి అధికారం కట్టబెడతారు, లేదంటే పదవి నుంచి దింపేస్తారు. ఓటుహక్కు అనేది వజ్రాయుధం లాంటింది.

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది..!

పోలింగ్ రోజున ప్రభుత్వం సెలవు ఇస్తుంది. దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిం చడానికి ఓటు ఉపయోగపడును. డబ్బుకు, మద్యానికి ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి.


సర్పంచి పదవి..!

యువత మేలుకోవాలి. వార్డు సభ్యుల నుండి సర్పంచి, ఉపసర్పంచి పదవులు కైవసం చేసుకోవాలి. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులే. ప్రజల ఓట్లను డబ్బుతో, మద్యంతో కొనుక్కుని సర్పంచ్ పదవిని చేజిక్కించుకుం టున్నారు. గ్రామాలలో యువకులు అర్హత ఉండి, డిగ్రీలు, పీజిలు చదువుకొని జ్ఞానవం తులై ఉండి కూడా ఊరికి అన్యాయం జరుగు తుందని ప్రత్యక్షంగా చూస్తూ కూడా యువ కులు, జ్ఞానవంతులు ఈ సర్పంచ్ పదవికి నామినేషన్ వేయడం లేదు.కారణం ఏమిటి రాజకీయాలు తెలియకా? డబ్బు లేకపోవడమా? తెలివితేటలు లేకపోవడమా? ప్రజలను పరిపా లించే సత్తా దమ్ము లేకపోవడమా? ప్రజలకు నీతివంతమైన పరిపాలన అందించే సత్తా ధైర్యము ఉంటే.. సర్పంచి పదవికి ప్రతి గ్రామంలో పోటీ చేయండి. ఓడినా పర్వాలేదు మరోసారి గెలుస్తావు.


**సొప్పరి నరేందర్**
**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి విద్యార్థి.**
**ఫోన్: 9553958648**




## సహజం!!



శీతాకాలం గాలులకి జలుబు చేసినట్టున్నది
వన మూలికల వాసనను ముక్కునిండా పీల్చుకెళ్లాయి

చెరువులో నీళ్లకి దురదలేసినట్టున్నది
వంతులు వంతులుగా ఒడ్డుకొచ్చి
ఒడ్డునున్న రాళ్లకు ఒళ్లు రుద్దుకు పోతున్నాయి

రాతిరికి భయమేసినట్టున్నది
తోడుకు చుక్కలను,చంద్రుడిని వెంటపెట్టుకుని వస్తుంది


వాన,సూర్యుడు మోహాన్ని దాసుకోలేకుంటున్నట్టున్నారు
అప్పుడప్పుడు పట్టపగటిలే రమిస్తారు
ఆకాశపు పాన్పు మీద వారి సింగిడి పిల్లల వదిలేసి
వెళ్తారు

ప్రకృతి వసంత వేడుకకి అందాల పోటీలు
పెట్టినట్టున్నది
చెట్లన్నీ కొత్త చిగుళ్లతో,పూలతో ఒకటే
సింగారించుకున్నవి

జడ్జీలుగా మనసులేని మనుషుల్ని పెట్టినట్టున్నది
బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు పూలన్నీ దోసుకుంటే
ప్రకృతి బోసిపోయి వట్టి బోడై ముడుసుకుంది


**దిలీప్.వి**
**సెల్:8464030808**


# తెలంగాణ ప్రజలకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్ట్





**తెలంగాణ ప్రాంతం అనేక శతాబ్దాల కాలం నుండి కూడా ఎంతో ఉన్నతమైన సాగునీటి పారుదల పద్ధతులు చారిత్రక వారసత్వం కలిగి ఉంది. గతంలో తెలంగాణ రాజులు పాలించిన కాలం లోనే ఈ ప్రాంతంలో నీటిపారుదల సాగునీటి అభివృద్ధికి పెద్దపీట వేశారు. వారిలో అత్యంత పేరెన్నిక గల పాలకులు కాకతీయులు మొదటి వారు. కాకతీయులు తెలంగాణ నీటిపారుదల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వారి నీటిపా రుదల నిర్మాణాలకు సజీవ సాక్షాలే పాకాల, లక్నవరం, రామప్ప, గణపురం, వంటి చెరు వులు. నేటికి కూడా సేవలందిస్తున్నాయి. కాకతీ యులు ప్రధానంగా సూక్ష్మ మధ్య తరహా నీటిపా రుదల పనులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారు. వీరి విజ్ఞానం ఎంత శ్రేష్టమైందో తెలంగాణ ప్రాంతంలో ఒక్క వర్షపు నీటి బొట్టును కూడా పోకుండాచెరువులో పోవడానికి ఏర్పాటు చేశారు.**

కాకతీయులు నిర్మించిన ప్రధాన చెరువులు రామప్ప లక్నవరం గణపురం పాకాల వంటి నీటి వనరులు సుమారు 1872 ఫీట్ల సామర్థ్యంతో 1925 హెక్టార్ల ఆవికట్టు కలిగి ఉండడంతో పాటు అదనంగా తెలంగాణలో సుమారు 5000 చెరువులు 100 మిలియన్ ఫీట్ల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. తెలంగాణ ప్రాంతంలో నీటిపారుదల వసతుల అభివృద్ధికి కృషి చేసినకాకతీయ కాలం నుండి నీటిపారు దల నిర్మాణాలకు మరమ్మతులు చేయడంతో పాటు భారీ మధ్య తరహా నీటిపారుదల నిర్మాణా లు చేపట్టారు. వీరి నిర్మాణాల్లో నిజాంసాగర్ అలీ సాగర్ తో పాటు ఉస్మాన్ సాగర్ హుస్సేన్ సాగర్ ముఖ్యమైనవి.వీరి స్ఫూర్తితోనే తెలంగా ణలో ముఖ్యమైన ప్రాజెక్టులు ప్రస్తుతం రూపుది ద్దుకుంటున్నాయి. వాటిలో ప్రధానమైనది కాళేశ్వరం ప్రాజెక్టు.

**కాళేశ్వరం ప్రాజెక్ట్:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సమీపంలోని మేడిగడ్డ వద్ద ఉన్న ప్రదేశం బ్యారే జీ నిర్మాణానికి అనుకూలమైనదిగా భావించి తెలంగాణ ప్రభు త్వం అక్కడి నీటిలభ్యతను 284.3 టీఎంసీలుగా అంచనా వేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు మొ త్తం 7 లింకులుగా 28 ప్యాకేజీలుగా విభజించ బడింది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం. తెలంగాణ రాష్ట్రంలోని నీటి కష్టాలకు ముగింపు పలికే అతి పెద్ద భారీ సాగునీటి ప్రాజెక్టు. తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు నీటి కొరత లేకుండా నీటిని మళ్లించే ఒక బృహత్తరమైన పథకానికి ఈ ప్రాజెక్టు అంకురార్పణ చేసింది. ఈ ప్రాజెక్టు యొక్క లింకు సంఖ్య 1: వద్ద మూడు బ్యారేజీల నిర్మాణం చేపట్టారు. దాదాపుగా 33 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో మేడిగడ్డ అన్నారం సుందిళ్ల వద్ద బ్యారేజ్ ని కట్టారు. ఈ బ్యారేజీల ద్వారా నీటినీ శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్కు నీటిని ఎత్తిపోస్తారు. లింక్ నెంబర్ 2: లింక్ నెంబర్ రెండు ద్వారా నీటిని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి మిడ్మనేరు రిజర్వాయర్ వరకు మధ్యలో మేడారం నీటిని నింపుతూ ఈ లింకు ఉంటుంది .ఈ లింకు మొత్తం గ్రావిటీ కెనాల్ పొడవు 12.2 0 కిలోమీటర్లు. లింక్ నెంబర్ 2 యొక్క మొత్తం పొడవు 65.63 కిలోమీటర్లు. లింక్ నెంబర్ 3: లింక్ నెంబర్ త్రీ ద్వారా నీటిని విడువనేరు సర్వాయర్ నుండి ఎక్కువ మానేరు రిజర్వాయర్ వరకు మధ్యలో మల్కాపేట రిజర్వాయర్లోకి నీటిని నింపుతుంది. లింక్ నెంబర్ 3 ద్వారా 86.150 ఎకరాల ఆయకట్టు కు నీరు అందించబడుతుంది. లింక్ నెంబర్ 4: లింక్ నెంబర్ ఫోర్ ద్వారా గోదావరి నీటిని మిడ్మనేరు రిజర్వాయర్ నుండి అనంతగిరి రిజర్వాయర్ కు శ్రీ కొమరవెల్లి మల్లన్న సాగర్ శ్రీ రంగనాయక సాగర్ రిజర్వాయర్లు నీటిని నింపుతూ కొండపోచమ్మ సాగర్ వరకు మొత్తం నీటి సామర్థ్యం 715 టిఎంసి లతో నిర్మించబడింది. మొత్తం 589 280 ఎకరాల ఆవికట్టు కలిగి ఉంది. ఈ లింక్ నెంబరు ఫోర్ యొక్క మొత్తం పొడవు 446.22 కిలోమీటర్లు. లింక్ నెంబర్ 5: ఈ లింకు ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి గంధమల మరియు బస్వాపూర్ రిజర్వాయర్లలో 21.96 టీఎంసీల నీటి సామర్థ్యంతో నిర్మిస్తు న్నారు. ఈలింకు ద్వారా రెండు లక్షల 57,200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే పథకం ఇది. దీని మొత్తం పొడవు 2,865 కిలోమీటర్లు. లింక్ నెంబర్ 6 ఈ లింకు ద్వారా 329 42 ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరిస్తుంది. ఈ లింకు ద్వారా 13 ప్యాకేజీ నుండి సింగూర్ రిజర్వాయర్ వరకు నింపుతారు. మొత్తం 625 కిలోమీటర్ల పొడవున అంచనా వేయబడింది. లింక్ నెంబర్ సెవెన్ లింక్ నెంబర్ సెవెన్ అత్యంత ప్రధానమైనది 539428 ఎకరాల ఆయికట్టుతో 8.7.2 టీఎంసీల నీటి సామర్థ్యం కలిగి ఉంది .ఇది ఎస్సారెస్పీ వరదకాలువ నీటి మూడు దిక్కుల నుండి తీసుకువస్తుంది. గోదావరి నది నీటి యొక్క ప్యాకేజీ ద్వారా నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాలకు ఆయకట్టుకు సాగునీరు అందిస్తుంది ప్యాకేజీ 27 ద్వారా నిర్మల్ జిల్లాకు ఆయకట్టు సౌకర్యం కల్పిస్తుంది. దీని మొత్తంపొడవు 395.6 కిలోమీటర్లుగా అంచనా వేయబడింది. కాళే శ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం. తెలంగాణ రాష్ట్రంలోని నీటి కష్టాలకు ముగింపు పలికే అతి పెద్ద భారీ సాగు పారుదల ప్రాజెక్టు. తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు కూడా నీటి కొరత లేకుండా దీనిని మళ్లించే ఒక బృహత్తరమైన పథకమే ఈ కాళేశ్వరం ప్రాజెక్టు. 195 టీఎంసీ గోదావరి నీటిని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్కు తదనంతరం రిజర్వాయర్కు ఎత్తిపోయడం ద్వారా అధిక ఆకృతిలో ఉన్న భూములు ఆర్థికంగానూ లాభాల దయకంగాను అవ్వడం పెద్ద పెద్ద విస్తీర్ణంగా భూములను పరివాహ ప్రాంతాల్లోని భూములను నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. అదిలాబాద్ కరీంనగర్ మెదక్ నల్గొండ నిజామాబాద్ రంగారెడ్డి జిల్లాలకు అదనంగా దాదాపు 18.25 లక్షల ఎకరాల ఆయకట్టు రూపొందించడం అలాగే రాష్ట్రంలోని నగరాలు మరియు పట్టణాలకు ముఖ్యంగా హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాలకు ఈ మార్గంలో ఉన్న గ్రామాలకు త్రాగునీటిని అందించడం నీటిని పారిశ్రామిక అవసరాలు మరియు 18.82 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం ఈ ప్రాజెక్టు యొక్క లక్ష్యం. నీటిపారుదల కోసం భూగర్భ జలాల వినియోగం నుండి ఉపరితల నీటి వినియోగానికి మార్చడం ద్వారా భూగర్భ జలాల స్థాయిని అసలు స్థితిని కోసమే ఈ కాళేశ్వరం ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. కాళేశ్వరం ప్రాజెక్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం సమీపాన మేడిగడ్డ వద్ద నిర్మించారు. ఈ ప్రాజెక్టుకు మొత్తం లిఫ్టులు 19 పంపులు 82 , ఈ ప్రాజెక్టు24 గంటలు పనిచేసే పని గంటల సామర్థ్యంతో దీనిని నిర్మించారు .ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజలకు వరప్రదాయని అనడంలో అతిశయోక్తి లేదు.


**పందిరి శ్రీనివాసులు.**
**ఎంఏ (జాగ్రఫీ) బీఈడీ,**
**ఎంసీజే (జర్నలిజం) పిజిడిసిజే (జర్నలిజం). (ఉస్మానియా యూనివర్సిటీ).**

ఇమిగ్రేషన్ నిబంధనల

# అమలు కట్టుదిట్టం

## ఓపిటి ప్రోగ్రామ్ విద్యార్థులు లక్ష్యంగా దాడులు




**వాషింగ్టన్:** ట్రంప్ ప్రభుత్వం మరోసారి ఇమిగ్రేషన్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయాలని నిర్ణయించింది. ఈసారి విదేశీ విద్యార్థులను అమెరికా ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెయినింగ్(ఓపీటీ) ప్రోగ్రామ్ కింద ప్రత్యేకంగా రెండేళ్ల స్టెమ్‌ఓపీటీ పొడిగింపులో ఉన్న విదేశీ విద్యార్థుల నివా సాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు 3.3 లక్షలకు పైగా ఉండగా వీరిలో ఓపీటీలో 97,500 మంది నమోదై ఉన్నారు. ప్రభుత్వ తాజా చర్య భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా సిటిజెన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్ మెంట్(ఐసీఈ)కి చెందిన ఫ్రాడ్ డిటెక్షన్ అండ్ నేషనల్ సెక్యూరిటీ(ఎఫ్‌డీఎన్‌ఎస్) నుంచి అధికారులు విదేశీ విద్యార్థుల నివాసాలు, హాస్టళ్లను అప్రకటితంగా సందర్శి స్తున్నట్లు ఇమిగ్రేషన్ న్యాయవాదులు, విద్యార్థులు వెల్లడించారు. వీసా నిబంధన లను విదార్థులు పాటిస్తున్నదీ లేనిదీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. విద్యార్థి చదువు తున్న చదువుకు, ఫామ్ ఎ-983 కింద తీసుకున్న శిక్షణ ప్రణాళికకు పొంతన ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయడంతోపాటు వ్యాలీడ్ ఎఫ్-1 స్టేటస్‌ని నిర్వహిస్తున్నదీ లేనిదీఅధికారులు చూస్తున్నారు.ఈతనిఖీల సందర్భంగా అధికారులు ధ్రువీకరణ పత్రాలతోపాటు కొన్నికీలక ప్రశ్నలు సంధిస్తున్నారు. ఉద్యోగ విధు లేమిటి, అవి విద్యార్థి డిగ్రీకి ఏవిధంగా సంబంధించినవి, పని గంటలు, జీతం, శిక్షణ లక్ష్యాలు, ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్(ఈఏడీ) నిబంధనలు, హాజరు, విద్యా ర్హతలువంటి ప్రశ్నలు విద్యార్థులకు అధికారుల నుంచి ఎదురవు తున్నాయి. విద్యా ర్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణులు అనేక సూచనలు అందచేస్తున్నారు. ఏ-1983 ఫారమ్‌ని విద్యార్థులు అప్‌డేట్‌గా ఉంచుకోవాలి. ఉద్యోగలేక చిరునామా మార్పులను యూఎస్‌సీఐఎస్‌కి,డిజిగ్నేటెడ్ స్కూల్ అఫీషియల్(డీఎస్ఓ)కి ఎప్పటికప్పుడు తెలియచేయాలి.ఐడీ, ఆఫర్ లెటర్లు, పే స్లిప్స్, ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన రికార్డులు భద్రంగా ఉంచుకోవాలి. తనిఖీ అధికారి గురించి తెలుసుకుని ప్రశ్నలకు నిజాయితీగా జవాబులివ్వాల్సి ఉంటుంది.

# వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సినిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

**లక్ష మందికి పైగా ఫెడరల్ ఉద్యోగులకు ఉద్వాసన**

అమెరికా ప్రభుత్వ చరిత్రలోనే అతిపెద్ద సామూహిక రాజీనామాకు రంగం సిద్ధమైంది. అధ్యక్షుడు ట్రంప్ తీసుకొచ్చిన డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం నుంచి లక్ష మందికి పైగా ఫెడరల్ ఉద్యోగులు విధులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం మొత్తం 2,75,000 మంది ఉద్యోగులపై ప్రభావం చూపుతుందని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడిరచారు. ఈ రాజీనామా పథకం కింద 2 లక్షల మంది ఉద్యోగులు పని చేయకుండానే ఎనిమిది నెలల వరకు పూర్తి జీతభత్యాలు పొందే అవకాశం ఉంది.సెనేట్ డెమొక్రాట్ల నివేదిక ప్రకారం, ఈ కార్యక్రమానికి 14.8 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుంది. అయితే, దీర్ఘకాలంలో ఇది ఏటా 28 బిలియన్ డాలర్లు ఆదా చేస్తుందని, చరిత్రలోనే ఇది అత్యంత సమర్థవంతమైన ఉద్యోగుల తగ్గింపు ప్రణాళిక అని పరిపాలన అధికారులు వాదిస్తున్నారు. ఉద్యోగులకు ఎలాగూ జీతాలు చెల్లించాల్సి ఉన్నందున, ప్రభుత్వానికి అదనపు భారం లేదని శ్వేతసౌధం పేర్కొంది. ఈ రాజీనామా కార్యక్రమంపై కార్మిక సంఘాలు కోర్టులో దావా వేశాయి.

# చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.

# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

సంబంధిత జీహెచ్‌ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఓకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# కరూర్ ఘటన కలచివేసింది

ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా. స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం అని అన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే గ్రూప్-1 నియామకాలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2011 లో గ్రూప్ –1 కు నోటిఫికేషన్ జారీ చేయగా, 2018 లో భర్తీ ప్రక్రియ పూర్తయిందని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ –1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేస్తే మీరేంది భర్తీ చేసేది, తెలంగాణ సాధించుకున్నతర్వాత స్వరాష్ట్రంలో మా ఉద్యోగాలను మేమే భర్తీ చేసుకుంటామని నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తని ఆ పార్టీ నాయకులు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో క్రమం తప్పకుండా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ –1 నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసేవారని ఏ ఉద్యోగిని అడిగినా ఫలాన సంవత్సరంలో నియమితులయ్యామని చెప్పేవారు. కానీ దురదృష్టవశాత్తూ గడచిన పదేళ్లలో ఒక్క గ్రూప్–1 ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీకి సంబంధించిన టిజిపిఎస్సీని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఈ దశలో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం టిజిపిఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేసి గ్రూప్–1, గ్రూప్–2 నోటిఫికేషన్లు జారీ చేయడమేకాకుండా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తోందని అన్నారు. ఏడాదిన్నరలోనే దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది చూసి ఓర్వలేని కొంతమంది ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖను ఒక ఆదాయ వనరుగానే చూసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజల సమయాన్ని ఆదా చేసేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చామని కార్పోరేట్‌కు ధీటుగా అత్యంత ఆధునిక వసతులతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు ఆకాంక్షలకు అనుగుణంగా నిజాయితీతో నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వ పేరు ప్రతిష్ఠలను పెంచాలని ఈ సందర్భంగా కొత్తగానియమితులైన జిల్లా రిజిస్ట్రార్లకు మంత్రి సూచించారు.



# సినిమాల పైరసీ చేస్తే కఠిన చర్యలు తప్పవు



**హైదరాబాద్, నినాదం:**

సినీ అభిమానులకు 'ఐబొమ్మ' వెబ్‌సైట్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ ఓటీటీలో రిలీజైన కొత్త సినిమాలను నిమిషాల వ్యవధిలో పైసా ఖర్చు లేకుండా హెచ్‌డి క్వాలిటీతో అభిమానులకు ఐబొమ్మ అందిస్తోంది. అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్, ఆహా వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ తగ్గడానికి కూడా పైరసీ సైట్ ఐబొమ్మనే కారణం. మొన్నటివరకు కేవలం ఓటీటీలో రిలీజ్ అయిన కంటెంట్ మాత్రమే పైరసీ చేసి తమ సైట్‌లో పెడుతూ వచ్చిన ఐబొమ్మ.. కొద్ది రోజుల నుంచి టాలీవుడ్‌లో రిలీజ్ అవుతున్న కొత్త సినిమాల థియేటర్ హెచ్‌డీ ప్రింట్‌ను సైతం పైరసీ చేసి రిలీజ్ చేస్తోంది. కొన్నేళ్లుగా టాలీవుడ్‌ను పట్టిపీడిస్తోన్న పైరసీ సైట్‌కు సీవీ ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. భారీ పైరసీ ముఠాలను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను టాలీవుడ్ సినీ పెద్దలకు పోలీసులు వివరించారు. ఈ సమావేశంలో హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, రామ్, నాగచైతన్య.. ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో పటు పలువురు దర్శకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పని తీరును పోలీసులు వివరించారు. సినిమాలు థియేటర్ రిలీజ్ రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో తెలుసుకుని అందరూ షాక్ అయ్యారు. హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే సహకరిస్తున్నారని పోలీసులు స్పష్టం చేశారు. మీటింగ్ సందర్భంగా సీవీ ఆనంద్ పైరసీ ముఠాలకు వార్నింగ్ ఇచ్చారు. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తాం అని చెప్పారు. 'ఐబొమ్మ నిర్వాహకులను త్వరలోనే పట్టుకుంటాము. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నాము. ఐబొమ్మ నిర్వాహకులను సైతం పట్టుకుంటాం' అని చెప్పారు. ఐబొమ్మకు చెందిన నలుగురిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

# సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

**శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి**

**ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి**

**హైదరాబాద్, నినాదం:**

ఆసియా కప్`2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం.

నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.



# కాంగ్రెస్ వైఫల్యాలే బిఆర్‌ఎస్ విజయానికి సోపానాలు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన ప్రచారాస్త్రాలుగా ఎంచుకొని, ప్రజలకు గత పది ఏళ్లలో బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో పార్టీ అధినేత కేసీఆర్ సారథ్యంలో జరిగిన మేలు, అందిన సంక్షేమ ఫలాలను, ప్రయోజనాలను వివరించి, బిఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు అహర్నిషలు పాటుపడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను, అన్ని వర్గాల వారిని ఇబ్బందుల గురి చేస్తున్న తీరును గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తో పాటుతులం బంగారం ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీని నిలబెట్టుకోలేదని, నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయల భృతి ఇస్తానని ప్రకటించి, అసలు ఆ విషయాన్ని వదిలేసారన్నారు. కేసీఆర్ కిట్టును బంద్ పెట్టిందని, రైతుబంధు ఇవ్వడం లేదని, రుణమాఫీ కూడా అందక రైతులు పడుతున్న ఇబ్బందులను, ప్రతి రైతు కుటుంబాన్ని కలుసుకొని కార్యకర్తలు, నాయకులు తెలియజేయాలని కోరారు. యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులను కూడా ప్రధానంగా గ్రామాల్లో కీలక అంశంగా తీసుకొని రైతులను చైతన్యవంతులు చేసి బిఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి పాటుపడాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అలుపెరగని పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ... ప్రజల్లో గత పదిఏళ్ల బిఆర్‌ఎస్ పాలనలో సీఎం కేసీఆర్, కేటీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, ప్రస్తుత పాలకులతో పోల్చి చూపిస్తూ ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థులను కార్యకర్తలు నాయకులు సైనికుల్లా కష్టపడి గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని, ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికార పార్టీ బెదిరింపులకు లొంగ వద్దనీ, అలాంటి అవసరం లేదని, బిఆర్‌ఎస్ పార్టీ క్యాడర్ కు ఎల్లప్పుడూ మీ వనమా అండగా ఉంటాడని, ఏ కష్టం వచ్చినా నిలబడతాననీ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్‌ఎస్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, కొత్తగూడెం నియోజకవర్గ ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్ బత్తుల వీరయ్య, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దాము, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, రూరల్ అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, బిఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షులు సంకుబాపన అనుదీప్,మాజీ ఎంపిపిలు బాదావత్ శాంతి, భూక్యా సోనా, మడివి సరస్వతి, బిఆర్‌ఎస్ నాయకులు మల్లెల రవిచంద్ర, కనగాల బాలకృష్ణ, డిష్ నాయుడు, సుజాతనగర్ మండల బిఆర్‌ఎస్ కార్యదర్శి సత్యనారాయణ (సంపూ),పాల్వంచ టౌన్ బిఆర్‌ఎస్వీ అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్, పాల్వంచ పట్టణ బిఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, ఇంటర్నేషనల్ టైక్వాండో ప్లేయర్ కరాటే సింధు తపస్వి, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్, నవతన్, వీరరాజు, కొత్వాల సత్యనారాయణ, ముత్యాల ప్రవీణ్, తెలంగాణ సురేష్, చందు నాయక్, బత్తుల నాగరాజు, ఆర్కే, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వేణు, ప్రసాద్, తెలంగాణ గిరి, కుంపటి శివ, ముత్యాల రమణమూర్తి, దూడల కిరణ్, కరాటే శ్రీను, పెయింటర్ రాజేష్,ఆర్ వి రమణ,ఏనుగుల శ్రీను, తంబళ్ల నాగసత్యం, ఆర్‌ఎంపి డాక్టర్ శ్రీను,బండ్ల పవన్, రుద్రంపూర్ బాచి,పెనగడప హమీద్, సర్పంచ్ మోతీ, శ్రీను, కొల్ల మోహన్, భూక్య వీరన్న, నారకట్ల రాజశేఖర్, బేతంపూడి కాజా, సుజాత నగర్ ఇర్ఫాన్, మార్గం గురవయ్య,వెంకట్ నారాయణ, వీరారెడ్డి,హబీబ్, రామా టాకీస్ అహ్మద్,శ్రీను, పోగాకు వెంకటేశ్వర్లు,గరీబ్ పేట వెంకటేశ్వర్లు, గరీబ్ పేట లక్ష్మీనారాయణ, నాగారం చందు, నాగారం లక్ష్మీనారాయణ, రంగాపురం శ్రీను, అచ్చా నరేందర్, మాజీ సర్పంచ్ రామదాసు, కోట లక్ష్మణ్, ఆయా గ్రామాల నుంచి తరలివచ్చిన అనేకమంది బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, వనమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్సులు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్సుల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

# చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**చెన్నై, నినాదం:**

చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న కట్టడం కూలి 9 మంది కూలీలు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదం ఎలా జరిగిందంటే.. మంగళవారం ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఆర్చ్ నిర్మాణం జరుగుతోంది. ఈ సమయంలో ఊహించని విషాదం చోటుచేసుకుంది.ఆర్చ్ ఒక్కసారిగా కుప్పకూలింది. 30 అడుగుల పైనుంచి కిందపడిరది. శిథిలాల కింద పడి 9 మంది కార్మికులు చనిపోయారు. ఓ కార్మికుడు అత్యంత తీవ్రంగా గాయపడగా.. పది మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాయపడ్డ వారిని స్టేన్లీ గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. దీనిపై ది అవడీ పోలీస్ కమిషనరేట్ స్పందిస్తూ.. 'ఆర్చ్ ఎందుకు కూలిందో సరైన కారణంగా ఇంకా తెలియరాలేదు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది.

# అక్టోబర్ 8 నుంచి వారం రోజుల బంద్

మొదటిపేజీ తరువాయి

అలియాస్ వీర్సేన్‌లతోపాటు చంద్రహన్స్‌డా అలియాస్ అమిత్ అలియాస్ ఉప్తాన్‌హతమార్చారని, నీలేష్ అలియాస్ అరుణ్ గాయపడగా పట్టుకుని కాల్చి చంపారని, జైకాంత్, గురుచరణ్ బాస్మతిని పట్టుకుని నిర్బంధించా రని పాలకుల రాజ్యాంగ విరుద్ధ చర్యలకు నిరసనగా అక్టోబర్ 8 నుండి 14 వరకు అక్టోబర్ 15న వారం ప్రతిఘటనకు ప్రజలకు పిలుపునిచ్చినట్లు మావోయిస్ట్ తూర్పు ప్రాంతీయ బ్యూరో సిగ్నల్ ప్రతినిధి విలేఖరులకు విడుదల చేసిన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకరోజు షట్‌డౌన్‌ను విజయవంతం చేయాలని కోరారు. సెప్టెంబర్ 15న, హజారీబాగ్ జిల్లాలోని గోర్హార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంటిటిరి అటవీ ప్రాంతంలో కుట్రపూరిత ఎన్‌కౌంటర్‌లో, సెంట్రల్ కమిటీ, తూర్పు ప్రాంతీయ బ్యూరో సభ్యుడు సహదేవ్ సోరెన్ అలియాస్ అనుజ్, బీహార్–జార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడు రఘునాథ్ హెంబ్రామ్ అలియాస్ చంచల్, జోనల్ కమిటీ సభ్యుడు రామ్‌ఖేలవన్ గజు అలియాస్ వీర్సన్‌లను జార్ఖండ్ పోలీసులు కోబ్రా దారుణంగా హత్య చేశారని, సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 1:10 గంటలకు, రాంచీలోని రేడియో బ్రాడ్‌కాస్టింగ్ సెంటర్ నుండి వచ్చిన ప్రాంతీయ వార్తా ప్రసారం, ఉదయం రేలా అడవిలో (మావోయిస్ట్)తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో జోనల్ కమాండర్ అమిత్ హన్స్‌డా అలియాస్ అప్టన్ ఎన్‌కౌంటర్‌లో చంపబడ్డాడని,అతని సహచరుడు ఆగస్టు 30న పని కోసం కొల్హాన్‌కు వెళ్ళి సర్దాకు తిరిగి వస్తుండగా, వారు సెప్టెంబర్ 4న ఉదయం 6 గంటల ప్రాంతంలో మనోహర్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పత్తర్ బాసా గ్రామానికి సమీపంలో ఉన్న కమర్‌బేడ వాంగ్రామ్ గుండా వెళుతుండగా అప్పటికే రోడ్డు వెంట పొంచి ఉన్న పోలీసులు కాల్పులు జరపడంతో, వారు రోడ్డును వదిలి వ్యతిరేక దిశలో పరిగెత్తారన్నారు. కామ్రేడ్ అప్టన్ కొద్ది దూరం పరిగెత్తి మళ్ళీ ఎడమవైపు తిరిగిన అతనిపై పోలీస్ కాల్పులు జరిపారన్నారు. అప్టన్ కాల్పుల్లో గాయపడిని పోలీసులు అతన్ని పట్టుకున్నారు. మరో వ్యక్తి తప్పించుకోగలిగాడని, సెప్టెంబర్ 4న ఉదయం 6 గంటలకు కామ్రేడ్ అప్టన్‌ను అరెస్టు చేశారని, మూడు రోజుల పాటు విచారణ సమయంలో హింస అతని పరిస్థితి దిగజారి ప్రాణాలకు ఆశ లేదని భావించిన తలారి కుమారులు సెప్టెంబర్ 7న కాల్చి చంపారని, రేలా అడవిలో మావోయిస్ట్ లతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో జోనల్ కమాండర్ అమిత్ హన్స్‌డా అలియాస్ అప్టన్ చంపబడ్డాడనే తప్పుడు కథనాన్ని కల్పించారని, తలారి కుమారులు సాధారణ దుస్తులలో నిరాయుధుడిగా ఉన్న అప్టన్‌ను పిరికితనంతో, క్రూరంగా చంపడం ద్వారా తమ ధైర్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. సాధారణ దుస్తులలో నిరాయుధుడిగా ఉన్న అప్టన్ హత్య పోలీసుల అనాగరిక, పిరికితనం, క్రూరమైన స్వభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఆగస్టు 13 న రుగ్గి గుటు ఎన్‌కౌంటర్ సమయం లో, నీలేష్ అలియాస్ అరుణ్ గాయపడినప్పుడు పట్టుబడ్డాడగా హింసించి కాల్చి చంపారన్నారు. తూర్పు ప్రాంతీయ బ్యూరో, ఈ అమరవీరులకు ఎర్ర సెల్యూట్‌లు అందిస్తూనివాళి అర్పిస్తుందన్నారు. వారి కలలు నెరవేర్చుతామన్నారు.

అందువల్ల, తూర్పు ప్రాంతీయ బ్యూరో తన నియంత్రణలో ఉన్న అన్ని పార్టీ కమిటీలు, మొత్తం పార్టీ శ్రేణులు, సైనిక నిర్మాణాలు, ప్రజా సంస్థలు మరియు మద్దతు ఇచ్చే విప్లవాత్మక ప్రజలను బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలోని క్రూరమైన ఫాసిస్ట్ పోలీసు అణచివేత రాజ్య ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పిలుపునిచ్చిన ఒకరోజు బంద్‌ను, ప్రతిఘటన వారాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువ సైనికులు, శ్రామిక మహిళలు, ప్రగతిశీల ప్రజా సంఘాలు, న్యాయవాదులు, వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, చిన్న దుకాణదారులు, సామాజిక కార్యకర్తలు, మానవ హక్కుల కార్యకర్తలు, చిన్న బూర్జువాలు, జాతీయ పెట్టుబడిదారులు, సీనియర్ జ్ఞానోదయ పౌరులు ఫాసిస్ట్ అంచు దాడి రాజ్య ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉండాలని, ఫాసిస్ట్ వ్యతిరేక ఐక్య ఫ్రంట్‌ను ఏర్పాటు చేయాలని, నిరసన ప్రతిఘటనలో తమ స్వరాలను పెంచాలని ఫాసిస్ట్ దాడి, రాజ్య ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తూర్పు ప్రాంతీయ బ్యూరో పిలుపునిచ్చిన ప్రతిఘటన ఒక రోజు బంద్ వారాన్ని విజయవంతం చేయడంలో సహాయ, సహకారాన్ని అందించాలని మావోయిస్టు తూర్పు ప్రాంతీయ బ్యూరో సిగ్నల్ ప్రతినిధి కోరారు. అయితే పాల, ప్రెస్ వ్యాన్, రోగిని తీసుకెళ్లే అంబులెన్స్‌లకు మినహాయింపు ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# డిజిపిగా జితేందర్ పదవీవిరమణ

**హైదరాబాద్, నినాదం:**

సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ.. 'వీడ్కోలు అత్యంత ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసారు. మార్చింగ్, బ్యాండ్ ప్రదర్శనలు, గుర్రాల బృందం ప్రదర్శన అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు అకాడమీ డైరెక్టర్, సీనియర్ అధికారులు ఎంతో సహకరించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లలో తన అనుభవం అద్భుతమైనది అని తెలిపారు. పంజాబ్ నుండి ఆంధ్రప్రదేశ్‌కి కేటాయింపుపై, ఇక్కడి సీనియర్ అధికారుల మద్దతు, మార్గదర్శకత్వం నాకు గొప్ప స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు తెలంగాణ పోలీస్ మేము మా ఇల్లుగా భావిస్తున్నాం అని జితేంద్ర పేర్కొన్నారు. తమ పదవీకాలంలో సాధించిన విజయాలను చెబుతూ.. గత 15 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా ఉన్నాయి.. నేరాలు అదుపులో ఉన్నాయి. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, అంతర్రాష్ట్ర ముఠాలు, బెట్టింగ్ రాకెట్లు ఇలా అన్ని కంట్రోల్ చేశామన్నారు. తన కుటుంబానికి, సీనియర్ అధికారులు, స్నేహితులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ జితేంద్ర చివరగా.. తెలంగాణ పోలీస్ అభివృద్ధి కొనసాగాలి. నిరంతర శిక్షణ, సాంకేతికత, మానవ సామర్థ్యాల వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించాలని అన్నారు.డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పని చేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు. సైబర్ క్రైమ్ నార్కోటిక్స్ కఠిన చర్యలు చేపట్టామని డిజిపి జితేందర్ తెలిపారు. పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని అన్నారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో అనేక నేరాలు ఛేదించామని, కొన్ని సమస్యలను మానవతాకోణంలో పరిష్కరించామని చెప్పారు.

బాధితులకు అండగా ఉండేందుకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ సిద్ధం అని కొత్త డిజిపి శివధర్ రెడ్డికి వివిధ విభాగాల్లో చాలా అనుభవం ఉందని తెలియజేశారు. తనకు సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 33 ఏళ్ల పాటు పోలీసు సర్వీసులో ఉన్నానని, నేషనల్ పోలీస్ అకాడమీలో తనను ఎపి కేడర్ కు కేటాయించారని అన్నారు. ఇక్కడి అధికారులు తనకు ఎంతో సహకరించారని, డిజిపిగా ఉన్న 15 నెలల్లో శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చానని చెప్పారు. రాష్ట్రంలో నేరాల రేటు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామని, రాష్ట్ర పోలీసులకు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని కొనియాడారు. కామారెడ్డి, నిజామాబాద్ వరదల్లో అనేక మంది ప్రాణాలను కాపాడామని, నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నేరాల కట్టడికి నిరంతర కృషి చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ మాఫియాపైనా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, నేరాల ఛేదనలో టెక్నాలజీ చాలా కీలకంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 లక్షల సిసి కెమెరాలతో నిఘా ఉందని, సంచలనం సృష్టించిన పలు కేసులను 48 గంటల్లోనే ఛేదించామని స్పష్టం చేశారు. మరణించిన తల్లిని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు

### కలెక్టర్ నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 30 (నినాదం):** స్థానిక ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. స్థానిక ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని తెలిపారు. నోటిఫికేషన్ అక్టోబర్ 9 న వస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ - 1 కు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 13 చివరి తేదీ, అప్పీళ్ల పరిష్కారకు అక్టోబర్ 14 చివరి తేదీ, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 15, పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 15 న ప్రచురించడం జరుగుతుందని, అక్టోబర్ 23 న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ - 2 కు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 16వ తేదీన నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 17 చివరి తేదీ, అప్పీళ్ల పరిష్కారకు అక్టోబర్ 18 చివరి తేదీ, అక్టోబర్ 23 న మొదటి పోలింగ్ జరుగుతుందని, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 19, పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 19న ప్రచురించడం జరుగుతుందని, అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ ఫేజ్ - I ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 20 న నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 21 చివరి తేదీ, అప్పీళ్ల పరిష్కారకు అక్టోబర్ 22 చివరి తేదీ, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 23 పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 23న ప్రచురించడం జరుగుతుందని, అక్టోబర్ 31న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ ఫేజ్ ఫేజ్ - 2కు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 24వ తేదీన నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 25 చివరి తేదీ, అప్పీళ్ల పరిష్కారకు అక్టోబర్ 26 చివరి తేదీ, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 27, పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 27న ప్రచురించడం జరుగుతుందని, నవంబర్ 4న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలలో తమ సహకారం అందించిన విధంగానే ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించాలని పాత్రికేయులను కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు బాగు చేయండి మహా ప్రభో



**అల్వాల్, సెప్టెంబర్ 30 (నినాదం):** అల్వాల్ సర్కిల్ రోడ్లుపట్టించుకోని అధికారులు రోజురోజుకీ నరకంగా మారుతున్న హై టెన్షన్ రోడ్డు ఇందిరాగాంధీ స్టాచ్యూ, విబిఆర్ గార్డెన్ ద్వారా సిటిజన్ కాలనీ, అల్వాల్ హిల్స్, పంచశీల హై టెన్షన్ రోడ్ లో ప్రయాణం దినదినం నరకంగా మారింది ఈ మార్గాన్ని ప్రయాణించే వారికి వెన్నునొప్పి, స్పాండీ లైట్స్ లాంటి అనారోగ్య గురవుతున్నారు దీనిపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతానికి విచ్చేసి ఇక్కడ ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని కాలనీ వాసులుకోరుకుంటున్నారు. అల్వాల్ హిల్స్ మెయిన్ రోడ్ రోడ్ నెంబర్ 5, 13, 14,15, వాటిలో కనీస రోడ్ల సౌకర్యాలు మరియు డ్రైనేజ సమస్యలతో బాధపడుతున్నారు దీనిపై కూడా గతంలో ఈమెయిల్ ద్వారా ట్విట్టర్ ద్వారా కమిషనర్ కు పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు వెంటనే దృష్టి సాధించి ప్రాంతానికి విచ్చేసి ఇక్కడ సమస్యలు వీక్షించి చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకుడు కే శ్రీనివాస్ వర్మ కోరారు. చర్యలు చేపట్టని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతానని ఆయన అన్నారు.

## రుణాలు సకాలంలో చెల్లించాలి



**వికారాబాద్, సెప్టెంబర్ 30 (నినాదం):** రైతులు పొందిన రుణాలను సకాలంలో చెల్లింది అదనపు వడ్డీ భారీ భారాన్ని తగ్గించుకోవాలని సహకార సంఘం చైర్మన్ పోలీస్ రాంరెడ్డి అన్నారు. మంగళ వారం జిల్లా పరిధిలోని నవాబుపేట సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఈవో మోహన్ రెడ్డి నివేదిక అంశాలను సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వాణిజ్య బ్యాంకులకు ధీటుగా సహకారం సంఘం ఖాతాదారులకు సేవలు అందిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో మిగతా బ్యాంకుల పట్ల స్పందిస్తున్న తీరును ఇక్కడ కూడ అమలు చేయాలని సంఘం అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో కొందరు రైతులు రుణమాఫీ పై చేర్చించారు. రైతులకు చాల మందికి పూర్తి రుణమాఫీ జరగలేదని తెలిపారు. ఈ విషయం లో అన్యాయం జరిగిందని వాపోయారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు మల్లారెడ్డి, మల్లేశం, జ్యోతి, విట్టల్ రెడ్డి, దయాకర్ రెడ్డి,మర్రి విట్టల్ రెడ్డి, కిష్టయ్య, లక్ష్మణ్, ప్రభు, జనార్ధన్, సిబ్బంది మోహన్ రెడ్డి, శాకీర్, వెంకటయ్య, రాములు, శ్రీకాంత్, కిష్టయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### దేవి శరన్నవరాత్రోత్సవాల పూజలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి లో దుర్గామాత ఆలయంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాలలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పార్టీ శ్రేణులతో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గామాత మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, లక్ష్మారెడ్డి , సంజీవ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, భగత్ సింగ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల శ్రీనాథ్ రావు, డివిజన్ అధ్యక్షులు పండరి రావు, 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ నాగరాజు, వరద రాజు , అశోక్, శివకుమారి, మంజు, ఉమా, యువజన అధ్యక్షులు బాలు, శేఖర్, లక్ష్మణ్, రాజశేఖర్ కమిటీ,బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బండ నర్సింహా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణు కుమార్, కుమార్ యాదవ్, సాధు యాదవ్, శ్రవణ్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానివి మాటలు కోటలు దాటుతాయి పని గడప దాటదు

### మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**వికారాబాద్, సెప్టెంబర్ 30(నినాదం ):** కాంగ్రెస్ ప్రభుత్వానివి మాటలు కోటలు దాటుతాయని పని గడప దాటదని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిధిలోని నవాబుపేటలో బిఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్న కోతలు తప్ప అభివృద్ధి సూన్యమని ఎద్దేవా చేశారు. వందరోజుల్లో ఎన్నికల హామీలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నదని అన్నారు. గ్యారంటీ కార్డులు పంచుతూ చెప్పిన గారడి మాటలు నేడు ఆచరణకు నోచుకోలేదని అన్నారు. రైతులు అతివృష్టికి గురై పంటలు నష్టపోయారాని వారిని పట్టించుకున్న నాథు తుడు లేరని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భారీ వర్షాలతో వడగళ్ళ వానలు కురిసి జిల్లా పరిధిలోని మోమిన్ పేట, మర్పల్లి మండలాల్లో రైతులు పంటలు నష్టపోయిన ఆందోళన చెందుతున్న తరుణంలో నాటి సీఎం కేసిఆర్ ఢిల్లీలో ఉన్న మమ్ములను అత్యవసరంగ రప్పించి రైతులను కలసి ఓదార్చాలని సూచించిన ఘనత రైతు పక్షపాతీ కేసీఆర్దని ఆమె గుర్తు చేశారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి అండగా నిలిచారని అన్నారు. నేడు అధిక వర్షాలతో అన్నధాతలకు కష్టమొస్తే ప్రభుత్వం స్పందించక పోవడం విడ్డూరమని అన్నారు. ఆడపిల్లలు చదువుకోవాలని వారికి బాల్యంలోనే వివాహాలు చేకూడదని కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని అమలు చేసిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదని అన్నారు.నేటి ప్రభుత్వం అదనంగా తులం బంగారం ఇవ్వనున్నట్లు ప్రకటించి ఆడబిడ్డలను మోసం చేశారని అన్నారు. అదే విధంగా మహిళలకు 25 వందల రూపాయలు ఆర్ధిక సహాయాన్ని అందించి అండగా ఉంటామని నమ్మించి నేడు వారిని మోసం చేశారని చెప్పారు. నాడు కడుపులోని బిడ్డ, బిడ్డను మోస్తున్న తల్లీ ఇద్దరు భాగుండాలని ఆలోచించి న్యూట్రిషన్ అందించి సమాజానికి ఆరోగ్యాకరమైన శిశువులను అంధించిన ప్రజాపాలకులు కే సి ఆర్ అని అన్నారు. అంతే కాకుండా మహిళలకు దక్కాల్సిన 50శాతం రిజర్వేషన్లను అమలు చేయలేదని మహిళలను కోటీశ్వరులను చేస్తామని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలను చేతలకు పొంతన లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తి మెజారిటీ సీట్లు సాధించి కే సి ఆర్ కు కానుకగా ఇవ్వాలని అందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని ప్రక్కన పెట్టి కుట్రపూరిత రాజకీయం చేస్తోందని అన్నారు. కే సి ఆర్ ఆనవాళ్ళు లేకుండా చేస్తామని పనికి మాలిన చర్యలతో కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ చేతకాని తనాన్ని కప్పి పుచ్చుకుంటోందని అన్నారు. గతంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ రోడ్ల దుస్థితి పై కామెంట్ చేసిన విషయం మరిచి పోయారని నేడు అధికారంలో ఉండి చేసిందేమిటని ప్రశ్నించారు. సీఎం, స్పీకర్ ఇద్దరు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని జిల్లాకు వారు చేసింది సూన్యమని చెప్పారు. మహిళలకు బతుకమ్మ చీరలు కూడ సక్రమంగా ఇవ్వలేని దుస్థితి ఉందని బతుకమ్మ చీరలను ఇందిరమ్మ చీరలుగా మార్చారని చివరకు బతుకమ్మ ను ఇందిరమ్మ మార్చిన ఆశ్చర్యం లేదని అన్నారు. ప్రజాభివృద్ధి పట్టదని పనికి మాలిన రాజకీయం చేస్తూ రాష్ట్రాన్ని అబాసుపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా మండలం మీదుగా నిర్మాణం చేయతల పెట్టిన ట్రిపుల్ ఆర్ లో భూములు పోతున్న రైతులు మాజీ మంత్రిని కలిసి భూములు తీసుకోకుండా చూడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు, అదే విధంగా పలువురు ఆయా పార్టీల నుండి బి ఆర్ ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాష్ట్ర నాయకుడు జి నాగేందర్ గౌడ్, జడ్పి మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, బిసి కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద పటేల్,బి ఆర్ ఎస్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి,గౌరవ అధ్యక్షుడు భరత్ రెడ్డి, నాయకులు సయ్యద్ గౌస్, మహేశ్వర్ రెడ్డి,విజయ్ కుమార్, శాంతకుమార్, పురుషోత్తం, మాణిక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బందయ్య గౌడ్, సుధాకర్ రెడ్డి, గోపాల్, సుభాన్ రెడ్డి, ముకుంద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ, రాజు, ఫిర్దోస్, గౌస్, అనిల్, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### మౌలిక సదుపాయాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం



**అల్వాల్, సెప్టెంబర్ 30( నినాదం):** మల్కాజ్గిరి నియోజకవర్గం మౌలిక సదుపాయాలు అభివృద్ధిపై జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది.మచ్చ బొల్లారం డివిజన్లోని శివ నగర్, గణేష్ నగర్ ల మధ్య గల రాతి శిలలు తొలగించి డ్రైనేజీ పైప్ వెయ్యాలని సూచించారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి పైపులైన్ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌకూర్ గృహకల్పలో మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి ఆలోకేషన్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.మచ్చ బొల్లారం ప్రాంతంలోని ఏడు కాలనీలకు ట్రంక్ మెయిన్ ఏర్పాటు పనులను ప్రారంభం చేయాలని సూచించారు. పంచశీల కాలనీలో త్రాగునీటి సరఫరా పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు.బోర్ వెల్స్కు సంబంధించిన మీటర్ల అనుసంధానం కోసం జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారుల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్లాలని , కాన్ నెంబర్ ల మార్పులు చేయాలని సూచించారు. మల్కాజ్గిరి అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను మంజూరు చేసేందుకు తాను ముమ్మరంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అధికారులకు హామీ ఇచ్చారు.ఈ సమీక్ష సమావేశంలో జలమండలి జనరల్ మేనేజర్ సునీల్, డీజీఎం లు సాంబయ్య, బి ఆర్ ఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

### అక్షయ విద్యా ఫౌండేషన్ మెరిట్ స్కూల్స్ స్కాలర్షిప్స్ అందజేత



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం):** ఎల్లమ్మ బండ పరిధిలో అక్షయ విద్యా ఫౌండేషన్ మెరిట్స్ స్కూల్ స్కాలర్షిప్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు సాయి నేత, రచ్చ చక్రధర్,ఎం ఆర్ ఎస్ రాజు, నరేష్ గౌడ్ జ్ఞానేశ్వర్, వీరాచారి, మంజునాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయం

### మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**వికారాబాద్, సెప్టెంబర్ 30(నినాదం):** స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సొంతం చేసుకుని సత్తా చాటుదామని అధికారం తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయేనని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ శ్రేణులు 'బాకీ కార్డు' ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలకు తెలిపాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లోయువతను మమేకం చేస్తూ కమిటీలు, తాండూరు పట్టణ నాయకులకు ఇంచార్జీ బాధ్యతలు నిర్వహించాలని చెప్పారు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అమీన్పూర్లో సద్దుల బతుకమ్మ సంబరాలు





### మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పుర ప్రముఖులు

**పటాన్ చెరు. సెప్టెంబర్. 30(నినాదం):** సద్దుల బతుకమ్మ సంబరాలు అమిన్ పూర్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో అమీన్పూర్ పెద్ద చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలతో పాటు మహిళల బతుకమ్మ పాటలు కార్యక్రమానికి వన్నెతెచ్చాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతి ఏటా అమీన్పూర్ ప్రాంతంలో అందరినీ ఆహ్వానిస్తూ బతుకమ్మ కార్యక్రమం నిర్వహి స్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డిని అభినందించారు. అనంతరం పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆశీస్సులు.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో గత ఐదు సంవత్సరాల పాటు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో అమీన్పూర్ ను అభివృద్ధి బాటలో తీసుకొని వెళ్తామని తెలిపారు. అక్టోబర్ రెండో తేదీ విజయదశమి సందర్భంగా అమీన్పూర్ పెద్ద చెరువు కట్ట పైన రావణ దహనం కార్యక్రమం తో పాటు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాలను దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హాజరైన మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

### దేవి శరన్నవరాత్రోత్సవాలలో పాల్గొన్న భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ (ఫాక్స్ సాగర్ కట్ట),వెంకటేశ్వర నగర్, గుడెన్మెట్ (ఐ.డి.పి.ఎల్) లలో శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలలో ఏర్పాటుచేసిన అమ్మవారిని బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవి శరన్నవరాత్రి మండపాల నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్న అన్నప్రసాదాలు అందజేశారు.

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ను కలిసిన ఎచ్ఎంటి ఎచ్బిఎస్ డైరెక్టర్స్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద ఎచ్ఎంటి హౌసింగ్ బిల్డింగ్ డైరెక్టర్స్ గా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎచ్ఎంటి యూనియన్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కారించి పుష్పగుచం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్ బి ఎస్ జనరల్ సెక్రెటరీ పండరి, వైస్ ప్రెసిడెంట్ టి వి సత్యనారాయణ, తులసీదాస్, శ్రీశైలం, కామేశ్వర స్వామి, వెంకన్న, మరియు హెచ్ఎంటి యూనియన్ లీడర్స్ అసోసియేషన్ జిఎస్ శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం, కేశవ్, లక్ష్మణ్ జి, శ్రీహరి, శ్రీనివాస్ నాయక్, నరసింహ చారి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

#### లక్కీడ్రాలో గెలుపొందిన మహిళలకు చెక్కు అందజేత



**అల్వాల్, సెప్టెంబర్ 30 (నినాదం):** సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల ఘనంగా నిర్వహించారు. డాక్టర్ నర్ల సురేష్ మచ్చ బొల్లారం డివిజన్ లో 29న సెలెక్ట్ టాకీస్ కూడలి వద్ద సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో బతుకమ్మతో విచ్చేసిన మహిళా మణులకు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్ ప్రోత్సాహ బహుమతులను అందజేశారు . ఈ సంబరాలలో బతుకమ్మ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలో గెలుపొందిన మహిళకులక్కీ డ్రా లో గెలుపొందిన విజయలక్ష్మి కి 5551 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ తెలంగాణలో పుట్టిన బతుకమ్మ పండుగ ఆడపడుచులకు అమితంగా ఆనందాన్నిస్తుందని ఎక్కడైతే స్త్రీలు సంతోషంగా ఆధ్యాత్మిక వేడుకలను జరుపుకుంటారో అక్కడి ప్రాంతవాసులకు అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని గత పది సంవత్సరముల నుండి బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నందికంటి శ్రీధర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అల్వాల్ సీఐ ఎస్సై నరసింహ గౌడ్ వివిధ పార్టీల నాయకులు సురేష్ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

### దేవి నవరాత్రి పూజలో పాల్గొన్న కాట సుధారాణి శ్రీనివాస్ గౌడ్



**జిన్నారం, (నినాదం):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేవి అవతారాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, భక్తులతో పాటు కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి శ్రీనివాస్ గౌడ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

### రోడ్డుపై గుంతలు పూడ్చిన కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్



**చేవెళ్ల, సెప్టెంబర్ 30(నినాదం):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రం ఇంద్రారెడ్డి నగర్ కాలనీ ప్రధాన రహదారి గత కొన్ని సంవత్సరాలుగా వర్షపు నీరు నిండి గుంతల మయమై అస్తవ్యస్తంగా మారింది. షాద్నగర్ రోడ్డు నుంచి ఇంద్రారెడ్డి నగర్ కాలనీలోని సాయిబాబా గుడికి వెళ్లే దారి మోకాలు లోతు నీరు నీలవడంతో ఈ రోడ్డు గుండా లారీలు మినహాయించి కార్లు వెళ్లే పరిస్థితి లేదు. సాయిబాబా భక్తులు విలేజ్ రోడ్డు గుండ దర్శనంకు వెళుతున్నారు. సమస్య గమనించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ సొంత ఖర్చుతో మొరం వేయించి రోడ్డును చదును చేశారు. బీజాపూర్ హైవే పక్కనున్న భవాని మాత వే బ్రిడ్జ్ గుండా ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి వెళ్లే రోడ్డు గుంతల మయమైదని త్వరలో ఈ రోడ్డుకు మొరం వేసి చదును చేయిస్తానని ప్రకటనలో పేర్కొన్నారు. సమస్య పరిష్కరించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయుధ పూజ, బతుకమ్మ సంబరాలు





**వికారాబాద్, సెప్టెంబర్ 30(నినాదం):** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం వాహన పూజలో జిల్లా ఎస్పి కె ,నారాయణ రెడ్డి, (ఐ పీ ఎస్ ) పూజలు చేశారు. దేశవ్యాప్తంగా ప్రజలు తమ వృత్తికి సంబంధించిన పరికరాలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయుధ పూజను నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఈ పూజలు సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపుతాయని, విధి నిర్వహణలో మరింత అంకితభావంతో పని చేయడానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పి .బి రాములు నాయక్, .ఏఆర్ డిఎస్పి యు వీరేశ్ ,ఆర్ఐ డేవిడ్ విజయ్ కుమార్ , సిఐలు శ్రీనివాస్ రెడ్డి, సరోజ, భీమ్ కుమార్, ఆర్ఐ అంజద్ పాషా ఎంటీవో శ్రీశైలం, ఆర్ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను సన్మానించిన టీఎన్జీవో సంఘ ప్రతినిధులు



కరీంనగర్, సెప్టెంబర్ 30 (నినాదం) : తెలంగాణ ఎన్జీవో సంఘము జిల్లా అధ్యక్షులు, ఎంప్లా యిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం, ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపి. ని శాలువా, పుష్పగుచ్ఛం, మెమెంటో, స్వీట్లు అందజేసి సాంప్రదాయబద్ధంగా సన్మానించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల విశిష్టతను వివ రించి, ప్రతి సంవత్సరం టీఎన్జీవోల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఉద్యోగులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని తెలియజేశారు. దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, దేశమంతా దేవుళ్ల దగ్గర పూలు పెడతారు, కానీ మన తెలంగాణలో పూలనే బతుకమ్మగా కొలుస్తాం. కుంటలు, వాగులు నిండిపడి పశుపక్షాదులు ఆనందంగా ఉండగా, రైతులు కష్టపడి పండించిన పంటలు పచ్చగా పెరిగి అందరికీ సుఖసంతోషాలు నింపాలని బతుకమ్మ పండుగ సందేశం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఏ.వి. రాజేశ్వరరావు, 4వ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కోటా రామస్వామి, శంకర్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



### అసిస్టెంట్ రిజిష్ట్రార్ రాజేంద్రప్రసాద్

వేములవాడ, సెప్టెంబర్ 30 (నినాదం) : ధాన్యం కొనుగోళ్ల సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ముందుగానే గుర్తించి ఆ ప్రాంతాలలో భూమిని చదును చేసి సిద్ధంగా ఉంచుకోవాలని సొసైటీ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈవో లక్ష్మణ్, గ్రామాల రైతులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాంలీలా కార్యక్రమాన్ని రాజకీయం చేస్తే ఊరుకోం

### కోమిటీ రెడ్డి నరేందర్ రెడ్డి సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు



కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం) : జిల్లా కేంద్రంలోని రాంనగర్ లోగల మార్క్ ఫెడ్ మైదా నంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 15 ఏళ్లుగా దసరా రోజున నిర్వహించే రాంలీలా కారక్రమం నిర్వహించడంలో మార్క్ ఫెడ్ అధికారులకు కనీసం సమాచారం ఇవ్వలేదని గేట్ కు తాళం వేయడం ఖడించిన, సూడా చైర్మన్ కోమిటీ రెడ్డి నరేందర్ రెడ్డి రాంలీలా మైదానాన్ని సందర్శించి మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ని బాద్యులను చేయడమేంటి అన్నారు. ప్రభుత్వ స్థలం లో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ప్రోటోకాల్ కచ్చితంగా పాటించాల అన్నారు. ఈ కార్యక్రమం మున్సిపల్ నిధులు వెచ్చించి ఏర్పాట్లు చేసింది మేము కదా, అనవసరంగా రాదాంతం చెసి బిఆర్ఎస్ పార్టీ లబ్ధి పొందాలని చుస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఏదేమైనా అందరం కలిసి కట్టుగా ప్రోటోకాల్ పాటించి కార్యక్రమం విజయవంతం చేయాలని, బిఆర్ఎస్ నాయకులు రాదాంతం మాని సహకరించగలరని కోరారు.

# రోడ్డుపై నడవాలంటే భయమేస్తోంది

### ప్రమాదం జరిగితే బాధ్యులెవరు ?

### ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు





వేములవాడ, సెప్టెంబర్ 30 (నినాదం) : నిత్యం తమ ఇండ్ల ముందు నుండి వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ల వల్ల రోడ్డుపై నడవాలంటే భయమేస్తోందని ఆరోపిస్తూ ఇసుక ట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో చోటుచేసు కుంది. మల్లారం గ్రామ మూలవాగు నుండి ఇసుక ను తరలించకుండా మంగళవారం గ్రామస్తులు, మహిళలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక ట్రాక్టర్ లు తమ ఇంటి ముందు నుండి వెళ్లడం వల్ల రోడ్డు కుంగిపోవడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి నుండి పిల్లలు, వృద్దులు బయటకు వచ్చినప్పుడు అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఇసుక ట్రాక్టర్లు తమ ఇంటి ముందు నుండి వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా కర్రలను పెట్టినప్పటికీ వాటిని తొలగిస్తున్నారని ఆరోపిం చారు. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ వెంకట్రాజం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలు అక్కడికి చేరుకుని పర్మిషన్ ఉన్న ట్రాక్టర్లకు ఇసుకను ఇచ్చి అక్కడి నుండి పంపించి వేశారు.

# ఘనంగా మహా చండీయాగం



జమ్మికుంట సెప్టెంబర్ 30 (నినాదం) : జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రతిష్టింపజేసిన దుర్గాదేవి శరన్న వరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దుర్గామాత అవతారంలో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దుర్గామాత అమ్మవారికి ప్రీతికరమైన మహా చండీయాగాన్ని అర్చకులు సముద్రాల కిషోరాచార్యులు, హర్షవర్ధనాచార్యుల వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రోపేతంగా వందలాది మంది భక్తులు వీక్షిస్తుండగా ఘనంగా నిర్వహించారు. కాలనీకి చెందిన బల్మూరి మాధవరావు ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయగా భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు కిషోరాచార్యులు మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లయితే కోరిన కోరికలు తీర్చడమే కాకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటారని పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డ్ లో ప్రతిష్టింపజేసిన దుర్గామాతను కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి దంపతులతో పాటు పట్టణంలోని ప్రముఖ వ్యాపారులు బల్మూరి మాధవరావు విద్యావేత్తలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# అపర భగీరథుడు కేంద్ర మంత్రి బండి సంజయ్

### మాచనపల్లిలో బోరు వేయించిన ఎంపీ

### కృతజ్ఞతలు తెలిపిన యాదవ సంఘం నాయకులు



జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం) : జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో సుమారు రెండు లక్షల రూపాయల విలువచేసే బోరు వేయించి దానికి మోటర్ కూడా అందిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్. గ్రామంలోని యాదవ కులస్తులు గతంలో బండి సంజయ్ దృష్టికి తమ యాదవ సంఘం భవన నిర్మాణం చేసుకోవడానికి నీటి వసతి లేదని తక్షణమే బోరు మంజూరు చేయగలరని విజ్ఞప్తి చేయగా స్పందించిన సంజయ్ మంగళవారం గ్రామంలో బోరు వేయించారు. మంగళవారం గ్రామస్తులు తాము భవిష్యత్తులో నిర్మించుకోబోయే యాదవ కమ్యూనిటీ హాల్ వద్ద బోర్ వేయించుకున్నారు. ఈ సందర్భంగా యాదవ కుల సంఘ నాయకులు మాట్లాడుతూ, బోరు మోటర్ కావాలని కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ ను అడగగానే స్పందించి మంగళవారం బోరు వేయించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తిరుపతి ఉప సర్పంచ్ దొంతరవేన రమేష్ యాదవ్ తో పాటు యాదవ కులస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలి

### కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించండి

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను చిత్త చిత్తగా ఓడించాలని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు కరీంనగర్ నియోజ కవర్గంలో పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేయలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు అండగా ఉంటుందని ఇందుకు నిదర్శనమే నాలుగువేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అని పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి, శ్రావణపల్లి, బహదూర్ ఖాన్ పేట గ్రామాల్లో వెలిచాల రాజేందర్ రావ్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి రాజేందర్రావు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎంపిటిసిలుగా ఎంపీపీలుగా జెడ్పిటిసిలుగా గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా అహర్నిశలు పాటుపడాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎక్కడా కూడా నిర్లక్ష్యంగా ఉండవద్దని పకడ్బందీగా పార్టీ అభ్యర్థుల విజయానికి కష్టపడి కృషి చేయాలని సూచించారు. గెలుస్తామనే ధీమాతో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎన్నికలు పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలను ఎక్కడ ఉల్లంఘించవద్దని నిబంధనల ప్రకారం మెలగాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ గీత ఎట్టి పరిస్థితుల్లో దాటావద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలనీ, ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని ప్రజలను చైతన్య పరచాలని పేర్కొన్నారు. అదేవిధంగా కరీంనగర్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసరా కానుకగా 4 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని కరీంనగర్ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పై నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం కల్పించాలని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లను అందించిందని స్పష్టంగా తెలియజేయాలని కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రావు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి వారు ప్రత్యేక చొరవ చూపుతారని పేర్కొన్నారు. నాయకులు అంతా కలిసికట్టుగా కాంగ్రెస్ విజయానికి సహకరించాలని రాజేందర్రావు సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

### జమ్మికుంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి

### యువశక్తి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం) : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిదవ రోజు చండీ హెూమం నిర్వహించారు. యువశక్తి యూత్ ఆధ్వర్యంలో మహా అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జమ్మికుంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న - కోటి వారిచే అన్న ప్రసాద వితరణ చేశారు. అమ్మవారి విగ్రహ దాత చిలక విజయలక్ష్మి-చంద్రశేఖర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దర్శిని స్వప్న కోటి మాట్లాడుతూ, యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను యువత భక్తిశ్రద్ధలతో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు బొద్దుల అరుణ రవీందర్ ఎలగందుల శ్రీహరి స్వరూప పిట్టల శ్వేతా రమేష్ దేశిని రాధా సదానందం తోపాటు భవాని భక్త మండలి సభ్యులు మర్రి మల్లికార్జున్ ఉడతా వెంకటేష్ అఖిల్ ఖలీల్ సునీల్ యువశక్తి యూత్ సభ్యులు మారుతి రెడ్డి వినోద్ భక్తులు పాల్గొనడం జరిగింది..

### బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని ఆవిష్కరించిన

# కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం) : కరీంనగర్ వాస్తవ్య రాలు అనంతోజు పద్మ శ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లా డుతూ, తెలంగాణ జానపదుల హృదయ స్పందనను పాటల రూపంలో రచించి 'బతుకమ్మ పాటల పల్లకి' పుస్తకాన్ని వెలువరించిన కవయిత్రి అనంతోజు పద్మశ్రీ అభినంద నీయురాలన్నారు.. తెలంగాణ ప్రాంతీయ సంస్కృతిని పద్మశ్రీ అద్భుతంగా అక్షరబద్ధం చేశారని, తెలంగాణ సంప్రదాయాలకు పట్టం కట్టే ఇటువంటి మరిన్ని రచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి కుటుంబ సభ్యులు జూపాక మల్లేశం, శాలిని, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో సహకార సంఘం

### రైతుల సహకారంతోనే అభివృద్ధి

### పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్







జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం) : జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి బాటలో ఉందనీ , దానికి కారణం సంఘ సభ్యులు అని పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ పేర్కొన్నారు. మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 84వ సాధారణ సర్వసభ సమావేశము సంపత్ అధ్యక్షతన సీడ్ ప్లాంట్ ఆఫీస్ లో ఉదయము 11 గంటలకు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించిన వారికి ప్రభుత్వం నుండి 3% వడ్డీ రాయితీ వర్తించునని చెప్ఇపారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోగలరనీ కోరారు. భవిష్యత్తులో కూడా సంఘం సభ్యులు వారి సహాయ సహకారాలు అందిస్తూ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేయాలని మీకు అండగా మేము ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్య క్షులు మామిడి తిరుపతి రెడ్డి, తిరుపతిరావు, పోల్సాని లింగ రావు, గుజ్జు రాజశేఖర్ రావు, రమాదేవి, పోతుల సమ్మయ్య, కుమార్, రాధిక, ఎజ్జ తిరుపతి, పింగిలి శ్రీలత, మర్రిపల్లి రాజయ్య సంఘ సభ్యులు, సిబ్బంది, సీఈవో వి రవీందర్ సమావేశంలో పాల్గొన్నారు.

### మహాగౌరి అలంకారంలో

# దర్శనమిచ్చిన అమ్మవారు



వేములవాడ, సెప్టెంబర్ 30 (నినాదం) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవాల యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మ వారు మహాగౌరి అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. గత తొమ్మిది రోజులుగా ఆలయంలో కొలువైన అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమి స్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి, ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించగా భక్తులు అమ్మవారిని దర్శించుకు న్నారు.

# శ్రీ సత్య సాయి దివ్యాంగుల పాఠశాలను సందర్శించిన తహసిల్దార్





జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం) : జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్య సాయి వికలాంగుల పాఠశాలను మంగళవారం తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ సందర్శించారు. సత్య సాయి వికలాంగుల పాఠశాలలో ఉన్న వసతులపై పాఠశాల ఇంచార్జ్ సూత్రం బుచ్చిరాములు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలతో మాట్లాడుతూ వారితో గడిపారు. అనంతరం సత్యసాయి పాఠశాల ఆవరణలో ఉన్న బుద్ధుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే ఆశ్రమంలోని విద్యార్థులు ఉండే హాస్టల్ గదులను పరిశీలించారు. అనంతరం తాహసిల్దార్ మాట్లాడుతూ, వికలాంగులకు సేవ చేయడం అంటే భగవంతుడికి సేవ చేసినట్లే అని ఇంత మంది పిల్లలకు సేవ చేస్తున్న సూత్రం బుచ్చి రాములు సేవలు అభినందనీయమని దాతలు ఆశ్రమాన్ని నిర్వహించడానికి అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని వారు కొనియాడారు. భవిష్యత్తులో ఆశ్రమ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం

### బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు నా బాధ్యత

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం) : హుజురాబాద్ నియోజకవర్గం లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచే ప్రతిపాదనను బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముందుకు తెచ్చారని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ విషయంలో తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి పోటువాడికి హక్కు లేదని ఇచ్చిన ఆర్ గ్యారంటీల అమల్లో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హాయంలోనే రైతుల సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ వచ్చాక నడిరోడ్డుపై నిలబెట్టారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని ఏ పార్టీ అయామ్ లో అభివృద్ధి జరిగిందో వారికి బాగా తెలుసు అని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన నివేషణ తరాలను కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగించే పనులు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. రాబోయే ఎన్నికలకు టిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని మా పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థికి తాను పూర్తిస్థాయి అండగా ఉంటానని వారి గెలుపు లక్ష్యంగా పనిచేస్తానని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. అక్టోబర్ 4న వీణవంక హుజురాబాద్ మండల నాయకులతో సమావేశం నిర్వహిస్తానని అలాగే అక్టోబర్ 5న ఇల్లంతకుంట జమ్మికుంట మండల నాయకులతోని సమావేశం నిర్వహించడం జరుగుతుందని అక్టోబర్ 6న కమలాపూర్ మండల నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కనుమల్ల విజయ గణపతి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్ జమ్మికుంట హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్లు గందె రాధిక శ్రీనివాస్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు వీణవంక మాజీ ఎంపీపీ ముసుపట్ల రేణుక తిరుపతిరెడ్డి తోపాటు పలువురు నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతి లేని బ్యానర్లు, ఫ్లెక్సీలు కట్టడం నిషేధం

### నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం) : నగరంలో శుభ్రత, అందం, ట్రాఫిక్ సౌకర్యాలను కాపాడటానికి జంక్షన్ లు, చౌరస్తాలు, పబ్లిక్ ప్రదేశాలలో అనధికారంగా బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు కట్టడం కఠినంగా నిషేధం. ఇప్పటికే పలుమార్లు చేసినప్పటికీ, కొన్ని వ్యాపార సంస్థలు మరియు వ్యక్తులు అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు కడుతున్నారు. మంగళవారం రోజు ప్రత్యేక తనిఖీలలో, అనధికారికంగా జంక్షన్ లలో, చౌరస్తాలలో బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించడం జరిగింది, అవి కట్టిన కొన్ని వ్యాపార సంస్థలకు రూ.15,000 జరిమానా విధించబడింది. నగరపాలక సంస్థ ప్రజలకు తెలియజేయునది, ఇకపై కూడా ఇలాంటి చర్యలు జరిగితే: భారీ జరిమానాలు విధించబడతాయి. చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అందువల్ల, వ్యాపార సంస్థలు, సంఘాలు, వ్యక్తులు అనధికారికంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు కట్టరాదు. అనధికార ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్ల పై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించిన నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్



కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం) : రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సీపీ అధ్యక్షతన పోలీసు అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల వుతుందని, నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుందని వివరించారు. ఎలక్షన్ సెల్ ఏర్పాటు: వెంటనే కమీషనరేట్ కేంద్రంలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అనుభవజ్ఞులైన అధికారులను, సిబ్బందిని కేటాయించామని తెలిపారు.

**అంతర్ జిల్లా చెక్ పోస్టులు:**
అతి త్వరలో 6 అంతర్ జిల్లా చెక్ పోస్టు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, ఈ చెక్ పోస్టుల వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బైండ్ ఓవర్: గత ఎన్నికల సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల నేరస్థులను, రౌడీ షీటర్లను ఆయా రెవెన్యూ అధికారుల ముందు బైండ్ ఓవర్ చేయాలని సూచించారు.

**నగదు పరిమితి:** సరైన ఆధారాలు లేకుండా 50,000 కంటే ఎక్కువ నగదును వెంట తీసుకువెళ్లరాదని, ఈ నిబంధన ఉల్లంఘిస్తే అట్టి మొత్తాన్ని సీజ్ చేయాలని సీపీ ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సీపీ సూచించారు. ఎన్నికల హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని, అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు కేటాయించే పోలీసు అధికారులకు అవసరమైతే శిక్షణ కూడా అందిస్తామని చెప్పారు.

**దసరా, దుర్గా దేవి నిమజ్జనం బందోబస్తు:**
రానున్న దసరా పండుగ సందర్భంగా కమీషనరేట్ వ్యాప్తంగా రామ్ లీలా మైదానాలు మరియు దేవి నిమజ్జనం కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున, రాజకీయ అల్లర్లు జరగకుండా నివారించడానికి అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.

### రేణుక ఎల్లమ్మ ఆలయంలో

# గుడి గంటలు మాయం

### 30వేల విలువ చేసే ఇత్తడి గంటలు చోరీ



జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం) : ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామం లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు దేశిని మహేష్ తెలిపారు. మంగళవారం ఉదయం గీతా కార్మికులు ఎల్లమ్మ ఆలయం కు పూజ కోసం వెళ్లగా ఆలయంలో ఉన్న 30వేల విలువ చేసే రెండు ఇత్తడి గంటలు కనిపించడం లేదని అన్నారు. గౌడ సంఘ సభ్యులతో కలిసి ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతం లో కూడా మూడు సార్లు రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో చోరీ జరిగిందని చోరీ చేసిన వారికి కనుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ వీరయ్య, నాగపూరి సంపత్, పరకాల విజయ్, నెరేళ్ళ వెంకట రాజ్యం, మోటాపోతుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి

**-జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ ప్టంబర్ 30( నినాదం ):** స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండాకు ప్రజలు మద్దతు నిలవాలని సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజలకు అందుబాటు ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం నిర్వహించే ఎర్రజెండాకు ఎన్నికల్లో ప్రజలు మద్దతు నిలిచి అత్యధిక స్థానాలకు గెలిపించాలని కోరారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన రిజర్వేషన్ కేటాయింపు లో అవకతవతలు జరిగాయని, వాటిని సవరించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. రైతులు పడుతున్న కష్టాలను వెంటనే తీర్చాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, వినోద్ నాయక్,శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, రేమిడాల పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, బావాండ్ల పాండు, అయూబ్, తిరుపతి రామ్మూర్తి, జటంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడలోనే

## టైప్ నైపుణ్యత పరీక్షలు నిర్వహించాలి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 30 (నినాదం):** మిర్యాలగూడ లోనే టైప్ పుణ్యత పరీక్షా కేంద్రాన్ని నిర్వహించాలి మట్టి మనిషి వేనపల్లి పాండురంగారావు అన్నారు. మంగళవారం మండలలోని ఆలగడప మన ఇల్లులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ప్పుడు లోక్ సభ నియోజకవర్గం ఉండేది.మిర్యాలగూడ జిల్లా కావాల్సి వుండే అది కూడా కాకుండా పోయింది.కొన్ని ప్రభుత శాఖ ల ముఖ్య కార్యాలయ విభాగాలు కూడా పోయినవి చివరికి ఇప్పుడు 50 ఏండ్ల నుంచి మిర్యాలగూడ లో పేద పిల్లలు పాల్గొనే టైప్ పరీక్ష కేంద్రం కూడా వెళ్లి పోతుంది.. స్ఫూర్తి తో పని చేయాల్సిన ప్రభుత్వ ఉన్నత అధికారులు పక్తు రాజకీయ నాయకుల్లా లా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.ప్రజలు వాళ్ళ కష్ట సుఖాలు మంచి చెడ్డలు ఏవి పట్టి లేవు. కేవలం బావిలో కప్పల్ల ఏసీ గదుల్లో కూర్చొని ప్రజా కంటక ప్రజా వ్యతిరేక, నిర్ణయాలు తీసు కు%శీ%టున్నారు.వాటి పర్యవసానాలు ఆలోచించడం లేదు పట్టించుకోవడం లేదు.మిర్యాలగూడ పట్టణం లో దాదాపు 10పది టైపు నేర్పే సంస్థలు వున్నాయి. ఒక సంవత్సర కాలం లో వెయ్యి మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీళ్లంతా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత సబ్బ%శీ%డ వర్గాల సకల బహుజనుల పిల్లలు . ఇంకా ఎక్కువమంది తగిన స్థోమత లేక పాల్గొన లేక పోతున్నారు.ప్రతి విద్యార్థి దాదాపు 15 కిలోల బరువు వున్న టైప్ యంత్రం తీసుకుని 50 కి. మీ. వెళ్ళాలి.వాళ్లకు ఎంత ఖర్చు ఎంత ఇబ్బంది ఎంత వత్తిడి.ఇవన్నీ పట్టించుకోకుండా మిర్యాలగూడ అధికారులు ప్రజా ప్రతినిధులు పేద విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని మిర్యాలగూడా లోనే పరీక్షలు నిర్వహించాలి.%జష% కెమెరాలు, పోలీస్ లను ఏర్పాటు చేసుకొని పరీక్షలు నిర్వహించాలి. ఆయన వెంట నవీన్. శరవన్ తదితరులు ఉన్నారు

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 30 (నినాదం) :** అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు .మంగళవారం జిల్లా కేంద్రంలోని శరబమ్మ హోటల్ వద్ద కే ఎం వై సి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, టిఆర్ఎస్ పట్టణ నాయకుడు బొమ్మిడి అశోక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎవరు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బండి కమల్ ,జీవన్, భరణి, హిమసాగర్, మనోజ్, సంతోష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 30 (నినాదం) :** గ్రామపంచాయతీ ,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో ఆమె సమావేశమయ్యారు.ఎన్నికల నిర్వహణ విధులకు నియమించబడిన ఉద్యోగుల పూర్తి డేటాను తక్షణమే సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డిఈఓ భిక్షపతిని ఆదేశించారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వ వద్దని ఆమె ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు,శాఖల ద్వారా నిర్వహించే ఇతర పనులను సైతం ఎలాంటి జాప్యం లేకుండా నిర్వహించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా నోడల్ అధికారుల వారిగా వారు చేయవలసిన విధులపై సన్నద్ధతను, కార్యచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు వారి విధులకు సంబంధించి చెక్ లిస్ట్ ను రూపొందించుకోవాలని ,ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించి అన్ని కేటగిరీలలో పూర్తి వివరాలతో డేటాను వెంటనే సమర్పించాలని, 20 శాతం ఉద్యోగులు రిజర్వులో ఉండేలా చూడాలని, పోలింగ్ పర్సనల్ కు సంబంధించిన అంశాలన్నీ ముందే చూసుకోవాలని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓలు అందరికీ శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల సామాగ్రి ని సామాగ్రి నోడల్ అధికారి ముందే తనిఖీ చేసుకోవాలని ,నామినేషన్లకు సంబంధించిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల కల్పన ,కౌంటింగ్ ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది నియామకం వంటి వాటిపై సంబంధిత నోడల్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జెడ్ పి సి ఈ ఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ

### -కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం) :** తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సెర్ప్, మెప్మా, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తోపాటు జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల హాజరయ్యారు. తీరొక్క పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మ ప్రతిమలకు కలెక్టర్, ఎస్పీ పూజలు చేశారు. బతుకమ్మ చుట్టూ మహిళలు, చిన్నారులు బొడ్డెమ్మలు వేసి ఆడిన ఆటలు ఎంతో ఆకర్షించాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ సైతం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరిని ఉత్సాహపరిచారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన వనపర్తి జిల్లాలో బతుకమ్మ సంబరాలు వాడ వాడల ఘనంగా జరుగుచున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా ఉత్తమ బతుకమ్మ వేడుకలు ప్రదర్శించిన వారికి బహుమతులను జిల్లా కలెక్టర్, ఎస్పీ బహూకరించారు. మొదటి బహుమతి మెప్మా మహిళా సమాఖ్యకు దక్కగా, రెండో బహుమతి పురపాలక శాఖ, మూడో బహుమతి వ్యవసాయ శాఖ, నాలుగో బహుమతి కలెక్టరేట్ కు దక్కింది.బతుకమ్మ వేడుకల్లో వివిధ జిల్లా శాఖల అధికారులు, మహిళలు, చిన్నారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## రామ్ తడాఖా యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్యాపేట సెప్టెంబర్ 30 నినాదం):** జిల్లా కేంద్రంలోని గాయత్రి పూజ స్టోర్ వద్ద మంగళవారం రామ్ తడాఖా యూత్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరవ వార్షికోత్సవంలో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మహిళలు యువకులు మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించడం హర్షనీయమని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రాపర్తి సందీప్, మనీష్ నాగరాజు, వివేక్, బోస్, గోపి, సంతోష్, అన్నమయ్య, మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## అవినీతికి కేరాఫ్ బిఆర్ఎస్ పార్టీ

### బిఆర్ఎస్ పాలన మొత్తం అవినీతిమయం

### కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 30(నినాదం):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సమితి అవినీతికి కేరాఫ్ గా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి బాకీ ప్రభుత్వమని చెబుతున్న అసలు విషయం ఏమిటో కల్వకుంట్ల కవితని అడిగితే తెలుస్తదని విమర్శించారు . కాలేశ్వరం ప్రాజెక్టుతో ఎంతమంది లాభపడ్డరో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. అసలు ప్రభుత్వం అప్పులు చేయడానికి గల కారణం ఏమిటో వారికి తెలుసని ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 90% ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదని నెరవేరుస్తున్న హామీలను చూసి ఓర్వలేక బురద జల్లుతున్నారని విమర్శించారు. జగదీశ్ రెడ్డి మంత్రి కాకముందు ఎలా ఉన్నాడు మంత్రి అయిన తర్వాత ఎంత సంపాదించాడో అందరికీ తెలుసని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నూటికి నూరు శాతం విజయం సాధిస్తుందని ఎన్నికల ముందు ఎన్ని స్టంట్ లు వేసిన ప్రజలకు ప్రజా ప్రభుత్వం గురించి తెలుసని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, తండు శ్రీను, వల్దాస్ దేవేందర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దుష్ట సంహారం శిష్టరక్షణ దుర్గాష్టమి ప్రత్యేకత

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం)** దుష్ట సంహారం, శిష్ట రక్షణ దుర్గాష్టమి ప్రత్యేకత అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాన్ గల్ రోడ్డు నెహ్రూ కమ్యూనిటీ హాల్ లో సింహ సేనా ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గావతరములో ఉన్న దుర్గామాతను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.సింహసేనా ఆధ్వర్యంలో గత 13ఏండ్లుగా దుర్గా మాత నవరా త్రులు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. పండుగలు ప్రజలలో భక్తిప్రభత్తులు, ఐకమత్యం పెంపొందిస్తాయని, ఈ విజయ దశమి ప్రజల్లో సుఖ సంతోషాలు, అష్ట ఐశ్వ ర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. నిరంజన్ రెడ్డి వెంట బిఆర్ఎస్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్స్ నందిమల్ల శారద, కంచ రవి, నాయకులు చిట్యాల రాము, చంద్ర శేఖర్, అంజి యాదవ్, కానాయపల్లి చంద్రమ్మ, లక్ష్మన్న, సత్యం, సింహ సేనా యువత కె.రవి, శ్రీధర్, కార్తీక్, శ్రీకర్, శేఖర్ తదితరులు ఉన్నారు

# దుర్గామాతను పూజించడం భావితరాలకు స్ఫూర్తిదాయకం

### మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 30(నినాదం)** దుర్గామాతను పూజించడం, సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు, పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో శరన్న వరాత్రుల సందర్భంగా పెబ్బేరు మండలంలోని షాగాపూర్ గ్రామంలో, పెబ్బేర్ పట్టణంలోని భవాని సేన, కర్రే స్వామి ల ఆహ్వానం మేరకు దుర్గామాతను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. చౌడేశ్వరి టెంపుల్‌లోని అమ్మవారిని అలాగే కన్యకపరమేశ్వరి టెంపుల్ మండపాలలో వెలిసిన సరస్వతి అవతారంలో ఉన్న దుర్గామాతలను ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెబ్బేరు మండలం, పెబ్బేరు పట్టణం నాయకులు సాదరంగా ఆహ్వానించి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో, కఠిన దీక్షలతో లోకకళ్యాణం కోసం మహిళలు, భక్తులు దుర్గామాతను పూజించడం సంతోషకరమన్నారు. అనంతరం వనపర్తి పట్టణంలోని శ్రీ రామా టాకీస్ దగ్గర శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారిని నిరంజన్ రెడ్డి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బండారి కృష్ణ, నదిమల్ల అశోక్, మంద రాము, మున్సిపల్ మాజీ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, మన్యం, బాల్ చంద్రా రెడ్డి, మధు, ఎల్లారెడ్డి, వీరస్వామి, మొగులయ్య, విశ్వరూపం, హరి శంకర్ నాయుడు, మజీద్, రాజశేఖర్, సాయి రెడ్డి, సాదేవుడు, నక్కల రవీందర్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్యామల మన్యం, జక్కుల, రవి, శాంతన్న, బీచ్పల్లి సిద్ధు, మూర్తి, సాయి ఉన్నారు.

### ఆరోగ్యంతో పాటు

# కుటుంబానికి సమయం కేటాయించాలి

### అడిషనల్ ఎస్పీ నరేష్‌కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పదవీ విరమణ తర్వాత ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, కుటుంబానికి సమయాన్ని కేటాయించాలని అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు కర్తవ్య నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన ఏఎస్ఐలు బి. రవీందర్ రెడ్డి, జి. రాజేశం లను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యం లో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ పాల్గొని రిటైర్డ్ అధికారులను అభినందించి జ్ఞాపికలు అందజేస్తూ వారి సేవలను కొనియాడారు. పోలీసు సేవలు అత్యంత కఠినమైనవని, కుటుంబ సౌకర్యాల కంటే సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం మీ ప్రత్యేకత అన్నారు. ఎన్నో ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను విజయవంతంగా నిర్వర్తించారని, పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం సమయాన్ని కేటాయించడం ద్వారా మరింత సంతృప్తి పొందవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ రత్నం, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నేత శ్రీనివాస్ రెడ్డిని

## పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం)** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం సాకల్ పల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, శేషిరెడ్డి, ఆనంద్ రెడ్డి, మునీష్, సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### అమ్మవారి ఆశీస్సులతో అందరం బాగుండాలి

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం)** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో బాగుండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు. మంగళవారం వనపర్తి మండలం రాజపేట, ఏదుల, చెన్నారం, గోపాల్ పేట, పొల్కేపహాడ్, బుద్ధారం గ్రామాల్లో శరన్నవ రాత్రుల్లో భాగంగా ప్రతిష్టించిన దుర్గ మాత మండపాలను ఎమ్మెల్యే మేఘారెడ్డి దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.గ్రామస్తుల కోరిక మేరకు ఏదుల గ్రామంలోని పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డి, కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, ఏదుల గ్రామ కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, నాయకులు కొంకి వెంకటేష్, యాపర్ల రాంరెడ్డి, మధుసూదన్ గౌడ్, సురేష్ గౌడ్, సురేందర్, జానకి రాములు, రమేష్, శివన్న, అబ్దుల్లా, అచ్యుత రామారావు, శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### ఎంపీటీసీ,జడ్పీటీసీ, గ్రామపంచాయతీ


## ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ



**మిర్యాలగూడ సెప్టెంబర్ 30 ( నినాదం ) :** స్థానిక తనని బలోపేతం చేసే గ్రామపంచాయతీ జెడ్పిటిసి/ఎంపీటీసీ లకు అక్టోబర్ 9 వ తారీకు నుండి నిర్వహించబోయే ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం స్థానిక ఎస్వీ గార్డెన్స్ మిర్యాలగూడ నందు నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ తహసిల్దార్ సురేష్ లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన ఏర్పాటు చేసుకొని ఎన్నికలను ప్రశాంతంగా ఎటువంటి అల్లర్లు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే శిక్షణ ఇప్పిస్తున్నామని దీనిని అధికారులు సద్వినియోగం చేసుకొని ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని బ్యాలెట్ బాక్స్ లను ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చామని, ఎన్నికలకు సంబంధించిన ఫామ్ -25 (బ్యాలెట్ పేపర్ అమౌంట్ ) పి ఓ డైరీ , పిఓ డిక్లరేషన్ లను పూరించడం, వాటి ద్వారా ఓటరు ఓటు హక్కునువినియోగించుకునేటట్లు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో త డిఎల్పిఓ రాఘవరావు, ఎంఈఓ బాలు జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి మండల పరిషత్ సూపరింటెంట్ కరుణాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

### గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన

## కార్యదర్శిగా సైదా నాయక్



**మిర్యాలగూడ సెప్టెంబర్ 30 (నినాదం) :** రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం సర్వసభ్య సమావేశం హైదరాబాదులో జరి గింది. ఈ సమావేశంలో పలు సమస్యల పరిష్కా రానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. తెలంగా ణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి గెజిటెడ్ హెడ్మాస్టర్లు నూతన కార్యవ ర్గాన్ని అందరి ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నారు. మిర్యాల గూడ నియోజకవర్గ పరిధి లోని దామరచర్ల మండలం దిలావర్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజి టెడ్ హెడ్మాస్టర్ సైదా నా యక్‌ను రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్‌ల సంఘం ప్రధా న కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులుగా విక్ర మాదిత్య, రాష్ట్ర ఉపాధ్య క్షులుగా ధర్మా నాయక్, కోశాధికారిగా సైదులు ఎన్నికయ్యా రు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సైదా నాయక్‌ను పలువురు పూలమాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా శ్రవణ్ కుమార్, ప్రభాకర్, కృష్ణ కాంత్, సైదులు రెడ్డి, సాయి రెడ్డి, కిషోర్ లు ఉన్నారు.

# పోయిరావమ్మా.. పూల పండుగమ్మ



మాజీ కార్పొరేటర్

## రామగుండం నియోజకవర్గంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**గోదావరిఖని, సెప్టెంబరు 30 (నినాదం):** రామగుండం నియోజకవర్గం లో పల్లెలతో సహ సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతంలో మహిళలు నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను ఆడుకుని సోమవారం సగౌరవంగా సాగనం పారు. ఈ క్రమంలో బతుకమ్మని వివిధ రకాల పూలతో అందంగా పేర్చి మండపాల్లో నిలిపారు. బతుకమ్మ చుట్టూ మహిళలు పాడిన పాటలు, ఆడిన ఆటలు అక్కడివారం దరిలో ఎంతొ ఉత్సాహాన్ని నింపాయి. చిన్నారులు, యువ తులు సైతం వేడుకల్లో పాల్గొనగా, స్థానిక పెద్దలు, పలు సంఘాల ప్రతినిధులు సమన్వయం చేశారు. మహిళలు పరస్పరం తినుబండారాలు మార్చుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలదండలతో అలంకరించిన వేదిక అత్యంత అహ్లాదంగా మారింది. బతుకమ్మ పాటలతో గోదావరిఖని పట్టణం తో సహ పలు గ్రామాలలోమొత్తం సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. అలాగే రామగుండం పోలీస్ వారు ఎంతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి అన్ని బతుకమ్మ ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఇందులో రామగుండం కార్పొరేషన్ 48 వ డివిజన్లో, అలాగే మాతంగి కాలనీలో, అలాగే పొట్టియాల గ్రామంలో, బాపూజీ నగర్ లో, రామగుండం కమిషనరేట్ లో, పద్మావతి కాలనీలో, ఘనంగా నిర్వహించారు.



రామగుండం కమిషనరేట్



పద్మావతి కాలనీలో



అంతర్గాంలో బతుకమ్మ వేడుకల్లో ఆడి పాడిన మనాలి



మాజీ కార్పొరేటర్



సింగరేణి ఆర్ సి ఓ క్లబ్ బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే



మారుతీనగర్ ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్



రామగుండం కార్పొరేషన్ మాతంగి కాలనీ



పొట్యాల గ్రామంలో

## ఆ దేవి కృపతో రామగుండం మరింత అభివృద్ధి చెందాలి

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**గోదావరిఖని సెప్టెంబర్ 30 (నినాదం):** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పలు దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నరు. నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆర్ జి-1 ఏరియా వర్క్‌షాప్ ఆలయంలో నిర్వహించిన దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దుర్గాష్టమి సందర్భంగా నిర్వహించిన ఈ శ్రద్ధా పూర్వక కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల శాంతి, సమృద్ధి మరియు ప్రాంత అభివృద్ధి కోసం ఆ అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి, దుర్గామాత చిత్రం బహూకరించారు. అలాగే గంగానగర్ ఆర్ జి%-%1 సివిల్ ఆఫీస్ సమీపంలో ఉన్న దుర్గా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. అలాగే ఆర్ జి -1, గోదావరిఖని 11 ఇంక్లైన్ ఆలయంలో దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గామాతకు ప్రార్థనలు చేసి ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం ఆశీర్వాదాలు కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి-1 జీఎం లలిత్ కుమార్, ఏసీపీ రమేష్, డిప్యూటీ జీఎం శ్రీ జితేందర్ సింగ్, సింగరేణి అధికారులు, కార్మికులు మరియు స్థానిక భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రజల ఆశీర్వాదాలు, దేవి కృపతో రామగుండం మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఎన్నికలు పూర్తి అయ్యే వరకు మాడల్ కోడ్

-కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం):** పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు మాడల్ కోడ్ ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని, ఫేజ్-2 , ఫేజ్-3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని, ఫేజ్ -1 లో ఎన్నికలు జరగవని, అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సం బంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని, ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ, డి.పీ.ఓ.లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జె.డ్పి సీ.ఈ.ఓ. నరేందర్, డి.పి.ఓ.వీర బుచ్చయ్య, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం):** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి ముత్యాల రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం శిరసానగండ్ల గ్రామానికి చెందిన ఎం.రాజశేఖర్ 447.5 మార్కులు,683 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి గా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత మంగళవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా ఉపాధి కల్పనాధికారి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు,

## మరణంలో వీడని రక్త సంబంధం

-రెండు బైక్లు ఢీకొని..మామ అల్లుళ్ల మృతి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 30 (నినాదం):** సద్దుల బతుకమ్మ, దసరా పండుగ పూట సుల్తా నాబాద్ మున్సిపల్ కేంద్రంలో విషాదం చోటు చే సుకుంది. మంగళవారం సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామ శివారు లో తెల్లవారుజామున జరి గిన రోడ్డు ప్రమాదంలో మామ అల్లుళ్లు మృతి చెం దారు. సు ల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన స్థానిక ప్రభుత్వ ఆసు పత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేసే అవు ట్సోర్సింగ్ ఉద్యోగి ముత్యం రాకేష్ (29), ప్రైవేట్ స్కూల్ లో పనిచేసే పూదరి రోహిత్ అలియాస్ అభి (24), సుగ్లాంపల్లికి చెందిన పా పని ఆదర్శ్ (22) ముగ్గురు స్నేహితులు. వీరు సు ద్దాల గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా, మరో బైక్ పై వెళ్తున్న అల్లీపూర్ గ్రామానికి చెందిన గసిగంటి రఘు (21) ఎదురెదురుగాఢీకొన్నారు. నలుగురు తీవ్రంగా గాయ పడగా కరీంనగర్ లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించా రు. ఇందులో రాకేష్ ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించగా, రోహిత్ మార్గమధ్యంలో నే కన్ను మూశాడు. గాయ పడిన మరో ఇద్దరిలో రఘు హైదరాబాద్లో, పాపని ఆదర్శ్ కరీంనగర్ లో చికిత్స పొందు తున్నారు. కాగా, రాకేశ్ కు రోహిత్ మేనల్లుడు. ఘటన స్థలాన్ని సీఐ సుబ్బారెడ్డి, ఎ స్ఐ శ్రావణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ సందర్శించారు.

## ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

కలెక్టర్ కోయ శ్రీహర్ష

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నినాదం):** పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహ ణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయా లని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మంగళవారం డి.సి.పి, కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఎం.పి.టి.సి, జెడ్పి.టి.సి, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్ని కల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిం దని అన్నారు. రెండు విడతలలో స్థానిక సంస్థలను,3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగు తాయని అన్నారు. జిల్లాలో మొదటి విడతలో 7 మండలాలు,రెండవ విడుదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయా లని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రా లను గుర్తించి అక్కడ అదనపు భద్రత బల గాలు ఉండేలా చూడా లని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియ మావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకో వాల్సిన చర్యలను చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎం.సి.సి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాల లో, సోషల్ మీడియా ద్వారా ఉల్లం ఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్య లు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బం దికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పం చాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చూడా లని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మం డల కేంద్రాలలో నామి నేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ,గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల,విధుల పై అధికా రులకు ముందుగానే సమగ్ర అవ గాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధి కారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహ ణకు అవసర మైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండా లని అన్నారు. డి.సి.పి కరుణాకర్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూమ్, నామి నేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసర మైన మేర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. గోదావరిఖని లోని ప్రభుత్వ డి.గ్రీ,పీ.జి. కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళా శాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుం టామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు నిర్వహించి సీజ్ చేయడం జరు గుతుందని అన్నారు. ఈ సమావే శంలో ఎ.సి.పి రమేష్,కృష్ణ రెవె న్యూ డివిజన్ అధికారులు బి.గం గయ్య,సురేష్,జెడ్పీ సి.ఈ.ఓ నరేం దర్,డి.పి.ఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు,ఎన్నికల విభా గం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలి



**మంథని, సెప్టెంబర్ 30 (నినాదం):** మంథని పట్టణంలోని గోదావరితీరంలో మునిగిన పంట పొలాల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ. 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని బీ ఆర్ ఎస్ నాయకులు పిల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన రైతుల పంట పొలాలు నీట మునిగాయని వెంటనే వ్యవసాయ అధికారులు పర్యవేక్షించి పూర్తి నివేదిక ప్రభుత్వానికి అందించాలని ఆయన కోరారు. వరి పంట పొట్టకు వచ్చి ఉండడంతో మునిగిన పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. రైతులకు న్యాయం చేసే దిశగా రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వెంటనే స్పందించి ఎకరాకు రూ 25 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. దుద్దిల్ల శ్రీధర్ బాబు వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు రూ. 25 వేల రూపాయలు సహాయం అందించాలని పిల్లి సత్యనారాయణ కోరారు. వారి వెంట రైతులు కోరెడ్డి శ్రీను, రావుల గట్టయ్య, బాపు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం బలోపేతం చేయడమే లక్ష్యం

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 30 (నినాదం):** సహకార సంఘం బలోపేతం చేయడమే తన ల క్ష్యమని సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ స్ప ష్టం చేశారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రాథ మిక వ్యవసాయ సహకార సం ఘంలో 131వ. సాధారణ సర్వసభ సమావేశము అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, అసిస్టెంట్ రిజిస్టర్ ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మన సంఘం ఈరోజు అభివృద్ధి బాటలో ఉంది అంటే దానికి కారణం మన సంఘసభ్యులేనని, రైతులు తీసు కున్న అప్పు లను సకాలంలో చెల్లించిన వారికి ప్రభుత్వం నుండి 3% వడ్డీ రాయితీ వర్తించునని ఇట్టి అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోగల రని వారు అన్నారు. ఈ సమావేశంలో సీఈవో సంతోష్ తో పాటు కార్యవర్గ సభ్యులు పన్నాల రాములు, సురేష్ రెడ్డి, గోపయ్య, రాజయ్య, ఓ దెలు, కమలమ్మ, పోచమ్మ, పద్మ, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి అనుగ్రహంతో విజయాలు సాధించాలి

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 30 (నినాదం):** అమ్మవారి అనుగ్రహంతో అన్నిట విజయాలు సా ధిం చాలి అని డాక్టర్ జూపల్లి తిరుమలరావు స్ప ష్టం చేశారు. సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామంలో మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. డాక్టర్ జూ పల్లి తిరుమల్ రావు ఆహ్వానం మేరకు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సుల్తానాబాద్ గణేష్ నగర్ కాలనీవాసుల ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజల అనంతరం అన్న ప్రసాద వితరణ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడు తూ, దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సంతో షంగా ఉండాలని కోరారు. ప్రతికూల శక్తుల, ఆటం కాలు చెడు దృష్టి వంటి వాటి నుండి రక్షణ కల్పి స్తుందన్నారు.



అనంతరం డాక్టర్ తిరుమల్ రావు అన్నప్రసాద వితరణ దాతలను ఘనంగా సన్మా నించి వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అం దజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ రావు, పు రం హరి కిషన్, కోడూరి సతీష్ కుమార్, దీకొండ భూమేష్, గుర్రాల శంకరయ్య ,కోడూరి వెంకటేశం ,కట్ల సంపత్, నల్ల శ్రీనివాస్, పడాల శ్రీరాములు, పూసాల కృష్ణ చారి, తాటిపల్లి రాజు, జూలూరి అశోక్, రాయిల్ల లింగయ్య అనంతల యాదగిరి, రాయిల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నగునూరిని కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి



**గోదావరిఖని సెప్టెంబర్ 30 (నినాదం):** రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత- రాజు ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి, పార్టీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను నగునూరి దంపతులు శాలువా కప్పి ఆత్మీయంగా సన్మానించారు. నగునూరి నివాసంలో జరిగిన కార్యక్రమంలో హరీష్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం గురించి కాసేపు పార్టీ నేతలతో చర్చించారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. అయితే ఇటీవల రామగుండం కార్పొరేషన్ జరుగుతున్న అవినీతి వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చర్చించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తమవంతుగా పాలకులపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. పదవులు శాశ్వతం కాదని ఈ ప్రాంత అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, టీబీజీకెఎస్ కార్మిక నేతలు ఉన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

-వీహెచ్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు వ్యాలా హరీష్ రెడ్డి




**గోదావరిఖని సెప్టెంబర్ 30 (నినాదం):** గోదావరిఖని జయదుర్గ ఆలయంలో భవాని దీక్ష మాల ధారణ స్వాములకు మంగళ వారం విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులువ్యాల్ల శ్రావ్య హరీష్ రెడ్డి, దంపతులతో కలిసి అన్న ప్రసాదం( బిక్ష) వితరణ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గంలో దసరా, శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని చెడుపై విజయం సాధించిన సందర్భంగా దసరా ఉత్సవాలు జరుపుకుంటారని రామగుండం నియోజకవర్గంలో కూడా రాక్షస పాలన సంహారం జరిగి రాబోయే రోజుల్లో ఘనంగా విజయ గర్వంతో ఉత్సవాలు జరుపుకునేలా అమ్మలగన్న అమ్మ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు అందజేయాలని కోరారు. అమ్మవారి కంకణదీక్షా పరులు కొప్పుల ఈశ్వర్ అమ్మవారి సేవలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం లో జయ దుర్గ ఆలయాన్ని నిర్మించి ఎంతోమంది భక్తులకు పారిశ్రామిక ప్రాంతంలో భక్తి విరాజిల్లేలా కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఎంతో భక్తిశ్రద్ధలతో భవాని మాల ధారణ చేసి అమ్మవారి స్మరణలో పాల్గొంటున్న భవాని మాలాధీక్షాపరులకు అన్న ప్రసాదం వితరణ చేయడం అదృష్టంగా భావిస్తానని అన్నారు. జగన్మాత శ్రీ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు రామగుండం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ అంతర్గాం జడ్పీటీసీ అముల నారాయణ, మూల విజయ రెడ్డి, జాహిద్ పాషా, సిగిరి రాము, పోలాడి శ్రీనివాస్ రావు, నడిపెల్లి సాయి, వంశీకృష్ణ, పోయిల రవి, కొండా సురేష్, రవీంద్ర చారి, బొడిగె శ్రీనివాస్, యుగంధర్, మొలుగూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్

పదవి విరమణ పొందిన అధికారులను సన్మానించిన అడిషనల్ డిసిపి అడ్మిన్



**గోదావరిఖని సెప్టెంబర్ 30 (నినాదం):** పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాల యం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమ ణ పొందుతున్న నలుగురు పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. మంగళవారం పదవీ విరమణ పొందిన ఆర్ శ్రీహరి ఆర్ ఎస్ ఐ, బి భాస్కర్ ఏ ఎస్ ఐ, కె. రమేష్ ఏ ఆర్ ఎస్ఐ, సిహెచ్. లక్ష్మయ్య హెడ్ కానిస్టే బుళ్లు, కానిస్టేబుల్‌గా ఎంపికై అంచ లంచలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనా రోగ్య సమస్యలు లేకుండా సంఘ విద్రవశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రిమిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి విజయవంతంగా పదవి విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ మాట్లాడుతూ. గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహ శక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణ మైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞత లు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధు లను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వా రి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలి యజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటు లో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్ , ఐ టీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేషం, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సిసి హరీష్, రామ గుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, తెలంగాణ
01 అక్టోబర్ 2025
ninadam.in

# ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేయాలి

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు




**సిద్దిపేట(నినాదం):** సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. ఈ సందర్బంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ 75 వేల రూపాయలు రైతుబంధు బాకీ పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళకు బాకీ పడ్డ 44 వేల ఇచ్చి ఓట్లు అడగాలి అన్నారు. ఊరూరా బెల్టు షాపులు మైక్రోబ్రూవరీలు పెట్టి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు రేవంత్ రెడ్డి. అని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లలో 20,000 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ డబ్బు చెల్లించాడన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఒక రూపాయి చెల్లించని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. గ్యారంటీలకు టాటా చెప్పిండు లంక బిందెలకు వేట పట్టిండు రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాగి పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నామన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి. అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు. అన్నారుగోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలన్నారు.

# తప్పుల తడకగా.. బీసీ రిజర్వేషన్లు

### నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం

### మీడియా సమావేశంలో

### మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం):** కమలాపూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గ ముఖ్య బిజెపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్టేట్ ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించిందని తప్పులతడకగా బీసీ రిజర్వేషన్లు ఉన్నాయని ఆయన అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బిసి లకు 42 శాతం ప్రకటించి ఆ తీర్మానాన్ని సక్సెస్ చేయడంలో మా బీజేపీ కూడా పని చేసిందని తెలిపారు. ప్రభుత్వంలో ఒక ఎమ్మెల్యే,ఎంపీలు తప్ప క్రింద స్థాయిలో ఎక్కడ సమస్యల పరిష్కారం కొరకు మాట్లాడే ఒక ప్రతినిధి కనబడటం లేదని ఆరోపించారు. రెండు సంవత్సరాలుగా గ్రామాల్లో పాలన లేక దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఈటెల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ షెడ్యూల్ ప్రకటించిందో ఒక ప్రముఖ పత్రిక రాసిన కథనం ప్రకారం నల్గొండ జిల్లాల్లో బిసి లు లేకున్న రిజర్వేషన్ ప్రకటించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. అందులో భాగంగానే నల్గొండ జిల్లాలో తండాల్లో గిరిజనాలు తప్ప ఎవరు లేరు .కానీ అక్కడ బిసి లకు రిజర్వేషన్ ఇచ్చారు. అలాగే ఎస్టీలు లేని దగ్గర ఎస్టీ లకు రిజర్వేషన్ కల్పించారు. తప్పుల తడకగా బిసి రిజర్వేషన్ లు ప్రకటించి గందరగోళానికి గురి చేస్తున్నారు. ఈ కాంగ్రెస్ నేతలు అని అన్నారు. మా దగ్గర సీతంపేట్ గ్రామంలో ఓసి లకు కేటాయించారు. కానీ అక్కడ ఒకటి రెండు కుటుంబాలు తప్ప ఓసిలు ఉండరని పేర్కొన్నారు. ఒక హుజురాబాద్ నియోజకవర్గ లోనే దాదాపు 9 నుండి 10 గ్రామాలకు తప్పులు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాడ గౌతంరెడ్డి తోపాటు నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు





## వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం ప్రతినిధి, సెప్టెంబరు30(నినాదం):** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ బస్తి లోని తాటిపల్లి ఎంక్లేవ్లో గల తాటిపల్లి శంకరబాబు-రాజేశ్వరి స్వగృహంలో బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు ఆటపాటలతో, కోలాట నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణ పరిధిలోని ప్రముఖ వస్త్రాలయం వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషాలు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. బతుకమ్మ విజేతలు మొదటి విజేత ఎస్. లావణ్యకు రూ. 10 వేల విలువ గల చీర, 2వ బహుమతి బొల్లం నర్సమ్మకు రూ. 5వేల విలువ గల చీర, 3వ బహుమతి బొడ్ల జ్యోతికి రూ. 3 వేల విలువ గల చీర, కొల్లు నాగమణి, బోగా పద్మావతిలకు కన్సోలేషన్ ప్రైజెస్ ను అందచేశారు. ఈ పోటీలకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. లావణ్య, కోనేరు దివ్య, ఉమెన్స్ కాలేజ్ లెక్చరర్ కె. లావణ్య, డాక్టర్ వందనపు స్వప్నలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి రాజేశ్వరి, అయితా విజయలక్ష్మి, కంభంపాటి కౌస్తుభమణి, గునిపాటి గిరిజ, చారుగుండ్ల ఉమాసుందరి, పల్లపోతు కవితాలక్ష్మీ, చిత్తలూరి ఆదిలక్ష్మీ, మిట్టపల్లి కుమారి, బోగా పద్మావతి, బోగా మాధవి, పసుమర్తి వాసవి, అత్తులూరి పార్వతి, తెరాల శ్రీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రియపురి కాలనీలో వైభవంగా బతుకమ్మ సంబరాలు




**కీసర, సెప్టెంబర్ 30, (నినాదం):** కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రియపురి కాలనీలో అత్యంత వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా శ్రియపురి కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీలోని సభ్యులందరూ కలిసి శ్రియపురి కాలనీకి సంబంధించిన పార్కు స్థలం నందు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సంబరాలకు కాలనీలోనీ మహిళలు, సభ్యులందరూ కలిసి ఏకతాటిపై నిలబడి తమ పార్కు స్థలం నందు బతుకమ్మ సంబరాలను కనులవిందుగా సంతోషంతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ యాదవ్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ మన్మధ రెడ్డి, జనరల్ సెక్రెటరీ దశరథ్, జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, ట్రెజరర్ జయంత్, కమిటీ సభ్యులు నరసింహ నాయక్, శ్రీనివాస్ నాయక్, సాయి కృష్ణ, సురేష్ , మనోహర్ నాయక్, కృష్ణ , రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి సేవాభావం ఆర్ఎస్ఎస్ లక్ష్యం

## ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ అమరేంద్ర ప్రసాద్



**సిద్దిపేట (నినాదం):** దేశభక్తి, సేవాభావం పెంపొందించి భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడేందుకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం నిరంతరం కృషి చేస్తోందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ అమరేంద్ర ప్రసాద్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో మంగళవారం స్వయం సేవకులు గ్రామ ప్రధాన వీధులలో కవాతు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ అమరేంద్ర ప్రసాద్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో సంభవించిన విపత్తుల సమయంలో ఆర్ఎస్ఎస్ చేసిన సేవలు వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు కంద కార్యవాహ రాగుల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA


# నన్ను బలిపశువును చేశారు

## దుర్గమ్మ సన్నిధిలో నటి హేమ



చేయని తప్పుకి నన్ను బలి చేశారంటూ కన్నీరు పెట్టుకున్నారు టాలీవుడ్ సీనియర్ నటి హేమ.. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న ఆమె.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. దుర్గమ్మ ఆలయంలో కన్నీరు పెట్టుకున్నారు..ఈ రోజు దుర్గమ్మ దర్శనానికి వచ్చాను, ప్రతీ ఏడాది వస్తానని తెలిపిన ఆమె.. అయితే, ఈ సంవత్సరం ఓ ప్రత్యేకత ఉంది.. గత ఏడాది మీరందరూ నాపై వేసిన నీలపనిందలు దుర్గమ్మ తుడిచిపెట్టిందన్నారు.. ఇక, నేను చేయని తప్పుకి మీరందరూ నన్ను బలి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. అయితే, నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చి ఈరోజు నన్ను గుడికి వచ్చేటట్టు ఆ దుర్గమ్మ చేసిందన్నారు.. కానీ, దాని నుండి బయటపడడం నావల్ల కాలేదు. ప్రతిక్షణం దుర్గమ్మ తల్లి నేనున్నాను నువ్వు ముందుకెళ్లు అని నన్ను బతికిచ్చిందన్నారు.. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులు అండదండలు నేను మర్చిపోలేను.. దయచేసి మీరు ఏదైనా వార్త వేసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని వేయండి అంటూ మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.. ఈరోజు నేను గుడిలో ఉండి చెప్తున్నాను.. నేను ఈ తప్పు చేయలేదు అని మరోసారి స్పష్టం చేశారు సినీ నటి హేమ.. కాగా, కొన్ని నెలల క్రితం రేవ్ పార్టీలో నటి హేమ కూడా పట్టుబడినట్లు బెంగళూరు పోలీసులు ప్రకటించడం అప్పట్లో టాలీవుడ్ లో తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు, హేమ డ్రగ్స్ సేవించిందని, టెస్ట్ రిపోర్ట్ లో కూడా పాజిటివ్ గా వచ్చిందంటూ పేర్కొన్న పోలీసులు.. ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత విచారణకు పిలిచి హేమను అరెస్ట్ చేశారు బెంగళూరు పోలీసులు.. ఆ తర్వాత హేమపై నమోదైన కేసులో కోర్టు స్టే విధించడంతో ఆమెకు ఊరట దక్కినట్టు అయిన విషయం విదితమే..

## ఈడీ విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు



సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.

## సినిమా చూసాక చిరు రివ్యూ

పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాను మెగా కుటుంబమంతా కలిసి వీక్షించింది. సినిమా చూసిన అనంతరం అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ సినిమాపై పూర్తి రివ్యూ ఇచ్చారు. తన అభిమానులకు కావాల్సిన వినోదాల విందును పవన్ ఈ సినిమాతో ఇచ్చారని తెలిపారు. కుటుంబంతో పాటు, 'ఓజీ' మూవీ యూనిట్‌తో కలిసి థియేటర్‌లో దిగిన ఫొటోలను చిరంజీవి పంచుకున్నారు. నా కుటుంబంతో కలిసి ఓజీ చూశాను. చిత్రంలోని ప్రతి అంశాన్ని పూర్తిగా ఆస్వాదించాను. హాలీవుడ్ ప్రమాణాలకు తగినట్లు ఈ సినిమాను అద్భుతంగా నిర్మించారు. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రమిది. భావోద్వేగాలకు లోటులేకుండా రూపొందించారు. ప్రారంభ సన్నివేశం నుంచి క్లైమాక్స్ వరకూ ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు సుజీత్ అసాధారణరీతిలో రూపొందించాడు. పవన్ కల్యాణ్‌ను తెరపై ఇలా చూడడం చాలా గర్వంగా అనిపించింది. తన ప్రత్యేక ఆకర్షణతో సినిమాను నిలబెట్టాడు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న అభిమానులకు 'ఓజీ'తో సరైన విందు ఇచ్చాడు. తమన్ ఈ చిత్రానికి ఆత్మతో సమానం. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్రబృందానికి నా అభినందనలని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన నాడు కూడా చిరంజీవి పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్‌ను అందరూ 'ఓజాస్ గంభీర'గా సెలబ్రేట్ చేసుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమన్ సంగీతం అద్భుతంగా ఉందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఓజీ



# ది రాజాసాబ్‌పై పెరుగుతున్న అంచనాలు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

# మహాకాళిలో శుక్రాచార్యగా అక్షయ్‌కుమార్

దర్శకుడు ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్ట్‌లు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. దేవతల నీడలో కాంతివంతమైన తిరుగుబాటు జ్వాలగా ఎదిగిన శుక్రాచార్యుడు.. అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లా డుతూ.. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైం ది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధ ం చేయడానికి కాళికాదేవి స్వరూపం రాను ంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు. ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.

ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1', 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుంటాయని అన్నారు. జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్ల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో ఇది రూపొందింది.

## సన్నీ సంస్కారీకి తులసికి కాంతారా పోటీ కాదు

జాన్వీకపూర్



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787